
# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు

మంగళవారం 1 ఆగస్టు 2017 | 16



కృష్ణ సింగ్

## జూదంతోనే జీవితం



- స్వర్ణకారుడిగా ప్రస్థానం
- కోటీశ్వరుడిగా ఎదుగుదల
- చదువు లేకపోయినా మాటలతో బురిడీ
- వ్యాపారులు, రాజకీయ ప్రముఖులే లక్ష్యం
- పెట్టుబడి పెడితే లాభాలిచ్చే కృష్ణసింగ్
- పోలీసులపై చర్యలకు జాబితా సిద్ధం
- 50 మందిపై వేటుకు సిఫార్సు
- అదుపులో క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లు

8 లో..

జూదంతో జీవితం మొదలు పెట్టిన అంతర్జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్, సింహపురిని క్రికెట్ బెట్టింగ్‌లకు, పేకాటకు నిలయంగా మార్చాడు. స్వర్ణకారుడి స్థాయి నుంచి కోటీశ్వరుడిగా ఎదిగాడు. ఆయన చదువు అంతంత మాత్రంగానే సాగింది. మాటల గారిడీతో ఎదుటి వారిని బురిడి కొట్టించే శక్తి సామర్థ్యాలు అపారంగా ఉండడంతో రూపాయి పెట్టుబడి పెట్టి రూ. 100 ఆర్జించేవాడు. దీంతో జిల్లాలోని రాజకీయ నాయకులు, వారి అనుచరులు, వ్యాపారులు.. ఇలా అన్ని వర్గాలవారు కృష్ణసింగ్‌తో దోస్తీ కట్టేవారు. పదేళ్లుగా కృష్ణసింగ్ సారధ్యంలో క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాట జోరుగా సాగాయి. ఇందుకు సహకరిస్తున్న పోలీసు అధికారుల రుణం తీర్చుకుంటూ ఉండేవాడు. బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులకు ఎన్నో నిజాలు వెల్లడయ్యాయి. బెట్టింగ్‌ల ముఠాకు 50 మంది వరకు పోలీసులు సహకరించారని, వారిపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేసినట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాలతో అరెస్టులు చేసేందుకు రంగం సిద్ధమవుతోంది.

## 40 మందిపై వేటు

- పసుపు మెక్కిన కేసులో..
- సూత్రధారులు 17 మంది నేతలు
- పాత్రధారులు 23 మంది అధికారులు
- బొక్కిన నిధులు రూ.14 కోట్లు
- రెవెన్యూలో కలకలం
- రైతుల హర్షం
- సొమ్ము రికవరీ జరిగేనా..?

8 లో..

## నేటి నుంచే టీచర్ల బదిలీల కౌన్సెలింగ్

- జడ్పీలో నిర్వహణ
- సీసీ కెమెరాల ఏర్పాటు
- పోలీసులు, పీఈటీల సహకారం
- ఏర్పాట్లు పరిశీలించిన డీఈవో

14 లో..



జడ్పీ హాలులో టీచర్ల కౌన్సెలింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో రామలింగం, తదితరులు



## ఎంఆర్ వ్యాక్సిన్ నేటి నుంచి పంపిణీ

- సెప్టెంబర్ 8 వరకు సరఫరా
- మీజెల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు..
- జిల్లాలో 7.23లక్షల మంది చిన్నారుల గుర్తింపు
- 5,784 కేంద్రాల ఏర్పాటు
- అమలుకు వేల సంఖ్యలో సిబ్బంది
- వివిధ శాఖల సమన్వయం

7 లో..



## కనుమరుగవుతున్న కొర్రమేను

- జాడ లేని బొమ్మిడాయిలు

9

## బాబోయ్.. మునిగిపోతామా?

- పార్కు ఏర్పాటుపై సర్వత్రా చర్చ
- తారకేశ్వర టెక్స్‌టైల్ పార్కు వద్దు
- మున్సిపల్ పాలకవర్గం తీర్మానం
- ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

- వివరాలు 6, 16లో

## 7న వెంకయ్యకు అభినందన సభ

మంత్రులు సోమిరెడ్డి, నారాయణ రాక

14

## 31న పీఎస్ఎల్‌వీ-సీ39 ప్రయోగం

- ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్‌తో నింగిలోకి రాకెట్
- ఎంఆర్ఆర్ సమావేశంలో నిర్ణయం

- వివరాలు మొయిన్‌లో..

## వైసీపీ ప్రచార వ్యూహం



- రెండు నెలలపాటు నిర్వహణ
- నియోజకవర్గాల్లో సభలు, సమావేశాలు
- నెల్లూరులో జగన్ విజయ శంఖారావం
- వైఎస్ఆర్ కుటుంబం పేరుతో సభ్యత్వ నమోదు
- ఈనెల 15 నుంచి కార్యక్రమాలు

9 లో..

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేలా వైసీపీ ప్రచార వ్యూహాన్ని రూపొందించింది. ఈనెల 15 నుంచి ప్రారంభించి, రెండు నెలలపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ క్రమంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. చివరగా నెల్లూరులో జగన్ అధ్యక్షతన విజయ శంఖారావం నిర్వహిస్తారు. తాజాగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నారు.

**చేపల పెంపకంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే రైతులు అధికోత్పత్తి సాధిస్తారు. అదే క్రమంలో ఉత్పత్తి చేసిన చేపలను సరైన పద్ధతిలో, సకాలంలో మార్కెటింగ్ చేసినప్పుడే రైతుకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుంది. లేకుంటే ఆశించిన లాభం రాదు. కావున చేపలను పట్టి గట్టుకు చేర్చిన వెంటనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చేపలు పట్టుబడి అయిన వెంటనే వాటిని తాజాగా ఉండేటట్లు చేసి మార్కెటింగ్ చేయాలి. అందులో ముఖ్యమైనవి చేపల శుభ్రత, గ్రేడింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్.**

**- ఆత్మకూరు**





శుభ్రపరచిన చేపలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

# చేపల పెంపకం.. యాజమాన్య పద్ధతులు

చేపల శుభ్రత వాటి తాజాదనాన్ని పెంచుతుంది. కానీ చాలామంది రైతులు అవగాహన లోపంతో, సమయం లేదనో పట్టుబడి చేసిన చేపలను మంచినీటితో శుభ్రపరచడం లేదు. చేపల శరీరంపై బురద, రక్తం మరకలు, అధిక జిగురు అలాగే ఉంటుంది. ఫలితంగా చేపలు త్వరగా చెడిపోతున్నాయి. కావున చేపల తాజాదనాన్ని కాపాడుకోడానికి తప్పనిసరిగా మంచి నీటితో శుభ్రపరచాలి. చేపలను పట్టి నీటి నుంచి బయటకు తీసిన తర్వాత వాటి శ్వాసక్రియ ఆగిపోవడం వల్ల చనిపోతాయి. చేపలు చనిపోయిన కొద్దిసేపటికి వాటిలో జీవరసాయన, సూక్ష్మజీవుల చర్యలు మొదలవుతాయి. వీటి చర్యలు అక్కడి వాతావరణంలోని ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటాయి. అక్కడ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే చేపలు త్వరగా పాడవుతాయి. కావున వెంటనే చేపలను శుభ్రపరచి సరైన పద్ధతిలో నిల్వ చేసుకోవాలి.

**● గ్రేడింగ్**

నేలపై ప్లాస్టిక్ కవర్‌ను పరచి దానిపై మట్టి, బురద అంటకుండా చేపలను గ్రేడింగ్ చేసుకోవడం ఉత్తమం. మార్కెట్‌లో గ్రేడింగ్ చేసిన చేపలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. గ్రేడింగ్ చేసేటప్పుడు గాయపడిన చేపలను, చెడిపోయిన, వ్యాధిగ్రస్తమైన చేపలను తప్పక వేరు చేసి ప్యాక్ చేయాలి. అన్ని సైజుల చేపలను ఒకే దగ్గర ఉంచి అమ్మితే సరైన ధర లభించదు. కావున చేపలను తప్పనిసరిగా సైజులు, రకాల వారీగా గ్రేడింగ్ చేసుకున్న తర్వాత మార్కెటింగ్ చేసుకోవడం వల్ల లాభదాయకంగా ఉంటుంది.



చేపల తూకం

**● ప్యాకింగ్**

చేపలను శుభ్రపరచి, సైజుల వారీగా గ్రేడింగ్ చేసుకున్న తర్వాత వెంటనే తగిన విధంగా ప్యాకింగ్ చేయాలి. ఇందుకోసం ప్లాస్టిక్ ట్రేలను, ధర్మాకోల్ బాక్స్‌లు వినియోగించాలి చేపల ప్యాకింగ్‌లో, చేపల తాజాస్థితిని కాపాడడంతో ఐస్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. కావున ప్యాకింగ్ ఆలస్యమైటట్లుంటే చేపలపై కొద్దిమొత్తంలో ఐస్ చల్లుకోవాలి. లేదంటే చేపల తాజాదనం తగ్గడం, లేదా పాడవుతాయి. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఐస్‌లో చేపలను ప్యాకింగ్ చేసుకోవాలి.

**మరికొన్ని జాగ్రత్తలు**

● చేపల గ్రేడింగ్, ప్యాకింగ్ తప్పనిసరిగా టెంట్ నీడలోనే చేసుకోవాలి. ఎండలో చేసినట్లయితే చేపల నాణ్యత త్వరగా దెబ్బతింటుంది.

● చేపల ప్యాకింగ్‌లో నాణ్యమైన పొడిఐస్‌ను మాత్రమే వినియోగించుకోవాలి.

**● మార్కెటింగ్**

చేపలకు గిట్టుబాటు ధర రావాలంటే మార్కెటింగ్ కూడా కీలకమైనదే. చేపల మార్కెటింగ్‌లో నేడు మధ్యవర్తుల ప్రమేయం ఉండడం వల్ల అటు ఉత్పత్తిదారులు, ఇటు వినియోగదారులు కూడా నష్టపోతున్నారు. కావున పెంపకం దారులు చేపలు పట్టేందుకు ముందుగానే మార్కెట్‌లో ధరలు తెలుసుకుని పట్టుకోవాలి. అలాగే నలుగురు ద్వారా మార్కెట్ ధరలను తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకుని మార్కెటింగ్ చేసుకుంటే చేపలకు గిట్టుబాటు ధర లభిస్తుంది.



మార్కెట్‌కు తరలిస్తున్న ప్యాకింగ్ అయిన చేపలు

## పశువులకు మందుల వాడకంలో జాగ్రత్తలు

పశువులకు వ్యాధులు, ప్రమాదం సంభవించినప్పుడు మందులు వాడాల్సి వస్తుంది. ఆ సమయంలో జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదం సంభవించదు.

**- ఉదయగిరి**

● కాలం చెల్లిన మందులు వాడరాదు.

● ద్రవరూపంలో ఉన్న మందులను నోటి ద్వారా తాగించేటప్పుడు పశువు గొంతుపై వత్తిడి లేకుండా గుటక వేస్తూ తాగేలా చూడాలి. అజాగ్రత్తగా మందులను తాగిస్తే ఆహారనాళంలోకి వెళ్లాల్సిన మందులు శ్వాసనాళంలోకి వెళ్లి ఊపిరి అడక పశువు మరణించే ప్రమాదముంది.

● మాత్రల రూపంలో మందులు వాడాల్సి వచ్చినప్పుడు అరటిపండు లేదా బెల్లంలో ఉంచి మింగించాలి.

● పారుడు జబ్బు నివారణకు వాడే మాత్రలను మొత్తని పొడిలా చేసి బెల్లంతో కలిపి తినిపించాలి. అలాంటి సమయంలో పశువులకు పచ్చిమేతలకు బదులు ఎండు గడ్డిని మేపడం మంచింది.

● యాంటీబయాటిక్ మందులను నోటి ద్వారా వాడేటప్పుడు రోగకారక బ్యాక్టీరియాతోపాటు పశువు జీర్ణక్రియను పెంపొందిచే బ్యాక్టీరియా కూడా నశిస్తుంది. కావున ఈ మందుల వాడకం పూర్తయిన తరువాత పశు వైద్యుడి సలహా మేరకు ప్రొబయోటిక్ మందుల్ని వాడాల్సి ఉంటుంది. యాంటీబయాటిక్, సల్ఫామందులను వాడేటప్పుడు ఒకటి, రెండు మోతాదులకే రోగం తగ్గినప్పటికీ పశు వైద్యుడు సూచించిన మేరకు కనీసం 5-7 రోజులు తప్పనిసరిగా వాడాలి.



● పశువులు అరల పొట్టలో కదలిక తగ్గి జీర్ణక్రియ మందగిస్తుంది. ఆకలి పెంచే మందులను వాడిన తరువాత పశువులను కొద్ది దూరం నడిపించడం లేదా నీటిలో ఈతకు వదలడం ద్వారా మందులు త్వరగా పని చేస్తాయి.

● వ్యాధిగ్రస్త పశువుల ద్వారా కోలుకోనేందుకు వాడే లివర్, ఐరన్ టానిక్‌లతో పాటు ఖని లవణ మిశ్రమాలను కూడా కొన్ని ప్రత్యేకమైన వాసనలు కలిగి ఉంటాయి. వీటిని కొన్ని పశువులు తినడానికి ఇష్టపడవు. ఇలాంటి ఖరీదైన బలవర్ధక మందులను కొనుగోలు చేసేటప్పుడు ముందుగా తక్కువ మోతాదు మందును కొనుగోలు చేసి పశువు సక్రమంగా తినగలిగితే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి.

● పశువులకు వ్యాధి నిరోధక టీకాలను ఉదయం లేదా సాయంత్రం వేళల్లోనే వేయాలి.

● కొన్ని మందులు పశువుల శరీరతత్వానికి సరిపడకపోవచ్చు. కనుకు సాధ్యమైనంత వరకు వైద్యుడి పర్యవేక్షణలోనే మందులను వాడటం ద్వారా ఇబ్బందులను అధిగమించవచ్చు.

ఉద్యోగపర్వం

## సీనియారిటీ జాబితాపై దృష్టి సారించాలి

**● బీటీఏ జనరల్ సెక్రటరీ రఘు**



"ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి సీనియారిటీ జాబితాలో పలు విభాగాలల్లో కొందరు ఉపాధ్యాయులు తప్పుడు సమాచారాన్ని పొందుపరిచారు. దీంతో సీనియారిటీ జాబితాలో ఎన్నో తప్పులున్నాయి. దీనిపై విద్యాశాఖాధికారులు దృష్టిసారించాలి. అభ్యంతరాలను పూర్తిగా పరిశీలించి తప్పుడు సమాచారం ఇచ్చిన వారి పాయింట్లను తగ్గించాలి. ఫలితంగా అర్హత ఉన్న ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరుతుంది. కౌన్సెలింగ్ జరిగేటప్పటికి అధికారులు దృష్టిసారించి అర్హులైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి."

**- నెల్లూరు (క్యాంపస్)**

## గుంట కాలువ ఆక్రమణలపై నిరసన

**డక్కిలి:** గ్రామంలోని గుంటకాలువను దళితవాడ వాసులు దౌర్జన్యంగా ఆక్రమించారని ఆరోపిస్తూ నాయుడుపాళెం గ్రామస్థులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో పశువులకు తాగునీటి అవసరాల కోసం గ్రామానికి ఆనుకొని గుంట కాలువను రెండు ఎకరాల విస్తీర్ణంలో పూర్వీకులు ఏర్పాటు చేశారు. ఈ స్థలంపై దళితవాసుల కన్నుపడింది. అనుకొన్నదే తడువుగా ఎక్స్‌కవేటర్‌లు పెట్టి ఆ స్థలాన్ని చదును చేసేందుకు ప్రయత్నించడంతో గ్రామస్థులు అడ్డుకున్నారు. దీంతో దళితులకు, గ్రామస్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకొంది. తమను అడ్డుకొంటే అట్రాసిటీ కేసులు బనాయిస్తామని దళితులు హెచ్చరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. అధికారులు భూ ఆక్రమణను అడ్డుకోవాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందచేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయుడుపాళెం గ్రామస్థులు

# ఎయిర్ ఫోర్స్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నెల్లూరు (వెంకటేశ్వరపురం) : సెప్టెంబర్ 9 నుంచి విజయవాడలో జరుగుతున్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి వెళ్లనున్న జిల్లా యువతకు సెట్నెల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సెట్నెల్ సీఈవో డాక్టర్ సీ సుబ్రహ్మణ్యం ఓ ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు 30 రోజుల ఉచిత శిక్షణతో పాటు భోజన, వసతి కల్పిస్తున్నారన్నారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు ఆగస్టు 2వ తేదీ ఉదయం 10గంటలకు ధ్రువీకరణ పత్రాలతో నగరంలోని ఏకేనగర్ ప్రాంతంలోని సెట్నెల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.





**ద్రావిడ యూనివర్సిటీ**

BA., B.Com., BSc, BBA, BCA, MA, MCom, MSc, MBA, MCA, PGDBA, PGDCA, BLISc, MLisc & 18సం.లు నిండియున్నవారికి BA, B.Com, @RIPS, చాకలివీధి, నెల్లూరు. సంప్ర :94939 11329.
AJR -386033

**PLOT FOR SALE**

ఆత్మకూరు బస్టాండ్ నుండి 6కి.మీ. దూరంలో 4రోడ్ల జంక్షన్‌కు, నరుకూరు సెంటర్ గేటెడ్ కమ్యూనిటి DTCP అప్రూవ్డ్ ప్లాట్ మంచి ధరలో లభించును. బ్యాంక్ లోను కలదు. సం.ప్ర. 80086 15946.
AJR -399514

**టైలరింగ్**

మీకు టైలరింగ్ వచ్చా! అయితే మీ ఇంటివద్దనే వుంటూ నెలకు 10,000/- నుంచి 20వేలు సంపాదించుకొనే అవకాశం కల్పిస్తుంది మా ఫ్యాక్టరి. సంప్ర : 9440640514, 0861-2330514.
AJR -386309

**కావలెను**

విశాలాక్షి వృద్దుల ఆశ్రమంలో పని చేయుటకు ఆవుల కాపరులు 2 మగవాళ్ళు, స్వీపర్లు - 4 ఆడవాళ్ళు, ఆకర్షణీయమైన జీతము, వసతి కల్పించబడును. సం.ప్ర.:9246430084.
AJR -K.Kishore

**క్యాండిల్స్**

శ్రీనివాస క్యాండిల్స్ వారి అచ్చులు, మైనం లభించును. రోజుకు 700/- వరకు సంపాదించుకొనె అవకాశము కలదు. కోవూరు. సెల్: 79971 35959.
AJR-386417

**బంగారు కొనబడును**

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ. 2,900/- వివరాలకు సంప్రదించండి : 97003 12403.
AJT - 5050

**GOLD FINANCE**

☞ Govt. Regd. 100% Genuine మీ బంగారం బ్యాంకుల నుండి తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. సెల్ : 96520 89999
AJB-385924

**GOLD FINANCE**

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517
AJB-385928

**ఓం శక్తి ప్రశ్నమ్**

కీర్తి, పేరు ప్రతిష్టలకు భంగం కలుగుట, అప్పులు చేయుట, తీర్చలేక పోవుట, కోర్టు సమస్యలు, పిల్లలకు పెళ్ళిల్లు చేయలేకపోవటం, అకారణ మృత్యుదోషములు, భార్య,భర్తల మధ్య గొడవ, ప్రేమ, ఉద్యోగం లాంటి మీ సమస్యల పరిష్కారము కొరకు వెంటనే సం.ప్ర. 70974 44947
AJR -22

**ఉద్యోగాలు**

నెల్లూరులోని జ్యోతిర్మయి మ్యారేజ్ బ్యూరో నందు పనిచేయుటకు కంప్యూటర్ నందు అనుభవం మరియు చక్కగా మాట్లాడకలిగిన స్త్రీలు కావలెను. సం.ప్ర. సెల్ :99857 19116, 73862 51771.
AJR -386311

**శ్రీ చెంగాళమ్మతల్లి జ్యోతిష్యాలయం**

ప్రేమ, పెళ్ళి, చదువు, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, ఆరోగ్యం, రాజకీయ సమస్యలు లక్ష్మి శాంతి, గృహశాంతి, నరఘోష వాస్తు దోషం ఎటువంటి సమస్యలకైనా ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. కొండాయపాళెం గేటు. సం.ప్ర : s లక్ష్మణ్‌రాజు 98494 75006.
AJR - 277344

**ఆర్మీ క్లర్క్ N.A.ట్రేడ్‌మెన్ ర్యాలీ**

పై జాబ్స్ 100% పొందుటకు (C.A.) ప్రత్యేకమైన కోచింగ్, హాస్టల్, గ్రౌండ్, ఆన్‌లైన్ అప్లికేషన్ చేయు వసతులు కలవు. వ్యవధి చాలా తక్కువ కలదు. వెంటనే సంప్ర: WIN Defence Academy, కడప, సెల్ : 8499868703,9515471598
AJC-397117

**LOANS**

● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595. AJH-274

**LOANS**

● DHILLON HIRE PURCHASE PVT.LTD నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్స్ రిజెక్ట్ చేసిన/ సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. ఫోన్: 9115151517 AJH -384721

**శ్రీ మధువర్షిణి మ్యారేజ్ బ్యూరో**

■ గత 15 సం॥ల నుండి అన్ని కులముల వారికి నమ్మకంగా 1వ, 2వ వివాహ సంబందాలు కుదుర్చుచున్న సంస్థ. సంప్ర॥ తోట రవి నాయుడు(టీచర్), ఒంగోలు, 93921 92193
AJO-381991

**WANTED**

A LEADING EXPORT COMPANEY AT NELLORE REQUIRE THE FOLLOING PERSONNELS ASST-MANAGER WITH EXPERENCE IN LOGISTICS, GOVT LAISON WORK PORT WORKS. OFFICE ASSISTANT EXPERENCE WITH KNOWLEDGE OF ACCOUNTS AND TALLY. FIELD ASSISTANT : PROT LAISON WORK. CONT : 09962232118
AJR -386215

**ఎడ్యుకేషన్**

దూర విద్య :- BA., B.Com., BSc, M.A., M.Com, MSC, MCA, MBA., BLis., MLis., ఒకే సం.లో 10th / ఇంటర్. WIMSE NLR సం.ప్ర. :9030030126, 9533555588.
AJR -386200

**WANTED**

మా పార్మశి నందు పని చేయుటకు "D" లేదా "B" పార్మసిస్ట్ Boys / Girls కావలెను. జీతం : 10,000/-రూ. ట్రంకురోడ్డు నెల్లూరు. సం.ప్ర. :9390479880, 9618264900.
AJR -399513

**WORK FOR HOME**

Online Computer Jobs Just Typing Words Earn: 6000 to 15000/- P.M. Daily Payments. Ph: 91003 58988 (NLR)
AJR-386034

**WANTED**

నూతనంగా ప్రారంభిస్తున్న మా బ్రాంచిలలో ట్రైనీ మేనేజర్స్‌గా పనిచేయుటకు 26 సం॥లోపు యువతీ, యువకులకు అవకాశం కలదు. Q : 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమ, నో ఫీజు, ఫ్రీరూమ్. సెల్ : 7674959546
Ajc-397115

**WANTED**

● ప్రైవేట్ బ్యాంకు నందు పనిచేయుటకు అకౌంట్స్ క్యాషియర్స్, కం॥ఆపరేటర్స్, క్లర్క్స్, డేటా ఎంట్రీ సెక్యూరిటీ గార్డ్స్ టెలీకాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీ॥ రూం+మీల్స్ ఫ్రీ. Q:10th-డిగ్రీ Age 18-42 ఫోన్: 9700273952 AJH-11502

**న్యూమరాలజీ**

■ మీ జీవితంలో అదృష్టాన్ని పొందాలని అనుకుంటున్నారా! న్యూమరాలజీ ద్వారా మీ పేరు మరియు సంతకంలో చిన్న మార్పు ద్వారా అదృష్టాన్ని పొందండి. పోస్టల్ సౌకర్యం కలదు. రాజేష్ న్యూమరాలజిస్ట్, కంభం. సెల్: 96762 61769
AJO-372438

**పాఠకులకు సూచన:**

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

**బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.**

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్


# ఆదర్శ ఆర్ఐవో

- ఇంటర్‌లో ఉత్తీర్ణతశాతం పెంచుతూ..
- ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తూ..
- పాలనలో పారదర్శకత
- బాధ్యతలు చేపట్టి నేటికి రెండేళ్లు

నెల్లూరు (క్యాంపస్): జిల్లాలో ఎఫ్ఏసీ ఆర్ఐవోగా బాబూజాకబ్ బాధ్యతలు చేపట్టాక జూనియర్ ఇంటర్ కళాశాలల్లో ఎన్నో మార్పులు తెచ్చారు. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లకు ఎప్పటికప్పుడు పరీక్షల వివరాలు, కొత్త జీవోల గురించి తెలియజేస్తూ, సమాచారం కోసం ప్రత్యేక యాప్‌లు తయారు చేసి, రాష్ట్రంలోనే ఆదర్శ ఆర్ఐవోగా నిలిచారు. ఆయన బాధ్యతలు చేపట్టి మంగళవారం నాటికి రెండేళ్లు పూర్తయితాయి.

**ఒత్తిడి లేని విద్య అందించండి**

ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఒత్తిడి లేని విద్యను అందించాలని కోరుకుంటున్నా. రాష్ట్రంలోనే ఎక్కువ మంది విద్యార్థులు ఒత్తిడికి లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కళాశాలలు దీనిపై దృష్టి సారించాలి.
**- ఆర్ఐవో బాబూజాకబ్**



**● సమాచారం చేరవేతకు..**

బాబూజాకబ్ 2015 ఆగస్టు 1వ తేదీన బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు కాగితాలకు పరిమితమవుతున్న సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరిచేలా చర్యలు చేపట్టారు. ఇంటర్ బోర్డు నుంచి వచ్చిన సమాచారాన్ని ప్రిన్సిపాళ్లకు ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ఆర్ఐవో నెల్లూరు పేరుతో వాట్సప్ గ్రూపును తయారు చేశారు. దీని ద్వారా 30 శాతం మాత్రమే సమాచారం అందుతుందని భావించి, ఆర్ఐవో ఎన్ఎల్ఆర్ పేరుతో బల్క్ ఎస్సెమ్మెస్ పద్ధతిని రూపొందించారు. ఇవన్నీ సొంత నిధులతోనే కొనసాగిస్తున్నారు.

**● పరీక్షల నిర్వహణలో ప్రత్యేకత**

జిల్లాలో పరీక్షలు సమయంలో పరీక్ష ప్రారంభమైన అరగంటకు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారు, ఎంత మంది గైర్హాజరయ్యారు, ఇలా పూర్తి సమాచారం తెలుసుకునేందుకు ఐపీఈ యాప్‌ను తయారు చేసి అన్ని కళాశాలలకు జతచేశారు. దీని ద్వారా పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికే జిల్లా వ్యాప్త సమాచారాన్ని ఇంటర్‌బోర్డుకు అందజేసేవారు. దీంతో రాష్ట్రంలోనే సమాచారం అందజేయడంతో ప్రత్యేక స్థానాన్ని ఆర్ఐవో సొంతం చేసుకున్నారు.

**● ఫలితాల్లోనూ ముందడుగు**

ఇంటర్ ఫలితాల్లోనూ ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ఆయన బాధ్యతలు చేపట్టాక 2015 - 16లో 78 శాతం, 2016 - 17లో 80.5 శాతంతో రాష్ట్రంలోనే ఉత్తీర్ణత శాతంలో నెల్లూరు జిల్లాను రెండో స్థానంలో నిలిపారు. తొలిసారి జంబ్లింగ్ విధానంలో జరిగిన ప్రాక్టికల్స్ నిర్వహణ లోనూ ఎటువంటి అవకతవకలు లేకుండా విజయవంతంగా నిర్వహించారు.


**మహారాజశ్రీ నెల్లూరు ప్రధాన జిల్లా జడ్జివారి కోర్టులో**

**E.P.No : 49/2014**
**O.S.No : 252/2010**

ఆదిపూడి శ్రీహరిరెడ్డి --- డి.హెచ్.ఆర్
Vs
1. గూడూరు రిషికుమార్‌రెడ్డి
2.గడ్డం శ్రీనివాసులురెడ్డి --- జె.డి.ఆర్స్

**వేలం ప్రకటన**

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 1వ జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను తేది : 21-08-2017న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపల పైన తెల్పిన కోర్టులో బహిరంగంగా వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైన వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

**SCHEDULE**

**Item No -1 :** Nellore District Registration, Podalakur Sub-Registration, Kaluvoi Mandal Dry Land Situated in Kesamanenipalli Village bearing S.No: 196/2 in an extent of AC.4-98 Cents **bounded by : East :** Vagu Poram boku, **South** : Land of Thumati Dasaradharamaiah (now Land sold by 1st defendant to 2nd Defendant), **West :** Land belonging to Green Country Biotech Company, **North** : Telugu Ganga Canal.
Market Value of Rs. 10,00,000/-
Field Assistant Value of Rs. 10,45,800/-

**Item No-2 :** Nellore District Registration, Podalakur Sub-Registration, Kaluvoi Mandal, Dry Land situated in Kesamanenipalli Village bearing survey No.199/1, AC.1-80, survey no. 199/2B, AC.0-75, Survey No.199/3, AC.0-55, survey no. 200/1, AC.5-02, survey no.200/2B, AC. 1-58, Total Extent AC.9-70 Cents. **Bounded by : East :** Land of Pamuru Ramakrishnaiah, **South** : Cart trac, **West :** Lands belonging to Green Country Biotech Company, **North** : Land belonging to Green Country Biotech Company and Gudur Rishikumar Reddy (now sold by 1st Defendant to 2nd Defendant)
Market Value of Rs.20,00,000/-
Field Assistant Value of Rs. 20,37,000/-

**Item No-3 :** Nellore District Registration, Podalakur Sub-Registration, Kaluvoi Mandal, Dry Land situated in Kesamanenipalli Village bearing survey No.192/2A, AC. 3-50, Survey No. 200/2A, AC.2-51, Survey No. 201, AC.4-40, Survey No. 107, AC. 0-14, Total Extent AC. 10-55 Cents. **Bounded by : East :** Vagu Poramboku, **South :** Land belonging to Budamgunta Nagendrababu (now sold to 2nd Defendant by the 1st Defendant) **West :** Lands belonging to Green Country Biotech Company, **North :** Land belonging to Thumati Venkata Subbamma (now sold by 1st Defendant to 2nd Defendant)
Market Value of Rs. 21,00,000/-
Field Assistant Value of Rs. 22,15,500/-

**N.శ్రీనివాసులురెడ్డి B.Sc., B.L**
డిక్రీహోల్డర్ తరపు అడ్వకేటు, గాంధీనగర్, నెల్లూరు.


# వాణిజ్య పన్నులశాఖ ఏసీ బదిలీ

నెల్లూరు (సిటీ) : వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ వై భువనకుమార్ బదిలీ అయ్యారు. ఆయనకు డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి విజయవాడకు బదిలీ చేశారు. సీటీవోగా పనిచేస్తున్న పీ సోమశేఖర్‌రెడ్డికి అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి ఆయనను జిల్లా వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు. దీనికి సంబంధించి జీవోను ఆ శాఖ సోమవారం విడుదల చేసింది.

**పురపాలక సంఘాల్లో..**

నెల్లూరు నగరపాలక సంస్థ, గూడూరు మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఇద్దరి ఏఈలను బదిలీ చేస్తూ మున్సిపల్‌శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఈ ముజాయుద్దీన్‌ను గూడూరు మున్సిపాలిటీకి బదిలీ చేయగా, గూడూరు ఏఈ ఆర్ శ్రీధర్‌ను సూళ్లూరుపేట మున్సిపాలిటీకి బదిలీ చేశారు.

### ముగిసిన రాయితీ రుణాల

# దరఖాస్తు గడువు

- మరికొంత కాలం పెంచే అవకాశం
- 2017-18లో అధిక సంఖ్యలో దరఖాస్తులు

నెల్లూరు ( వేదాయపాళెం ) : రాయితీ రుణాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అధికారికంగా గడువు ముగిసింది. కాగా ఇప్పటికీ చాలా మంది దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్న సమాచారంతో మరి కొంతకాలం పెంచే ఆవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. నేటి నుంచి ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉంటే మరి కొంత కాలం పెంచినట్లే భావించాలి. 2017-18 సంవత్సరానికిగాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అధిక సంఖ్యలో లబ్ధిదారులు ఆన్‌లైన్ చేసుకున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికి అర్హత ఉండి రుణాలు మంజూరు కాని వారి దరఖాస్తులు కూడా ఈ ఏడాదికి జమ కానున్నాయి. కాగా అత్యధికంగా బీసీలో ప్రతి యూనిట్‌కు 7మంది పోటీలో ఉండగా, మైనార్టీలో ప్రతి యూనిట్ 6 మంది పోటీలో ఉన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందే నాన్ బ్యాంక్ లింకేజీ రుణాలకు పోటీ తక్కువగా ఉంటుంది. ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకు లికేజీ లక్ష్యం 6505 యూనిట్లు కాగా దరఖాస్తులు 5287 వచ్చాయి. నాన్ బ్యాంకు లింకేజీ 4117 యూనిట్లు కాగా దరఖాస్తులు 3027 వచ్చాయి. బీసీ కార్పొరేషన్ లక్ష్యం 2528 యూనిట్లు కాగా దరఖాస్తులు 5584 వచ్చాయి. కాపు కార్పొరేషన్ లక్ష్యం మూడు వేలు కాగా దరఖాస్తులు 754 వచ్చాయి. అదేవిధంగా మైనారిటీ కార్పొరేషన్ లక్ష్యం 1953 యూనిట్లు కాగా 2249 దరఖాస్తులు అందాయి.

# బేబీ కేర్ కిట్స్ ఎక్కడ?

## ప్రచార ఆర్భాటానికే శిశు సురక్ష యోజన పథకం

**కావలి(క్రైం):** రాష్ట్ర ప్రభుత్వం శిశు సురక్షయోజన పథకం ద్వారా అందించే ఎన్టీఆర్ బేబీ కిట్లు జిల్లాలో అందుబాటులోలేవు. ప్రభుత్వ వైద్యశాలల్లో పురుడు పోసుకున్న ప్రతి శిశువుకు తొలి కానుకగా బేబీ కేర్ కిట్‌ను ఇవ్వాలని ప్రభుత్వం 20016 సెప్టెంబర్ 20న ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ప్రతి బేబీ కేర్ కిట్‌లో శిశువుకు వెచ్చదనాన్నిచ్చేందుకు ఒక జత దుప్పట్లు, నిద్రపుచ్చేందుకు అవసరమైన బెడ్, దోమతెర, మందులు ఉంటాయి. ప్రతి కిట్ ధర దాదాపు రూ.600 ఉంటుంది. ఈ పథకం దాదాపు 10 నెలలు సజావుగానే సాగింది. రెండు నెలలుగా బేబీ కిట్ల పంపిణీ సక్రమంగా లేదని తెలిసింది. కాన్పు అయిన తరువాత వార్డు నుంచి ఇంటికి వెళ్లే సమయంలో తల్లికి బేబీకేర్ కిట్ అందించాలి, కావలి ఏరియా వైద్యశాలలో ప్రతి నెల సుమారు 180 కాన్పులు జరుగుతాయి. రెండు నెలలుగా దాదాపు 250 మందికి కిట్ల పంపిణీ జరగలేదని ఆసుపత్రి వర్గాల ద్వారా తెలిసింది. గత నెలలో 75 కిట్లు ప్రభుత్వం నుంచి సరఫరా అయ్యాయి. వాటిని రెండు నెలల కిందట కాన్పుల వార్డు నుంచి డిశ్చార్జి అయిన వారికి వరుస క్రమం ప్రకారం అందించారు. శిశువుల ఆరోగ్య సంరక్షణలో కీలకపాత్ర పోషించే బేబీకేర్ కిట్లు అందుబాటులో లేకపోవడంతో తల్లులు శిశువులను పాత గుడ్డలలోనో, దుప్పట్లలో ఉంచు కొని ఇళ్లకు తీసుకువెళుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బేబి కేర్ కిట్లు అందుబాటులో ఉంచి ప్రభుత్వ ఆశయానికి ఊతం ఇవ్వాల్సి ఉంది.


దుప్పటిలో శిశువును తీసుకెళుతున్న తల్లి

### బేబీకేర్ కిట్ ఇవ్వలేదు

బోగోలు మండలం తాళ్లూరుకు చెందిన నేను సోమవారం కావలి ఏరియా వైద్యశాల కాన్పుల వార్డు నుంచి డిశ్చార్జి అయ్యా. ఇంటికి బిడ్డను దుప్పట్లో ఉంచుకొని తీసువెళ్లాల్సి వచ్చింది. ఆసుపత్రి సిబ్బంది నాకు బేబీకేర్ కిట్ ఇవ్వలేదు.

**- దీప్తిరాణి**

### అందుబాటులో లేవు

రెండు నెలలుగా ఎన్టీఆర్ బేబీకిట్లు సరఫరా సరిగా లేదు. నెల్లూరు నుంచి కిట్లు కావలి ఏరియా వైద్యశాలకు సరఫరా కావాలి. నెల్లూరు ప్రధాన కార్యాలయంనుంచి బేబి కిట్లు సరఫరా జరిగిన వెంటనే వరుస క్రమంలో అందరికీ అందిస్తాం.

**- డాక్టర్ కే సుబ్బారావు, సూపరింటెండెంట్**

---

● ఇంటర్వ్యూ



## విద్యార్థులకు సకాలంలో ఆర్టీసీ బస్‌పాస్‌లు

### కావలి డీఎం సుష్మ

**? : విద్యార్థుల బస్సుపాస్‌ల మంజూరు ఎలా ఉంది.**

! : దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సకాలంలో మంజూరు చేస్తున్నాం.

**? : గడువు తేదీ ఏమైనా ఉందా.**

! : నెలలో అన్ని తేదీలలో మంజూరు చేస్తున్నాం

**? : బస్సు పాస్ ఎలా పొందాలి**

! : 2015 జూన్ నుంచి కంప్యూటర్ ద్వారా బస్‌పాస్ జారీ చేసే విధానం అమల్లోకి వచ్చింది. విద్యార్థి బస్సు పాస్ కేంద్రానికి రాకుండా ఎక్కడ నుంచి అయినా ఇంటర్‌నెట్ ద్వారా ఆన్ లైన్‌లో పూర్తి వివరాలు, ఫొటోను అప్‌లోడ్ చేసి దరఖాస్తు చేసుకోవచ్చు.

**? : ఏ కేటగిరీ విద్యార్థులకు ఉచిత బస్సుపాస్‌లు ఇస్తారు.**

! : 12 ఏళ్లలోపు విద్యార్థులు గ్రామీణ బస్సుల్లో వారి ఇంటి నుంచి 20 కిలోమీటర్ల దూరం వరకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం.

**? : విద్యార్థినులకు ప్రత్యేక పథకాలు ఏమైనా ఉన్నాయా.**

! : 18 ఏళ్లలోపు పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు గ్రామీణ బస్సుల్లో వారి ఇంటి నుంచి 20 కిలోమీటర్ల దూరం వరకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నాం.

**? : రాయితీ రూట్‌పాస్‌లు మంజూరు చేస్తున్నారా.**

! : కళాశాల విద్యార్థులకు రాయితీతో కూడిన బస్సుపాస్‌లు ప్రతి ఐదు కిలోమీటర్లకు గ్రామీణ బస్సులలో వారి ఇంటి నుంచి విద్యా సంస్థ వరకు ప్రయాణించేందుకు రాయితీ రూట్‌పాస్‌లు మంజూరు చేస్తున్నాం.

**- కావలిటౌన్**

---

సినిమా గైడ్

**కావలి**

| | |
|---|---|
| మానస : | మాయామహల్ |
| లత ఏ/సీ : | వార్‌ఫర్‌ది ఫ్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ |
| స్రవంతి: | దండుపాళ్యం-2 |
| ఎస్వీ వెంకటేశ్వర | ఫిదా |

---

## ఓడీఎఫ్‌పై ఆర్డీవో సమీక్ష

**దగదర్తి:** మండలంలో ఓడీఎఫ్(బహిరంగమలవిసర్జన రహిత)లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణంపై కావలి ఆర్డీవో ఐ. భక్తవత్సలరెడ్డి సమీక్షించారు. సోమవారం తహసీల్దార్ కార్యాయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పరంధామయ్య, తహసీల్దార్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజలకు అందుబాటులో ఉండండి : ఆర్డీవో


అర్జీలు తీసుకుంటున్న ఆర్డీవో భక్తవత్సలరెడ్డి

**కావలిటౌన్:** ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కావలి ఆర్డీవో ఐ. భక్తవత్సలరెడ్డి సబ్‌డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులకు చూచించారు. సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రీవెన్స్ సెల్ సెట్ కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. వివిధ పార్టీల నేతలు, ప్రజలు రెవెన్యూ సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రాలు ఇచ్చారు. ప్రధానంగా భూ సమస్యలపై ఆయా మండలాల్లో జటిలంగా మారిన సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. పై సమస్యలపై స్పందించిన ఆర్డీవో త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.

## మరుగుదొడ్డి నిర్మించండి

**కొండాపురం:** పాఠశాల విద్యార్థులకు మరుగుదొడ్డి నిర్మించాలని గరిమెనపెంట పంచాయతీ ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ జే లక్ష్మీనరసమ్మ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పాఠశాలలో 33 మంది విద్యార్థులుండగా మరుగుదొడ్డి వసతిలేక ఆరు బయటే మూత్ర విసర్జన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు మరుగుదొడ్డి మంజూరుచేయాలని ఆమె కోరారు.

---

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాల్సిందే : వైసీపీ

**కావలిటౌన్:** ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాల్సిందేనని వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వంటేరు రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వర్గీకరణ కోసం చేస్తున్న రిలే నిరాహారదీక్ష సోమవారం 12వ రోజుకు చేరాయి. రామచంద్రారెడ్డి శిబిరానికి సంఘీభావం తెలుపుతూ టీడీపీ మ్యానిఫెస్టోలో వర్గీకరణ అంశాన్ని పెట్టి మాదిగ కులస్తులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చి మాట తప్పడం సమంజసం కాదన్నారు. వర్గీకరణ ఉద్యమంలో భాగంగా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో తలపెట్టిన కురుక్షేత్ర మహాసభను ప్రభుత్వ అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైన టీడీపీ, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పార్లమెంట్ సమావేశంలో పెట్టి చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేయాలన్నారు. సోమవారం దీక్ష చేసిన వారిలో చేవూరి క్రాంతికుమార్, ప్రభు, పాలేటి విజయకుమార్, మందా శ్రీనివాసులు, శ్రావణ్‌కుమార్ ఉన్నారు.



కావలిలో దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఈ శిబిరంలో అక్కిలిగుంట ఏసు, చేవూరి మాల్యాద్రి, సురేంద్ర పాల్గొన్నారు.

### నిర్లక్ష్య వైఖరి తగదు

**బిట్రగుంట:** ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానన్న సీఎం చంద్రబాబు ఆ మాట మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏసు పోగు జయరాజు మాదిగ అన్నారు. బోగోలు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన రిలే నిరాహార దీక్ష సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల సహనాన్ని ముఖ్యమంత్రి పరీక్షిస్తున్నారని ఇదే విధంగా కొనసాగించారంటే త్వరలో తగిన బుద్ధి చెబుతామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలచంద్ర, మాలకొండయ్య, కృష్ణయ్య, తిరుపాల్ పాల్గొన్నారు. మాదిగల రిలే నిరాహార దీక్షకు మెతుకు రాజేశ్వరి సంఘీభావం ప్రకటించారు.

---

## నేత్రదానం

**కావలిటౌన్** : పట్టణానికి చెందిన వ్యాపార ప్రముఖుడు గొల్ల సత్యనారాయణ (78) గుండెపోటుతో మరణించాడు. వారి కుటుంబ సభ్యులు రెడ్‌క్రాస్ సహకారంతో సోమవారం నేత్రదానం చేశారు. కుటుంబ సభ్యులు అనంత సత్యప్రసాద్ మాట్లాడుతూ తండ్రి నేత్రదానంపై ఆసక్తి కలిగి రెడ్‌క్రాస్ సంస్థకు వాగ్దాన పత్రం ఇచ్చారని ఆయన కోరిక మేరకు నేత్రాలను దానం చేశామన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ రవిప్రకాష్ యోగా సెంటర్ కన్వీనర్ హరినారపరెడ్డి తదితరులు భౌతికాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో ఇద్దరి అంధులకు చూపు ప్రసాదించనున్న సత్యనారాయణ చిరస్మరణీయుడన్నారు.


సత్యనారాయణ(ఫైల్)

---

## మలిశెట్టి వెంకటేశ్వర్లుకు టీడీపీ నాయకుల సత్కారం

**కావలిటౌన్:** ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులయిన మలిశెట్టి వెంకటేశ్వర్లును సోమవారం టీడీపీ నేతలు సత్కరించారు. మానస సెంటర్ లోని మలిశెట్టి కార్యాలయం వద్ద టీడీపీ పట్టణ కమిటీ ప్రదాన కార్యదర్శి జ్యోతి బాబురావు ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో మలిశెట్టిని సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. జ్యోతి బాబురావు మాట్లాడుతూ ఎన్టీఆర్, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘాల నాయకుడుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన మలిశెట్టి టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడుగా ఆరు దఫాలు పని చేసి పార్టీ పటిష్ఠతకు విశేషంగా కృషి చేశారన్నారు. మలిశెట్టిని అభినందించిన వారిలో మేడికొండ సుకుమార్, సుదర్శన్ రమేష్, కంచర్ల నాగేశ్వరరావు, వెల్లూరికిరణ్, సూరి, బొమ్మా శీను, జ్యోతి పరుసురామ్, నాగేంద్ర, ఎల్లంటి బోగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.


మలిశెట్టిని సత్కరిస్తున్న టీడీపీ నేతలు

---

## జేబీ సిబ్బంది అర్ధనగ్న ప్రదర్శన

**కావలిటౌన్:** అర్ధాంతరంగా విధుల నుంచి తొలగించడంతో 22 రోజులుగా ఆందోళన చేస్తున్న జేబీ అధ్యాపకేతర సిబ్బంది సోమవారం ట్రంకురోడ్డులో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. సిబ్బందికి సంఘీభావంగా వామపక్షాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ప్రదర్శనలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉద్యోగాలు కోల్పోయిన జేబీ సిబ్బంది బట్టలు ఊడదీసుకొని రోడ్డెక్కడం జేబీ యాజమాన్యం నియంతృత్వ వైఖరికి నిదర్శమన్నారు. తొలగించిన సిబ్బందిని బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళూరి మాల్యాద్రి, పసుపులేటి పెంచలయ్య, సత్యం, బాలకోటయ్య, భాస్కర్, బ్రహ్మయ్య, ఓపీడీఆర్ మాల్యాద్రి, జెవివి వర్మ, సుబ్బయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, బాష తదితరులు పాల్గొన్నారు.


అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న జేబీ బాధిత సిబ్బంది

## బయోమెట్రిక్ ద్వారానే ఎరువుల పంపిణీ

**కలిగిరి:** ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు బయోమెట్రిక్ విధానంలోనే వ్యాపారలావాదేవీలన్నీ నిర్వహించాలని వ్యవసాయాధికారిణి ఎం శ్రీవాణి పేర్కొన్నారు. ఇందుకోసం డీలర్లవద్ద అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తిచేసినట్లు ఆమె తెలిపారు. మండలంలో ఎరువులు, పురుగు మందులు వ్యాపారాలు నిర్వహిస్తున్న డీలర్లవద్ద ఉన్న స్టాకును ఆన్‌లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి లావాదేవీలన్నీ ఆన్‌లైన్ విధానంలో జరుగుతాయి కాబట్టి రైతులు ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసేప్పుడు తమ వెంట ఆధార్ కార్డును తీసుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో బలరామ్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'రైతుబంధు' కష్టాలు

- తలనొప్పిగా నిబంధనలు
- కుటుంబంలో ఒక్కరికే వర్తింపుతో ఇబ్బంది
- కమీషన్ పేరుతో సొమ్ములో కోత
- విసిగిస్తున్న ఏఎంసీ వింతపోకడ



ఆరుబయట ప్లాస్టిక్ పట్టలు కప్పి నిల్వచేసిన ధాన్యం బస్తాలు

**జలదంకి:** సవాలక్ష నిబంధనలతో రైతులను కావలి ఏఎంసీ అధికారులు ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీరు తాగిస్తున్నారు. రైతులకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో పండించిన పంట నిల్వ చేసుకోవచ్చు. ఏఎంసీ ఈ పథకం కింద నిల్వ చేసుకున్న రైతుకు పంట ధరలో 90 శాతం రుణం, ఆరు నెలలు వడ్డీ రాయితీ ఇస్తుంది. ఆరునెలలు దాటిన తర్వాత 33 పైసలు వడ్డీ రైతు నుంచి వసూలు చేస్తారు. దీనికోసం ఏఎంసీలో రైతుబంధు కార్డుకు దరఖాస్తు చేసుకుంటే కార్యదర్శి మంజూరు చేస్తారు. ఈ కార్డు ఉంటేనే పథకం ఫలం పొందేందుకు అర్హులన్న నిభంధన విధించారు. ఇంతవరకు రైతుకు అనుకూలంగానే ఉంది.

క్షేత్రస్థాయి పరిశీలనలో సవాలక్ష ఆంక్షలు రైతును వేధిస్తున్నాయి. ఒక కుటుంబంలో ఒకరికే అనుమతి అంటూ కొత్త నిభంధన పెట్టారు. పలు దఫాలు కార్యాలయం చుట్టూ రైతుబంధు కార్డు కోసం ఏఎంసీ అధికారులు తిప్పుకుంటున్నారు. అదే వ్యాపారులకైతే రెడ్ కార్పెట్లు పరిచి స్వాగతం పలికి బినామీల పేర్లతో కార్డులలిచ్చేస్తున్నారు. ఎలాంటి విచారణ లేకుండానే వ్యాపారులకు వెంటనే రైతుబంధు కార్డులిచ్చేస్తూ సరుకు నిల్వ చేసుకునేందుకు ఏఎంసీ అధికారులు పచ్చజెండా ఊపేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రైవేటు విత్తన వ్యాపారులు ఏఎంసీ సిబ్బందిని లోబరుచుకుని ధాన్యం నిల్వలు చేసుకుని వడ్డీలేని రుణాన్ని పొందుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీరు బినామీ పేర్లతో వరిసాగు కాని పొలాల సర్వే నెంబర్లుతో సరుకును ఏఎంసీలో నిల్వ చేసుకునేందుకు వీలుకల్పించడంతో వాస్తవ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందంటున్నారు.

### ప్రచారం శూన్యం

ఈ పథకంపై రైతులలో అవగాహన కల్పించడంలో కావలి ఏఎంసి సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారు. చిన్న కార్యక్రమాలకే బోలెడంత హడావుడి చేసే ప్రభుత్వం రైతుబంధు ఉపయోగాలను ఎందుకు ప్రచారం చేయడంలేదో అర్థంకాని విషయం. ప్రచారం ఎక్కువైతే ప్రైవేటు గోదాములు మూతపడక తప్పదని భావిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ పథకంపై రైతులకు అవగాహన కల్పించాలని అభ్యుదయ రైతులు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

### కేవలం రైతులకే అవకాశమివ్వాలి



రైతుబంధు పథకం కింద కేవలం అర్హత కలిగిన రైతులకు మాత్రమే అవకాశం కల్పించి ఆ దిశగా గోడౌన్లు నిర్మించాలి. అలా చేస్తే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడమే కాకుండా సాగుకు తెచ్చిన అప్పులు తీర్చి వడ్డీభారం నుంచి రైతు విముక్తుడవుతాడు. వ్యాపారులను ఏఎంసీలను అడుగు పెట్టవివ్వకూడదు.

- కంచర్ల శ్రీపార్థసారథి

### రైతుల్లో అవగాహన లేదు



రైతుబంధు పథకంపై అవగాహన లేని రైతులు కల్లాల్లోనే దళారీ చెప్పిన ధరకు పంట తెగనమ్ముకుని నష్టపోతున్నాడు. తెచ్చిన రుణానికి వడ్డీ కట్టలేక అవస్థపడుతున్నాడు. ఈ పథకాన్ని వివరించడంలో అధికారులు శ్రద్ధచూపి నిజమైన రైతులకు మాత్రమే వర్తింపచేయాలి. ప్రభుత్వం నియమించిన ఏఎంసీ పాలకవర్గం ఈ విషయమై దృష్టిసారించి దళారుల నుంచి రైతును రక్షించాలి.

- స్వర్ణా కొండపనాయుడు

## ఆదర్శప్రాయులు యూత్ సభ్యులు : బీద రవిచంద్ర



మొక్క నాటుతున్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

**అల్లూరు :** గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, పరిసరాల పరిశుభ్రతలో అల్లూరు జ్యోతి రావుపూలే యూత్ సభ్యులు ఆదర్శప్రాయులని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ 1000 రోజుల దినోత్సవం సందర్భంగా సోమవారం అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మండే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు చేపట్టిన మదర్ థెరిస్సా గార్డెన్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బాపూజీ పార్కు నుంచి ర్యాలీ నిర్వహించి గార్డెన్‌ను ప్రారంభించి మొక్కలు నాటిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బీద మాట్లాడారు. స్వచ్ఛభారత్ సభ్యులు చిన్నచిన్న వృత్తులు, వ్యాపారాలు చేసుకుంటూనే మూడేళ్లుగా ఇలాంటి ప్రజాహిత పెద్దపెద్ద కార్యక్రమాలు చేపట్టడం వారి విశాలహృదయానికి నిదర్శనమన్నారు. పూడ్చేయాలనుకున్న కోనేరు చుట్టూ హరిత వనం నిర్మించి తీర్చిదిద్దారన్నారు. ప్రధాని ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని అందిపుచ్చుకొని నేటికీ తు.చ. తప్పకుండా ఆచరించి చూపించడం గర్వించదగ్గ విషయమన్నారు. సీఎం చంద్రబాబుకూడా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అల్లూరు ప్రభుత్వాసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, ఏఎంసీ గోదాముల ప్రాంగణాల్లో పచ్చదనం పరుచుకునేందుకు యూత్ సభ్యులు సహకరించాలని అందుకు అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో బీఎంఆర్ ట్రస్ట్ అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండే చంద్రశేఖర్, ఎంపీపీ గంగపట్నం మంజుల, బిట్రగుంట ఉమాప్రసాద్‌రెడ్డి, దువ్వూరు రాజగోపాల్‌రెడ్డి, ప్రత్యేకాధికారి కుళ్లాయప్పరెడ్డి, తహసీల్దారు పీ జనార్ధన్‌రావు, మాజీ సర్పంచులు బుజ్జయ్య, అనూరాధ, యూత్ సభ్యులు పీ. కృష్ణయ్య, బ్రహ్మానందరావు, సోలా నారాయణ, వాసు, వెంకటరమణయ్య, మల్లి, శ్రీనివాసులు, నాయబ్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారి చికిత్సకు ఆర్థికసాయం

పుట్టుకతోనే అనారోగ్యం బారిన పడిన అల్లూరుకు చెందిన చిన్నారి షేక్ ఆస్తాజారా శస్త్రచికిత్సకు అల్లూరు జ్యోతిరావుపూలే స్వచ్ఛభారత్ యూత్ కన్వీనర్ మండే చంద్రశేఖర్ రూ.25 వేల నగదును ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మండే చంద్రశేఖర్‌ను బీద అభినందించారు.

## కాలహరణ మాటలొద్దు : బీద రవిచంద్ర

**అల్లూరు :** తాగునీటి ఎద్దడి విషయంలో అధికారులు కాలహరణ మాటలు మానుకోవాలని బీద రవిచంద్ర ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అల్లూరు తహసీల్దారు కార్యాలయంలో గ్రీవెన్స్ డేలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉడ్‌హౌస్‌పేట, కోనారెడ్డిగుంట తదితర ప్రాంతాలకు చెందిన గిరిజనులు తాగునీటి సమస్యను ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆ శాఖ సిబ్బంది సమగ్ర వివరణ ఇవ్వకపోవడంతో సంబంధిత ఏఈపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ముందుగా తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. అనంతరం పలు సమస్యలపై వచ్చిన అర్జీలను ఆయన పరిశీలించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంతో అలసత్వాన్ని విడనాడాలని సిబ్బంది సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు పీ జనార్దనరావు, ఎంపీడీవో కనకదుర్గాభవాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాపు, బలిజ కులాలను బీసీలో చేర్చాలి

**బిట్రగుంట:** కాపు, బలిజ, తెలగ, వంటరి కులాలను బీసీలోకి చేర్చాలని కోరుతూ సోమవారం డిప్యూటీ తహసీల్దార్ జూలియాబాయ్‌కు రాష్ట్ర యువకాపునాడు మహిళా అధ్యక్షురాలు మెతుకు రాజేశ్వరి వినతిపత్రం అందించారు. బోగోలు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం చేపట్టిన శాంతియుత పాదయాత్రను నేటి టీడీపీ ప్రభుత్వం పోలీసు బలగాలతో అడ్డుకోవడం మంచిది కాదన్నారు. కాపు నాయకుడు ముద్రగడ చేపట్టే కార్యక్రమాలకు తాత్కాలికంగా ఆటంకం కలిగించిన కాపు జాతికి న్యాయం జరిగేంత వరకు శాంతియుతంగా పోరాడతామన్నారు. పోలీసుల నిఘా ఉంచినంతమాత్రాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, నాగమణి, సుకుమార్, వంశీనాయుడు, సుధాకర్, మోహన్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లెక్కలు చూసి సమస్య పరిష్కరిస్తాం

**బిట్రగుంట:** పదేళ్లుగా పొదుపుచేస్తున్న రుణం చెల్లించిన నగదు కాజేసి గ్రూపు లీడర్ ఉడాయించిందని పద్మజ గ్రూపుకు న్యాయం చేయాలని సభ్యులు కావలి ఏరియా కో-ఆర్డినేటర్ మంజులను కోరారు. స్పందించిన మంజుల లెక్కలు చూసి సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. బోగోలు కుమ్మరి వీధిలోని పద్మజ గ్రూపు 10 ఏళ్ళుగా పొదుపు చేస్తు రూ. 5 లక్షలు నాలుగేళ్ల కిందట తీసుకుంది. పొదుపు సభ్యులకు రూ. 2.5 లక్ష కట్టగా మిగిలిన రూ. 2.5 లక్ష గ్రూపు లీడర్ పద్మ తీసుకొని తిరిగి చెల్లించక పోవడంతో ఆ భారం గ్రూపు సభ్యులపై పడిందని సోమవారం బాధితులు మంజులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ నెలకు పొదుపు గ్రూపులోని సభ్యులు తాము చెల్లించిన నగదును సొంత ఖాతా పుస్తకంలో రాయించడమే కాకుండా లీడర్‌తో పాటు నెలకు ఒకరు చొప్పున పొదుపు సభ్యులు బ్యాంకులో నగదు చెల్లించుటకు వెళ్ళాలన్నారు. తద్వారా నగదు లావాదేవీల పూర్తి సమాచారం తెలుస్తుందని బకాయిలు, రుణం పొందే అవకాశాలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి వీధిలోని మరో పొదుపు గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## పనిచేయని బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్

**కలిగిరి:** బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సోమవారం పనిచేయలేదు. ఉదయనుచిడి సెల్ సిగ్నల్ అగిపోయింది. ఇంటర్నెట్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, మీసేవా కేంద్రాలు, నెట్ సెంటర్ల కార్యక్రమాలు నిలిచిపోయాయి. సాయంత్రానికి కూడా అధికారులు సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యేసరికి బీఎస్ఎన్ఎల్‌పై ప్రజల నుంచి వ్యతిరేకభావం వ్యక్తమవుతోంది. ప్రభుత్వరంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ లోపాలను అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో సేవలను అందించి విశ్వాసం పొందాల్సి ఉంది.

## ఎంపీడీవోగా నాగరాజకుమారి

**కొండాపురం:** మండల ఎంపీడీవోగా ఈ. నాగరాజకుమారి సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఐటీడీఏ విభాగంలో పనిచేస్తున్న ఆమె పదోన్నతిపై మండలానికి ఎంపీడీవోగా వచ్చారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న గోపీనాథ్ యధాస్థానమైన వాకాడు మండల సూపరింటెండెంట్‌గా వెళ్ళారు. మండల ప్రత్యేకాధికారి కానూరి వెంకటరమణారావు ఆధ్వర్యంలో భాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగరాజకుమారి మాట్లాడుతూ పార్టీలకతీతంగా మండల అభివృద్ధికి తన శాయశక్తులా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చంద్రబాబునాయుడు, తెలుగురైతు అధ్యక్షుడు రమేష్, కొమ్మి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ

**దగదర్తి:** మండలంలోని దగదర్తి, తురిమెర్ల కేంద్రాల పరిధిలో సోమవారం మీజెల్స్, రూబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీకాల వల్ల ఉపయోగాలు తెలిపారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి రూబెల్లా, టీకాను ఇవ్వాలన్నారు. ఆయా పీహెచ్‌సీల పరిధిలోని చిన్నారులందరికీ ఆగస్టు 30వ తేదీ లోపు ఈ టీకా వేయడం తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తురిమెర్ల సర్పంచు వెంకమ్మ, వైద్యులు సంపూర్ణమ్మ, అనితారెడ్డి, పలువురు వైద్యసిబ్బంది, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




రుబెల్లా టీకాపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది విద్యార్థులు

## తహసీల్దారుకు అరెస్ట్ వారెంట్



తహసీల్దారు రామాంజనేయులు (ఫైల్)

**సంగం:** సంగం మండల తహసీల్దారుగా పనిచేసి గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లిన రామాంజనేయులుకు హైదరాబాద్ ఉపలోకాయుక్త అరెస్ట్ వారెంట్ జారీ చేసినట్లు సంగం పోలీసులు తెలిపారు. సంగంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆయనపై స్థానికంగా వున్న వ్యక్తి లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఆ కేసులో విచారణకు హాజరు కావాలని లోకాయుక్త జారీ నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరు కాకపోవడంతో ఆయనను అరెస్ట్ చేసి ఆగస్టు 23న లోకాయుక్త ముందు హాజరు పరచాలని పోలీసులను ఆదేశించింది. ప్రస్తుతం రామాంజనేయులు గుంటూరు జిల్లాలో పని చేస్తుండడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య



చెట్టుకు వేలాడుతున్న శీనయ్య మృతదేహం

**తోటపల్లిగూడూరు :** కుటుంబ కలహాలతో ఒకరు ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణపట్నం పోర్టు సీఐ శ్రీనివాసరావు కథనం మేరకు.. మండలంలోని మల్లికార్జునపురానికి చెందిన శీనయ్య(35) మండపం పంచాయతీ కాటేపల్లికి చెందిన శీనమ్మను పదేళ్ల కిందట వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు పదేళ్ల మణి, ఎనిమిదేళ్ల శీను, ఐదేళ్ల చెంచు పుట్టయ్య సంతానం. పెళ్లయిన కొన్నేళ్ల వరకు వీరి కాపురం సజావుగా సాగింది. తర్వాత శీనయ్య తాగుడుకు బానిస కావడంతో భార్యను నిత్యం వేధించేవాడు. దీనిపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో శనివారం కూడా ఇద్దరు ఘర్షణపడ్డారు. తర్వాత పక్కనే కాటేపల్లిలో ఉన్న శీనమ్మ తల్లిదండ్రుల వద్దకు పంచాయితీకి వెళ్లారు. ఆదివారం ఉదయం అత్తారింటికి వెళ్లిన శీనయ్య సాయంత్రం వరకు అక్కడే ఉండి పెద్దకుమారుడు మినహా ఇద్దరు పిల్లలను తీసుకుని మల్లికార్జునపురానికి వచ్చాడు. ఉదయం స్థానికులు గ్రామం మధ్యలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణంలోని వేపచెట్టుకు వేలాడుతున్న శీనయ్య మృతదేహాన్ని చూశారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులు హాజరుకావాలి

**నెల్లూరు (క్రైం) :** పోలీసు కానిస్టేబుల్ పోస్టులు 2017 బ్యాచ్ భర్తీకి సంబంధించి జిల్లాకు ఎంపికైన 245 సివిల్, 39 ఏఆర్ స్త్రీ, పురుష అభ్యర్థులు ఈ నెల ఒకటి, రెండో తేదీల్లో ఉదయం 10.30 గంటలకు పోలీసు కవాతు మైదానంలో హాజరుకావాలని ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఓ ప్రకటనలో ఆదేశించారు. అభ్యర్థులకు యూనిఫాం కొలతలు తీసుకోవలసి ఉన్నందున వారంతా హాజరు కావాలని తెలియజేశారు.


## రేషన్ బియ్యం పట్టివేత



బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి

**సూళ్లూరుపేట :** చెన్నై వైపు నుంచి నెల్లూరు వైపు ఓ వ్యాన్‌లో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కోట పోలూరు క్రాస్ రోడ్డు వద్దనున్న జాతీయ రహదారిపై స్థానిక ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి మాటువేసి పట్టుకున్నారు. టీఎన్ 18 ఏవై 1130 నెంబరు గల వ్యాన్ నెల్లూరు వైపు వెళ్తుండగా కోట పోలూరు క్రాస్ రోడ్డు వద్ద హైవే మొబైల్ పోలీసులు ఆ వాహనాన్ని అనుమానించి వెంబడించారు. దీన్ని గమనించిన డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ ఇంద్ర సేనారెడ్డి వెళ్లి ఆ వాహనాన్ని పరిశీలించగా రేషన్ బియ్యం 50 కిలోల బస్తాలు 73 ఉన్నట్లు గుర్తించారు. అయితే ఈ బస్తాలు మార్చి నింపి ఉండటంతో తడ వద్ద తమిళ నాడు రేషన్ బియ్యాన్ని వేరే బస్తాలలో నింపి తరలిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లంచం కేసులో జైలు, జరిమానా



**నెల్లూరు (లీగల్) :** చనిపోయిన ఓ డాక్టర్ క్లెయిమ్‌ను విడుదల చేసేందుకు రూ.5వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కేసులో ఏపీజీఎల్ఐ చిత్తూరు డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేసిన అనుమాల కుమారస్వామికి మూడేళ్ల కఠిన కారాగారంతోపాటు రూ.10వేల జరిమానా విధిస్తూ ఏసీబీ కోర్టు స్పెషల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. తిరుపతి ఎంఆర్‌పల్లికి చెందిన ఎల్.జయచంద్రయ్య సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా చిత్తూరు జిల్లా కేవీపల్లి మండలం పబ్లిక్ హెల్త్ సెంటర్‌లో పనిచేసేవాడు. ఆయన 2010 ఆగస్టు 20వ తేదీన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఆయనకు రావాల్సిన డెత్ క్లెయిమ్ అన్నీ కూడా ఆయన షడ్డగుడు తిరుపతి ఎంఆర్‌పల్లిలో కాపురముంటూ కానిస్టేబుల్‌గా పనిచేసే ఎన్.వెంకటరత్నం చూసేవారు.. ఈ నేపథ్యంలో తన షడ్డుగుడు జయచంద్రయ్యకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని చిత్తూరులో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసులో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న అనుమాల కుమారస్వామికి లెటర్ పెట్టుకున్నాడు. జయచంద్ర నెలకు రూ.600 లెక్కన క్లెయిమ్ చేశాడని అయితే ఆయన రూ.300 మాత్రమే కట్టాడని రూ.600ల లెక్కన ఇస్తే రూ.93వేలు వస్తుందని అలా చేయాలంటే తనకు రూ.10వేలు లంచం ఇవ్వాలని అడిగాడు. అంత ఇచ్చుకోలేననగా కనీసం రూ.5వేలు అయినా ఇవ్వాలన్నాడు. దీంతో వెంకటరత్నం చేసేది లేక 2011 ఏప్రిల్ 6న ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వారి సూచన మేరకు 2011 ఏప్రిల్ 7వ తేదీన లంచం ఇవ్వడానికి ఒప్పుకున్నారు. అనుమాల కుమారస్వామి న జూనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యంరెడ్డి వద్ద లంచం ఇవ్వాలని వెంకటరత్నానికి తెలియజేశారు. ఆ మేరకు అతడి వద్ద లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. కుమారస్వామిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష, జరిమానా విధించారు. కాగా సుబ్రహ్మణ్యం రెడ్డిపై నేరం రుజువు కాకపోవడంతో ఆయనపై కేసు కొట్టి వేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ పీ వెంకటసుబ్బయ్య వాదించారు.

## ఆటో బోల్తా: మహిళ మృతి

**ఉదయగిరి రూరల్:** గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొనడంతో ఓ మహిళ మృతి చెందగా ఇద్దరు గాయాలపాలయ్యారు. ప్రకాశం జిల్లా పొన్నలూరి మండలం సుంకిరెడ్డి పల్లికి చెందిన నూతలపాటి గోవర్ధనమ్మ (40), నీలం మాల్యాద్రి, ఎన్.కామేశ్వరరావు ఆటోలో కడప జిల్లా బ్రహ్మంగారి మఠానికి వెళుతుండగా, తిమ్మారెడ్డిపాళెం వద్ద గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొంది. ఆటో పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న గోవర్ధనమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. గాయపడిన ఇద్దరినీ ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు అక్కడి నుంచి నెల్లూరు తరలించారు. నర్రవాడ పీహెచ్‌సీలో గోవర్ధనమ్మ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.



బోల్తా పడిన ఆటో

# తారకేశ్వర టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు వద్దు

### మున్సిపల్ సమావేశంలో పాలకవర్గం తీర్మానం

**సూళ్లూరుపేట:** ఊపిరుంటే ఉప్పు అమ్ముకొని బతుకుదాం కాని సూళ్లూరుపేటను ముంపునకు గురిచేసేలా తారకేశ్వర టెక్స్‌టైల్ పార్కును నిర్మిస్తామంటే మాత్రం ఊరుకోమని సూళ్లూరుపేట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గరిక ఈశ్వరమ్మ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో మున్సిపల్ సమావేశం నిర్వహించారు. సూళ్లూరుపేట పడమటికండ్రిగ పొలాల్లో పాముల కాలువ అంచనా తారకేశ్వర టెక్స్‌టైల్ పార్కును గుంటూరుకు చెందిన వారు నిర్మిస్తున్నారు. లోతట్టు ప్రాంతం కావడంతో నిర్మాణ స్థలాన్ని 6 అడుగుల ఎత్తు చేసుకొంటున్నారు. అక్కడ నిర్మాణాలు పూర్తి అయితే వర్షాకాలంలో పాముల కాలువ, కాళంగి నదులు పొంగినప్పుడు వరద నీటికి ఈ నిర్మాణాలు తోడై ఆ వరద వెనక్కుతన్ని పేట ప్రాంతం ముంపునకు గురయ్యే ప్రమాదం కలగనుంది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే అధికారాలను ఆంధ్రప్రదేశ్ ఇండ్రస్ట్రియల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐఐసీ ఐఏఎల్‌ఏ) కి ఇవ్వాలంటూ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కోరడంతో కౌన్సిల్ ఆమోదానికి ఆ అంశాన్ని ప్రవేశపెట్టారు. అయితే టెక్స్‌టైల్ పార్కు వల్ల కలిగే వరద అనార్థలను సోమవారం ఆంధ్రజ్యోతి వెల్లడించింది. దీంతో ఈ టెక్స్‌టైల్ పార్కు పేటకు ప్రమాదకరమంటూ మున్సిపల్ పాలకవర్గం సైతం అంగీకరించింది. సమావేశంలో ఈ అంశాన్ని చదివిన వెంటనే వైసీపీ ఫ్లోర్ లీడర్ ముత్తుకూరు లక్ష్మమ్మ ఈ టెక్స్‌టైల్ పార్కు వద్దని నిర్మాణాలను వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. మన్నారుపోలూరు కౌన్సిలర్ దశయ్య టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం వల్ల తమ గ్రామానికి ముప్పు కలుగుతుందని చెప్పారు. ఆమేరకు చైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి అజెండాలో ఆ అంశాన్ని ఆమోదించలేదని నమోదు చేశారు. అలాగే వార్డుల్లో నెలకొన్న సమస్యలపై సభ దృష్టికి తెచ్చారు. కొత్తగా వచ్చిన కమిషనర్ టి.రాజగోపాలరావు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.



కమిషనర్‌కి వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

### డాక్టర్ రామమూర్తి పేరున వెలసిన వీధి

సూళ్లూరుపేట ప్రాంతంలో 60 ఏళ్లుగా రూ.2లకే వైద్యం చేస్తూ పేదల డాక్టర్‌గా పేరొందిన దివంగత డాక్టర్ రామమూర్తి గౌరవార్థం ఆయన ఆసుపత్రి వీధికి ఆయన పేరు పెట్టేందుకు సూళ్లూరుపేట మున్సిపల్ పాలకవర్గం అంగీకరించింది. సోమవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ శ్రావణ్‌కుమార్ డాక్టర్ రామమూర్తి పేరు ఆయన ఆసుపత్రి వీధికి పెట్టాలని ప్రతిపాదించాడు. దీంతో కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆమేరకు కౌన్సిలర్లు కమిషనర్ టి.రాజగోపాల్‌రావుకు వినతిపత్రం అందజేశారు. వెంటనే చైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి డాక్టర్ రామమూర్తి పేరును ఆయన ఆసుపత్రి నిర్వహించిన వీధికి పెడుతున్నట్లు ప్రకటించారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

### ● బాలిక హోంకు తరలింపు

**మనుబోలు :** వివాహానికి ప్రభుత్వం నిర్దేశించిన యుక్త వయసు రాకుండానే పిల్లలకు వివాహాలు చేస్తే తల్లిదండ్రులకు కఠిన చర్యలు తప్పవని జిల్లా చైల్డ్ లైన్ కౌన్సిలర్ ఐ. మోహన్‌మిశ్రా హెచ్చరించారు. మండలంలోని కొమ్మలపూడి గ్రామంలోని దళితవాడకు చెందిన కొరివి కోటేశ్వరమ్మ కుమార్తె (15)కు ముత్తుకూరు మండలంలోని గోవిందరెడ్డిపల్లికి చెందిన చేపల సుబ్బారావు కుమారుడు మస్తానయ్యకు ఇచ్చి ఆగస్టు 2వ తేదీ వివాహం చేసేందుకు నిర్ణయించారు. బాల్య వివాహం జరగనున్నదని, దానిని ఆపాలని గ్రామం నుంచి 1098 నెంబర్‌కు సమాచారం వెళ్లింది. అప్రమత్తమైన హెల్ప్‌లైన్, బాలిక భద్రత అధికారులు రెవెన్యూ,పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెకెన్యూ, పోలీసు, హెల్ప్‌లైన్, బాలిక భద్రత అధికారులు కలసి సోమవారం సాయంత్రం కొమ్మలపూడిలోని కోటేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. బాల్య వివాహాలు చేయరాదని, చట్టరీత్యా నేరమని బాలిక తల్లికి అవగాహన కల్పించారు. 2వ తేదీ కుమార్తె వివాహం ఆపాలని, చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కోటేశ్వరమ్మ నుంచి వివాహం చేయబోనని అంగీకార పత్రం తీసుకుని కుమార్తెను నెల్లూరులోని బాలిక హోంకు తరలించారు. ఈ సందర్భంగా అధకారులు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జీవతాలు దుర్భరమవుతాయని తెలియజేశారు. పైగా శారీరకంగా, మానసికంగా అనేక సమస్యలు ఎదురవుతాయని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐసీటిఎస్ అధికారిణి సమత, హెల్ప్ లైన్ అధికారులు రాజు, మధు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, ఏఎస్ఐ సుబ్బారావు, హెచ్‌సీ శ్రీదర్, వీఆర్వో శ్రీనువాసులు నాయుడు పాల్గొన్నారు.




# ఐ బ్యాంకును ఆదర్శంగా నిలుపుతాం

● జీజీహెచ్ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీహరి

**? : జీజీహెచ్ ఐ బ్యాంకు లక్ష్యమేంటి.**

! : జిల్లాలో ఎంతో మంది అంధులున్నారు. వారు నేత్రాల కోసం ఎదురు చూస్తున్నారు. వీరికి ఐ బ్యాంకు ద్వారా ఉచితంగా నేత్రాలు అందజేసి కంటి చూపు కలిగించాలన్న ఉద్దేశంతో ఈ ఐ బ్యాంకు ప్రారంభించాం. ఈ బ్యాంకు ద్వారా నేత్రాలను సేకరించి అర్హులైన వారందరికీ కంటి చూపు ప్రసాదిస్తాం.

**? : అవసరమైన అన్ని పరికరాలు ఉన్నాయా....**

! : ప్రస్తుతం జీజీహెచ్‌లోని 20 పడకల కంటి ఆసుపత్రిలో ఐ బ్యాంకు ఏర్పాటు చేశాం. విజయవాడకు చెందిన ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో తాత్కాలికంగా ఐ బ్యాంకును కొనసాగిస్తున్నాం. ఇందులో అవసరమైన అన్ని పరికరాలను సమకూర్చుకుంటున్నాం. కొన్ని పరికరాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.

**? : ప్రచార కార్యక్రమాలు ఎలా చేపడుతున్నారు.**

! : జిల్లాలో నేత్రదానంపై ప్రచార కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతాం. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల సిబ్బంది ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేత్రదాన ఉద్యమాన్ని సాగిస్తాం. పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టి నేత్రాల సేకరణకు కృషి చేస్తాం.

**? : అపోహలను ఎలా తొలగిస్తారు.**

!: : నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తాం. మరణించిన వారి కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రాలను సేకరిస్తాం. గతంలో లాగా కనుగుడ్డు మొత్తం తీసే పరిస్థితి లేదు. కేవలం కంటిలోని నల్లగుడ్డును మాత్రమే సేకరిస్తాం. దీనిపై దాతల్లో చైతన్యం తెస్తాం.

- నెల్లూరు (వైద్యం)



డాక్టర్ శ్రీహరి

## భూ సమస్యలపై 7 లక్షల ఫిర్యాదులు



మాట్లాడుతున్న ఆర్డీవో శీనానాయక్

**నాయుడుపేటరూరల్ :** వివిధ రకాల భూ సమస్యలపై జిల్లాలో 6.94,492 ఫిర్యాదులు ఉన్నాయని అందులో నాయుడుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో 93 వేల వరకు ఉన్నాయని ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా విజ్ఞాపనల దినానికి కలెక్టర్ ముత్యాలరాజు, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ సమస్యలపై 225 అర్జీలు అందాయన్నారు. వాటిలో భూ సమస్యలపై 60, భూ మార్పిడిపై 62, పక్కాగృహాల కోసం 27, రేషన్ సకాలంలో అందలేదని 7, ఆపద్బంధు కోసం ఒకటి, ఇసుక సమస్యలు 13, ఇరిగేషన్ 2, వెబ్‌ల్యాండ్ చేర్పుల్లో సమస్యలు 4, రేషన్ షాపు ఒకటి తదితర అంశాలపై 225 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. 31 రోజులలోపు ఈ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రజా విజ్ఞప్తుల దినంలో ప్రజా సమస్యలను ఏ, బీ, సీ, డీలుగా విభజిస్తామన్నారు. ఏ-తహసీల్దార్ పరిధిలో, బీ-జాయింట్ కలెక్టర్ పరిధిలో, సీ-సర్వే సంబంధిత సమస్యలు, డీ-వివాదాస్పద సమస్యలుగా వర్గీకరణ చేసి ఆయా శాఖల అధికారుల సహకారంతో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిపాలనాధికారి రవికుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి రైతులకు పంటలపై శిక్షణ



శ్రీవన్నారాయణ

**నెల్లూరు ( వ్యవసాయం ) :** గ్రామాలలో వివిధ రకాల పంటలపై ఈ నెల 2 నుంచి 30వ తేదీ వరకూ రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు రైతు శిక్షణ కేంద్రం డీడీ శ్రీవన్నారాయణ తెలిపారు. ఇందులో పాల్గొనే రైతులు ఆయా మండల వ్యవసాయ అధికారుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేస్తున్న పంటలు వాటి సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఉంటుందని చెప్పారు. 2న డీవీసత్రం, 3న కోవూరు, టీపీగూడూరు, 5 పెళ్లకూరు, 8 చిట్టమూరు, దుత్తలూరు, 10న ఆత్మకూరు, 17న బుచ్చి, జలదంకి, 18న నాయుడుపేట, 23న ఓజిలి, 24వ తేదీన, నెల్లూరు, ఉదయగిరి, 29న వాకాడు, 30న ఇందుకూరుపేట మండలాల్లో శిక్షణ జరుగుతుందని వెల్లడించారు.

## 'ఎంఆర్' ను సద్వినియోగం చేసుకోండి



డాక్టర్ శాలినీ దేవి

**నెల్లూరు (వైద్యం) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఎంఆర్ వ్యాక్సిన్‌ను తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శాలిని దేవి పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రాణాంతకమైన మీజెల్స్, రుబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడుకునేందుకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జరిగే ఈ ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం అన్నీ ప్రభుత్వ వైద్యశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో వ్యాధి నిరోధక జిల్లా టీకాల అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

### ఎంఆర్ వ్యాక్సిన్

# నేటి నుంచి పంపిణీ

- సెప్టెంబర్ 8 వరకు సరఫరా
- మీజెల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు..
- జిల్లాలో 7.23లక్షల మంది చిన్నారుల గుర్తింపు
- 5,784 కేంద్రాల ఏర్పాటు

**నెల్లూరు (వైద్యం) :** రాష్ట్ర ప్రభుత్వం మీజెల్స్, రుబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చింది. మంగళవారం నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ వ్యాక్సిన్‌ను చిన్నారులకు వేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం ఈ రెండు వ్యాధులకు సంబందించి ఒకే టీకాను రూపొందించి అమలు చేసేలా కార్యచరణ రూపొందించింది. మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన (ఎంఆర్) పేరుతో ఈ టీకాను చిన్నారులకు వేసేలా కృషిచేస్తోంది. ఇప్పటికే గత ఏప్రిల్‌లో తొలి విడతగా ఐదు రాష్ట్రాల్లో ఈ టీకాను అందుబాటులోకి తెచ్చింది. రెండో విడత ఏపీతో పాటు ఎనిమిది రాష్ట్రాల్లో దీన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాలో ఈ టీకాను వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనికి అనుగుణంగా వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను పూర్తి చేసింది. నెల్లూరులోని కేవీఆర్ కార్పొరేషన్ హైస్కూల్‌లో మంగళవారం లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు (ఫైల్)

**● చిన్నారులే లక్ష్యంగా ..**

జిల్లాలో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులు 7.23 లక్షల మంది మీజెల్స్ రుబెల్లా టీకాకు అర్హులుగా వైద్య ఆరోగ్యశాఖ నిర్ధారించింది. వీరందరికీ టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకొంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కలెక్టర్ ముత్యాలరాజు పర్యవేక్షణలో వైద్య శాఖతో పాటు విద్యాశాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూశాఖ, ప్రత్యేక కసరత్తు చేస్తున్నాయి. ఇప్పటికే టీకా అమలుపై వివిధ శాఖలతో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి ప్రభుత్వ పాఠశాలలోనే కాకుండా ప్రైవేటు పాఠశాలలో కూడా ఈ టీకా వేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా పాఠశాలల్లో మీజెల్స్ రుబెల్లా టీకా అమలు తీరుపై అవగాహన కల్పించారు. విద్యార్థుల, తల్లిదండ్రుల సమావేశంలో తప్పనిసరిగా చిన్నారికి ఈ టీకా వేయించేలా ఆదేశాలు జారీ చేశారు.

**● 5,784ల కేంద్రాల ఏర్పాటు**

దాదాపు నెలకుపైగా అమలు చేసే ఈ నిరోధక టీకా అమలు కోసం జిల్లా వ్యాప్తంగా 5,784 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో మొత్తం 23వేల మందికి పైగా ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది పని చేయ నున్నారు. 1,928 మంది సూపర్‌వైజర్లు కార్య క్రమాన్ని పర్యవేక్షిస్తా రు. ఒక్కో కేంద్రంలో నలు గురు సిబ్బంది ఈ టీకాలను అమలు పరుస్తారు. ఇప్పటికే జిల్లాకు 8.30లక్షల డోసుల వ్యాక్సిన్ చేరుకోవడంతో వీటి పంపిణీ వేగంగా జరుగుతోంది.

**ప్రతి చిన్నారికి టీకా**

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కేంద్రాల ద్వారా ఎంఆర్ వ్యాక్సిన్‌ను అమలు చేస్తున్నాం. 9 నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులంతా ఈ టీకా తప్పనిసరిగా వేయించుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఈ రెండు ప్రాణాంతక వ్యాధులు తమ చిన్నారులకు రాకుండా వెంటనే ఈ టీకా ఉపయోగించుకోవాలి.

**- డాక్టర్ ఉమామహేశ్వరి, జిల్లా వ్యాధినిరోధక టీకా అధికారిణి**



## ఒకరికి జైలు, జరిమానా

**నాయుడుపేటరూరల్ :** చీటింగ్ కేసులో ఒకరికి నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రీ జీవీవీఎల్ సరస్వతి ఒక ఏడాది జైలు శిక్ష... రూ.10 వేలు జరిమానాను విధించినట్లు నాయుడుపేట ఎస్ఐ రవినాయక్ సోమవారం తెలిపారు. నాయుడుపేట పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న చలమయ్య 2010లో ఇంటి పన్ను, కొళాయి పన్నులకు సంబంధించిన రూ.79, 358లను తన సొంత ఖర్చులకు వినియోగించుకుని కార్యాలయానికి చెల్లించలేదు. అప్పటి ఈవోగా పని చేస్తున్న పులి శరత్‌బాబు నాయుడుపేట పోలీస్ స్టేషన్‌లో చలమయ్యపై 2010లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసుకు సంబంధించి సోమవారం తీర్పు వెలువడినట్లు పోలీసులు తెలిపారు.

## 7.23 లక్షల మందికి ఎంఆర్ వ్యాక్సిన్

● డాక్టర్ వరసుందరం, డీఎంహెచ్‌వో



డీఎంహెచ్‌వో డాక్టర్ వరసుందరం

**కోట :** జిల్లాలో 7.23 లక్షల మంది చిన్నా రులకు మంగళవారం నుంచి ఎమ్మార్ వ్యాక్సిన్ వేయనున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వరసుందరం అన్నారు. కోటలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని బెడ్‌లు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలోని 46 మండలాల్లో 6,116 బృందాల ద్వారా సర్వే చేయించి పిల్లలను గుర్తించాన్నారు. మొదటి రెండు వారాల్లో పట్టణ ప్రాంతాల్లో, తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేస్తారన్నారు. ఆయన వెంట పలువురు వైద్య సిబ్బంది ఉన్నారు.

# కలెక్టరేట్ వద్ద ధర్నాల హోరు

**నెల్లూరు ( కలెక్టరేట్ ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఏర్పడిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ నాయకులు, నిరుద్యోగులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు మాట్లాడుతూ ఉద్యోగం ఇచ్చేంత వరకు నిరుద్యోగ భృతి రూ. 2వేలు ఇవ్వాలని, పరిశ్రమల్లో ఉద్యోగాలను స్థానిక యువతకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 16.5 లక్షల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. టీటీడీలో 6,500 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ధర్నాలో మాట్లాడిన నాయకులు, ఉన్నతాధికారులు వచ్చి తమ డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చే వరకు ధర్నాను విరమించబోమని హెచ్చరించారు. దీంతో జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ధర్నా చేస్తున్న వారి దగ్గరకు వచ్చి డిమాండ్‌లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పటంతో నాయకులు ధర్నా విరమించారు. ఈ ధర్నాలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పీ కిరణ్, జిల్లా అధ్యక్షుడు ఎం. బాలసుబ్రహ్మణ్యం, నగర కార్యదర్శి యు. ప్రసాద్, రూరల్ కార్యదర్శి డీ సుధీర్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు


**104 కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ రిలేదీక్ష :** ఆంధ్రప్రదేశ్ (104) కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కలెక్టరేట్ వద్ద చేస్తున్న రిలేదీక్ష సోమవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో ఆ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎన్. సతీష్, అధ్యక్షుడు షేక్ ఖాజామస్తాన్, కార్యదర్శులు కె రమేష్, కోశాధికారులు షేక్ దస్తగిరి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సిరి మల్టిప్లెక్స్
మాయామాల్
Screen-2
12-00 PM, 3-00 PM
7-00 PM, 10-00 PM
నర్తకి A/c dts
ప్రదర్శన వేళలు:
నిన్నుకోరి
12-00PM, 3-00 PM
7-00 PM, 10-00 PM

**కేసులో అసలు సూత్రధారులు**


చంద్రా మధుసూదన్‌రావు


చాగంటి రాజశేఖర్


శ్రీకుర్తి రవీంద్రబాబు


నాగోటు శ్రీనివాసులు

# 40 మందిపై వేటు

**నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి):** ఉదయగిరి పసుపు దందాలో ఇప్పటివరకు 40 మందిపై వేటు పడింది. ఇందులో సూత్రధారులు వైసీపీ, టీడీపీ నేతలు కాగా, పాత్రధారులుగా అధికారులు ఉన్నారు. వీరంతా కలిసి రూ. 14 కోట్లు బొక్కేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే అంశాన్ని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకువచ్చింది. జిల్లా చరిత్రలోనే 17 మంది అధికార, ప్రతిపక్ష నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం ఇదే ప్రథమం. మరో 23 మంది అధికారులను సస్పెండ్ చేయడం కూడా సంచలనమే. వీరిలో 19 మంది వీఆర్వోలు ఉం డడం రెవెన్యూలో కలకలం రేగింది. ఈ చర్యలపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేసే దిశగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

**● ఎన్నో కీలక పరిణామాలు**

పసుపు రైతుల కోరిక మేరకు వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి రూ. 2వేల బోనస్ ఇప్పిస్తూ, గ్రేడ్ -1 రూ. 6,500, గ్రేడ్ -2 రూ. 6వేలు చొప్పున క్వింటాల్‌కు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో 300 ఎకరాల్లో పసుపు పండించగా, 2వేల క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చినట్లు అంచనా. దుగ్గిరాల మార్కెట్ యార్డులో తక్కువ క్వాలిటీ ఉన్న పసుపు క్వింటాల్ రూ. 2వేలకు కొనుగోలు చేసి రవాణా ఖర్చులు రూ. వెయ్యి ఖర్చు పెట్టి ఉదయగిరి కొనుగోలు కేంద్రంలో రూ. 6,500 చొప్పున రైతుల పేరుతో అమ్మకాలు జరిపారు. వైసీపీ, టీడీపీ నేతలు ఈ దందాలో భాగస్వామ్యులయ్యారు. రైతుల ఖాతాల్లోకి రూ. 1.91 లక్షలు జమ కావడంతో మొదట దుత్తలూరు మండలం కొత్తపేట రైతులు ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆంధ్రజ్యోతిలో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోగా తొలుత మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు విచారణ నిర్వహించారు. ఈ విచారణలో మార్క్‌ఫెడ్ మేనేజర్ రమాదేవిని సస్పెండ్ చేస్తూ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మోహన్‌ను విధుల నుంచి తొలగించారు. ఈ విషయమై కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలని జేసీ-2 వెంకటసుబ్బారెడ్డిని ఆదేశించారు. ఆయన గ్రామాలకు వెళ్లి విచారించగా, పసుపు కొనుగోళ్లలో మాయాజాలం జరిగినట్లు తేలింది. ఆయన తన నివేదికను గత శనివారం కలెక్టర్‌కు సమర్పించారు. వెంటనే కలెక్టర్ తప్పు చేసిన అధికారులను సస్పెండ్ చేయడం, అవినీతిలో భాగస్వామ్యమైన నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం వంటి చర్యలకు సిఫార్సు చేశారు.

> పసుపు మెక్కిన కేసులో..
> సూత్రధారులు 17 మంది నేతలు
> పాత్రధారులు 23మంది అధికారులు
> బొక్కిన నిధులు రూ.14 కోట్లు
> రెవెన్యూలో కలకలం
> రైతుల హర్షం
> సొమ్ము రికవరీ జరిగేనా..?

**● 17 మంది నేతలపై క్రిమినల్ కేసులు**

ఈ క్రమంలో వైసీపీ, టీడీపీ నేతలు 17 మందిపై క్రిమినల్ కేసులు నమోద య్యాయి. వీరిపై శనివారం రాత్రి క్రైమ్ నెం. 46/2017 కింద ఉదయగిరి పోలీసు లు కేసు నమోదు చేశారు. మార్క్‌ఫెడ్ అధికారులు నేతలపై ఫిర్యాదు చేశారు. కుట్ర పూరితంగా సామూహికంగా దందాకు పాల్పడడంపై రెడ్‌విత్ 34 ఐపీసీ సెక్షన్ నమోదు చేశారు. చీటింగ్, నిధులు దుర్వినియోగం, ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం తదితర వాటిపై ఐపీసీ సెక్షన్ 403, 406, 420, 506 తదితర సెక్ష న్లు వీరిపై నమోదు చేశారు. నాన్ బెయిల్‌బుల్ కేసులు పెట్టడంతో ముందు గానే ఈ సమాచారం నేతలకు చేరడంతో వారు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

**● కేసుల్లో ఉన్నది వీరే..**

ఉదయగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మండల టీడీపీ మాజీ కన్వీనర్ మన్నేటి వెంకట రెడ్డి, వైసీపీ నాయకులు ముత్తుకుందు వెంకటేశ్వర రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు వ్యక్తిగత సహాయకుడు చాగంటి రాజశేఖర్, దుత్తలూరు ఎంపీపీ, టీడీపీ నేత శ్రీకుర్తి రవీంద్రబాబు, వైసీపీ నాయకులు అంబటి సుబ్బారెడ్డి, ఉదయగిరి ఎంపీపీ, వైసీపీ నాయకుడు సుబ్బారెడ్డి బావ వాకా సుబ్బారెడ్డి, టీడీపీ నాయకుడు జాఫర్‌మోహిద్దీన్, ఉదయగిరి సర్పంచు భర్త, టీడీపీ నాయకుడు రియాజ్, వైసీపీ నాయకులు మూలే అక్కుల్‌రకెడ్డి, ఓబుల్ వెంగల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చంద్రా మధుసూదన్‌రావు, టీడీపీ నాయకులు మద్దే లక్ష్మీనారాయణ, నాగోటు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, వైసీపీ నాయకులు ఎం. హజరత్‌రెడ్డి, వెంకటరెడ్డి, డీ ప్రభాకర్, కే మాధవలు ఉన్నారు.

**● సస్పెన్షన్ వేటు పడ్డవారు..**

ఈ దందాలో ఇప్పటి వరకు సస్పెండ్ అయిన వారిలో మార్క్‌ఫెడ్ మేనేజర్ రమాదేవి ఉన్నారు. ఆ సంస్థలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మోహన్‌ను విధుల నుంచి తొలగించారు. వింజమూరు హార్టికల్చర్ అధికారి తేజ, ఉదయగిరి మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంతియాజ్‌లను సస్పెండ్ చేశారు. ఇక వీఆర్వోలలో వరికుంటపాడు మండలం ఇరువూరు వీఆర్వో లక్ష్మీనారాయణ, జగదేవి వీఆర్వో కే వెంగయ్య, కాంచెరువు వీఆర్వో జాఫర్‌సాహెబ్, దుత్తలూరు మండలం కొత్తపేట వీఆర్వో ఎన్‌వీ సుధాకర్, దుత్తలూరు వీఆర్వో డీ మనోహర్‌కుమార్, ఉదయగిరి మండలం కృష్ణంపల్లి వీఆర్వో ఏ రవీంద్రబాబు, సకునాపల్లి వీఆర్వో బీ కేశవరావు, జీ అయ్యవారిపల్లి వీఆర్వో డీ దయానందం, ఉదయగిరి - 1 వీఆర్వో కే నాగరాజు, జీ అయ్యవారిపల్లి -1 వీఆర్వో ఎస్‌కే ఖాజావల్లి, ఎస్‌ఆర్ పురం మండలం అయ్యవారిపల్లి వీఆర్వో వీ వెంకటేశ్వర్లు, గుండుపల్లి వీఆర్వో బీ బాబురావు, ఎస్‌ఆర్‌పురం - 2 వీఆర్వో ఖాజామొహి ద్దీన్, బసినేపల్లి వీఆర్వో డీ రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌ఆర్ పురం - 1 వీఆర్వో వెంకటరత్నం, మర్రిపాడు మండలం చిలకపాడు వీఆర్వో డీ చిన్నయ్య, పడమటి నాయుడుపల్లి వీఆర్వో ఎస్‌కే మాలకొండయ్య, ఆత్మకూరు మండలం మహిమలూరు వీఆర్వో కృష్ణయ్య, వింజమూరు -2 వీఆర్వో పరిశుద్ధరావులు ఉన్నారు. ఒకే సారి 19 మంది వీఆర్వోలు సస్పెండ్ కావడం రెవెన్యూ శాఖలో కలకలం రేగుతోంది.


**● రికవరీ జరిగేనా ?**

రూ. 14 కోట్లకు పైగా పసుపు దందా జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే సస్పెన్షన్లు, క్రిమినల్ కేసులతో సరిపెట్టకుండా తిన్న సొమ్ము రికవరీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

**వీరు కూడా సూత్రధారులే**


ముజ్జె లక్ష్మీనారాయణ


మన్నేటి వెంకటరెడ్డి


వాకా సుబ్బారెడ్డి


మూలే అక్కుల్‌రెడ్డి

# జూదంతోనే జీవితం

**నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి):** నెల్లూరు దాడివారివీధిలోని ఓ స్వర్ణకారుడి కుటుంబంలో పుట్టిన కృష్ణసింగ్ చదువు పూర్తిగా సాగలేదు. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ స్వర్ణకారుడిగానే పని చేసేవాడు. ఈ వృత్తిలో ఎంత సంపాదించినా కోటీశ్వరుడిని కాలేమని భావించిన ఆయన మొదట లాటరీ టికెట్లు అమ్మేవాడు. ఆ తరువాత క్యారమ్స్, పేకాట క్లబ్‌లు నిర్వహిస్తూ, బంగారు వ్యాపారులకు, రాజకీయ నాయకులకే, వారి అనుచరులకు వల వేసేవాడు. పేకాట ఆడడంలో ఆరితేరాడు. దీన్ని గమనించిన వ్యాపారులు, రాజకీయ నాయకులు కృష్ణసింగ్ ఆడితే గెలుపే అన్న ధీమాతో రూ. లక్షల్లో పందేలు కాసేవారు. ఇలా బెట్టింగ్‌ల్లో గెలిచిన సొమ్మును పెట్టుబడిగా పెట్టిన వారికి ఇచ్చి మిగిలిన సొమ్ము వెనకేసుకునేవాడు. ఇలా కృష్ణసింగ్ పేరు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. నగరంలోని రాజకీయ నాయకులు, పేకాట ఆడేవాళ్ల దృష్టిలో కృష్ణసింగ్ పడడంతో పేకాటకు కింగ్‌గా మారాడు.

**● క్రికెట్ బుకీగా మారి...**

పదేళ్లక్రితం క్రికెట్ బెట్టింగ్‌ల వైపు దృష్టి పెట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బుకీగా మారాడు. ప్రతి నిమిషం, ప్రతి ఆలోచన జూదం పైనే అన్నట్లుగా వ్యవహరించేవాడని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. నలుగురు కూర్చున్న చోట కూడా ఏదో ఒక జూదంతో ముడిపడి గెలుపు సాధించే దిశగా పందేలు కాసేవాడు. ఏమిలేని చోట నాలుగు కాకులు కనిపించినా పలానా కాకి ఎగురుతుంది... పందెం కాసేవాడు. తాను చెప్పిన కాకే ఎగిరేది. విమానాల్లో తిరిగేటప్పుడు కూడా పక్కవారితో పందేలు కాసి విజయం సాధించేవాడని సమాచారం. నిమిషం వృథా కాకుండా ఏదో ఒక పందేంతో డబ్బు సంపాదించేవాడని సన్నిహితులు చెబుతారు. నెల్లూరులో ఆర్థికంగా బల పడిన వారితో పరిచయం పెంచుకుని వారి ద్వారా పందేలు కాసేవాడు. తరచూ సన్నిహితులకు పార్టీలతో విందు వినోదాలు ఇచ్చి సరదాలు చేసేవాడు. చెప్పినట్లు పందేం సొమ్ము మాత్రం గెలిచి ఓడినా చెల్లించి నమ్మకం సంపాదించాడు. అందుకనే రాజకీయ నాయకులు, వ్యాపారులు ఒకరేమిటి అందరూ కృష్ణసింగ్ మాయలో పడిపోయారు. క్రికెట్ బెట్టింగ్‌లలో ఫ్యాన్సీ, లంబి, మ్యాచ్ పేర్లతో బెట్టింగ్‌లు జరిగేవి. ఒక పేకాటలో 21 కార్డులు, రమ్మి, మూడు ముక్కలాట, లోపాల బయట ఆటలను విస్తృత ప్రచారం చేసి వీటికి బానిసగా జనాన్ని మార్చిన వ్యక్తి కూడా కృష్ణసింగేనని ప్రచారం సాగుతోంది. వీటి మాయలో పడి ఎందరో ఆస్తులు పోగొట్టుకుని చివరకు ఆత్మహత్యలు చేసుకున్న వారు కూడా ఉన్నారు. ఏ అవసరం వచ్చినా రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అవన్నీ తీరేవి.

**● అధికారుల అండదండలు**

ఇక జిల్లాకు వచ్చే పోలీసు ఉన్నతాధికారులు, డీఎస్పీలు, ఎస్‌ఐలు, సీఐలు, చివరకు కానిస్టేబుళ్లను కూడా ఎంతో మర్యాదగా వారికి ఇవ్వాల్సిన ముడుపులు సమర్పించుకుని అడ్డులేకుండా చూసుకునేవాడు. పేకాటలో ఆరితేరడం, క్రికెట్ బెట్టింగ్‌లో అపారమైన అనుభవంతో పదేళ్లుగా ఎంతో సంపాదించి కోటీశ్వరుడుగా మారాడు. పేద కుటుంబం, స్వర్ణకారుడిగా పని చేసిన నేడు కృష్ణసింగ్ కోటీశ్వరుడు కావడం వెనుక జూదమే కారణమని సమాచారం. ప్రతి అడుగు, ప్రతి అంశం ఎంతో జాగ్రత్తగా నడిచేవాడని



ఫొటోలకు చాలా దూరంగా ఉండేవాడు. నాడు కృష్ణసింగ్ చుట్టూ తిరిగిన పోలీసులకు నేడు మోస్ట్ వాంటెడ్ వ్యక్తిగా మారి అదే పోలీసులకు చిక్కి బెట్టింగ్ గుట్టును రట్టు చేస్తూ తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారి జాబితాను పోలీసులకు అందించి వారిని కూడా తనతోపాటే అన్నట్లుగా మార్చేశాడు.

**● జాబితా సిద్ధం**

జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాట నిర్వహణలో సహకరించిన పోలీసులపై ఎస్పీ రామకృష్ణ ఓ జాబితాను రూపొందిం చినట్లు సమాచారం. ఇందులో డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, సుమారు 50 మంది వరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ జాబితాను ఎస్పీ ఉన్న తాధికారులకు సమర్పించి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించినట్లు తెలిసింది. మొదట పోలీసులపై శాఖాపర మైన చర్యలు తీసుకుని బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లను అరెస్టు చూపాలన్న ఆలోచన సాగుతోంది. జిల్లాలో బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లు సుమారు 50 మందికి పైగా పోలీసుల అదుపులో ఉన్న ట్లు తెలిసింది. దాదాపు అందరిని పోలీ సులు అదుపులోకి తీసుకుని విచారిస్తూ పూర్తి వివరాలు రాబడుతున్నారు. ఇక శరత్‌చంద్ర, బ్రహ్మంనాయుడులు మా త్రమే పరారీలో ఉండగా, వారిని కూడా అదుపులోకి తీసుకుని ఒకేసారి అరెస్టులు చూపాలన్నది ఆలోచన. క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లు వ్యవహారాలకు ముగింపు పలికేలా పోలీసు ఉన్నతాధి కారులు సత్వరం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

> ● స్వర్ణకారుడిగా ప్రస్థానం
> ● కోటేశ్వరుడిగా ఎదుగుదల
> ● చదువు లేకపోయినా మాటలతో బురిడీ
> ● వ్యాపారులు, రాజకీయ ప్రముఖులే లక్ష్యం
> ● పోలీసులపై చర్యలకు జాబితా సిద్ధం
> ● 50 మందిపై వేటుకు సిఫారసు

# కనుమరుగవుతున్న కొర్రమేను



- జాడే లేని బొమ్మిడాయిలు
- అంతరిస్తోన్న అరుదైన చేప జాతులు
- పునరుత్పత్తి చేయడంలో మత్స్యశాఖ విఫలం

**జలపుష్పాల ప్రియులకు కొర్రమేను అంటే చచ్చేంత ఇష్టం. కొర్రమేను పులుసు కోసం వారు అర్రులు చాస్తుంటారు. అలాంటి కొర్రమేను చేప క్రమేపీ కనుమరుగవుతోంది. వీటిని పలు చోట్ల ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చెరువుల్లో పెంచుతున్నారు. పెంచిన చేపకు, సహజసిద్ధంగా కాలువల్లో దొరికే చేపకు రుచిలో తేడా ఉంటుందని చెబుతారు. కాలువలు, చెరువులు ఎండిన సమయంలో బురదలో కొర్రమేను దొరుకుతుంది. పెంచిన చేపలు మహా నగరాల్లోని హోటళ్లలో మాత్రమే దర్శనమిస్తున్నాయి. ఈ సీజన్‌లో కోవూరు సమీపంలోని మలిదేవి, బుచ్చిరెడ్డిపాళెంలోని కనిగిరి రిజర్వాయర్, విడవలూరు, వావిళ్ల, అల్లూరు, అలగానిపాడులోని చెరువుల్లోనూ, ఇందుకూరుపేట పరిసర ప్రాంత చిన్నచిన్న కాలువల్లోనూ కొర్రమేను విస్తారంగా దొరికేది. కొర్రమేను చేప పులుసును తింటే ఉబ్బసం వ్యాధి నయమవుతుందని నమ్మకం ఉంది.**

**- కోవూరు**



అమ్మకానికి సిద్ధంగా పెంచిన కొర్రమేన్లు



విదేశాలకు రవాణాకు సిద్ధం చేస్తున్న బొమ్మిడాయిలు

కొర్రమేను చేప నలుపురంగులో ఉన్నా ఆకర్షణీయంగా కన్పిస్తోంది. చేపపై గోధుమరంగు చారలు కన్పిస్తాయి. బురదలో కూరుకుపోయినట్లుగా జీవిస్తుంటాయి. బురద అడుగు భాగంలో నివసిస్తున్నందు వల్ల చెరువు, కాలువ పూర్తిగా ఎండిన సమయంలోనే పట్టే వీలుంటుంది. ఏ ప్రాంతంలో కొర్రమేను లభిస్తుందో తెలిసిన జాలర్లు బురద తొలగించి కొర్రమేను చేతులతోనే పట్టేస్తారు.

**● జాడే లేని బొమ్మిడాయిలు**

గతంలో బొమ్మిడాయిల పులుసును మాంసాహార భోజన ప్రియులు లొట్టలేసుకొంటూ తినేవారు. జలాశయాల అడుగుభాగంలో బురదలో జీవించే బొమ్మిడాయి పూర్తిగా కనుమరుగవుతోంది. వేసవికాలంలో నీరు ఎండిన సమయంలో చిన్నచిన్న కాలువలు, వాగుల్లో బొమ్మిడాయి దొరికేవి. మాంసకృతులు ఎక్కువగా లభించే ఈ చేపను ఆహారంగా తీసుకొంటే పలు రోగాలు నయమవుతాయని భావించేవారు. ఆరోగ్యం కోసం బొమ్మిడాయిల పులుసును ఆరగించేవారు. బాలింతలకు బొమ్మిడాయిల పులుసును ప్రత్యేకంగా వండి వడ్డించేవారు. అలాంటి బొమ్మిడాయి నేడు అందుబాటులో లేకుండా పోయింది. కొన్ని నగరాల్లో, హోటళ్లల్లో మాత్రమే బొమ్మిడాయిల పేరుతో నకిలీ చేప పులుసు వడ్డిస్తున్నారు.



నోరూరించే బొమ్మిడాయిల పులుసు

**● అంతరిస్తోన్న అరుదైన మత్స్యసంపద**

గతంలో పల్లెల్లోని కాలువలు, చెరువులు, గుంతల్లో రకరకాలైన చేపలు జీవించేవి. కొర్రమేను, బొమ్మిడాయిలే కాకుండా మట్టగుడిసెలు, చిన్న చిన్న చేపలు (పక్కిలు), బేడిసెలు, చందమామబేడిసలు, చిరిమేని పక్కిలు వంటి రకాలు అంతరించిపోతున్నాయి. కాలువల్లోని పలు రకాల సంప్రదాయ చేప పిల్లల్ని క్యాట్ ఫిష్, జిలేబీల రకాలు చేపలు తినేస్తున్నాయి. కాలువల్లోకి విడుదలవుతున్న పంట పొలాల్లోని నీరు కలుషితమవుతున్నందువల్ల జీవరాశుల ఉనికి ప్రమాదకరంగా తయారైంది. పొలాల్లో వినియోగిస్తున్న క్రిమి సంహారక రసాయనాలు అరుదైన జాతి చేపలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. నీటి అడుగు భాగాన కూడా అల్యూమినియం హైడ్రాక్సైడ్, అమ్మోనియం, క్రిమిసంహారక రసాయనాల్లోని వ్యర్థాలు చేరడం వల్ల చేపల జీవనానికి ఆటంకం ఏర్పడుతోంది.



**● మత్స్యశాఖ నిర్లక్ష్యం**

మత్స్యశాఖ నిర్లక్ష్యం వల్ల అరుదైన జలపుష్పాలు అంతరించిపోతున్నాయి. జిల్లాలోనే దొరికే కొర్రమేను, బొమ్మిడాయి, మట్టగుడిసెలు, బేడిసలు వంటి రకాల్ని పునరుత్పత్తి చేయాల్సిన బాధ్యత మత్స్యశాఖపై ఉంది. కొన్ని చెరువుల్లో బొచ్చులు, గడ్డి చేప పిల్లల్ని నామమాత్రంగా ఆ శాఖ సిబ్బంది వదులుతున్నారు. అరుదైన చేపల జీవనానికి అనుకూలమైన పరిస్థితుల్ని కల్పించాల్సిందిగా, ఆ రకాల పిల్లల్ని చెరువుల్లో వదలాల్సిందిగా రైతులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. అరుదైన చేపలు అంతరించిపోకుండా కాపాడాల్సిన బాధ్యత మత్స్యశాఖాధికారులపై ఉంది.

### కొర్రమేను పెంపకం కష్టమే

కొర్రమేను పిల్లల్ని చెరువుల్లో, కాలువల్లో వదిలినప్పటికీ ఫలితం కన్పించడం లేదు. ఎన్నోసార్లు ప్రయత్నించాం. బతకడం లేదు. బురదలోనే సహజసిద్ధంగా మాత్రమే కొర్రమేను లభిస్తుంది. భువనేశ్వర్‌లోని మత్స్యశాఖ పరిశోధనాలయంలో కొర్రమేనుపై చాలా ప్రయోగాలు జరిగాయి. పెంపకం ద్వారా కొర్రమేనును ఉత్పత్తి చేయలేకపోతున్నాం. ఇటీవల కాలంలో ఇందుకూరుపేట పరిసర ప్రాంత గ్రామాల్లో కొర్రమేనును పెంచుతున్నారు. ఆశించినంత మేర ఆదాయం రాకపోవడంతో రైతులు శ్రద్ధ చూపడం లేదు. ఈ చేప బతికేందుకు అనుకూల వాతావరణం లభించడం లేదు. బురద లోపలి పొరల్లో మాత్రమే జీవిస్తుందు వల్ల సహజసిద్ధమైన మట్టిని తయారుచేయలేకపోతున్నాం. అందువల్లనే విఫలమయ్యాం.

**- జగ్గయ్య మత్స్యశాఖాధికారి, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం పడుగుపాడు.**

---

# వైసీపీ ప్రచార వ్యూహం

- రెండు నెలలపాటు నిర్వహణ
- నియోజకవర్గాల్లో సభలు, సమావేశాలు
- నెల్లూరులో జగన్ విజయ శంఖారావం
- వైఎస్ఆర్ కుటుంబం పేరుతో సభ్యత్వ నమోదు
- ఈనెల 15 నుంచి కార్యక్రమాలు

**నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేలా వైసీపీ 60 రోజుల ప్రచార ప్రణాళికను రూపొందించింది. ఈనెల 15 నుంచి మొదలయ్యే కార్యక్రమాలు గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తారు. ఎమ్మెల్యే, ఇన్‌చార్జి అధ్యక్షతన నియోజకవర్గ సభలు, సమావేశాలు నిర్వహించి జిల్లా కేంద్రమైన నెల్లూరులో జగన్ అధ్యక్షతన విజయ శంఖారావం నిర్వహిస్తారు. తాజాగా వైఎస్ఆర్ కుటుంబం పేరుతో పార్టీ సభ్యత్వ నమోదును చేపట్టనున్నారు. హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో సోమవారం వైసీపీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత కిషోర్, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి అధ్య క్షతన జరిగిన సమావేశానికి జిల్లాలోని వైసీపీ ఎమ్మె ల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు హాజరయ్యారు.

**● 60 రోజుల ప్రణాళిక**

2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా వైసీపీ అడుగులు వేస్తోంది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత కిషోర్(పీకే) బృందం జిల్లాలో సర్వే చేపట్టి నివేదికను అందించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో పార్టీ బలాలు, బలహీనతలన్నీ ఈ సర్వేలో ప్రాథమికంగా గుర్తించారు. పార్టీలో నూతన ఉత్సాహం తీసుకువచ్చేలా ఈనెల 15 నుంచి 60 రోజుల ప్రచార ప్రణాళికను పీకే రూపొం దించి అమలు చేసేందుకు సోమవారం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు నలుగురికి మాత్రమే ఈ సందర్భంగా ప్రశాంత కిషోర్, జగన్‌లు సుదీర్ఘంగా చర్చించి ప్రచార కార్యక్రమాలను రూపొందించారు. మూడు ముఖ్య అంశాలకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయించి వైఎస్ఆర్ పథకాలను గుర్తుకు తేవడం జగన్ ప్రకటించిన నవరత్నాలకు ప్రచారం కల్పించడం సీఎం చంద్రబాబు వైఫల్యాలను ఎత్తి చూపడం వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చి ఈ ప్రచారాలు సాగించాలన్నది ఆలోచన. నవరత్న సభలు నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించాలి. ఇందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే లేదా ఇన్‌చార్జి పూర్తి బాధ్యతలు తీసుకోవాలి. వైఎస్ఆర్ కుటుంబం పేరుతో గడప గడపకు వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టాలి. చివరగా జిల్లా కేంద్రమైన నెల్లూరులో విజయ శంఖారావం పేరుతో నిర్వహించే భారీ బహిరంగ సభకు జగన్ ప్రశాంత కిషోర్‌లు రానున్నారు. 60 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను మొదట ఈనెల 15 నుంచి 29 వరకు నియోజకవర్గ నవరత్న సమావేశాలు, సెప్టెంబరు 2 నుంచి 20 రోజులపాటు గడప గడపకు వైసీపీ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు చేస్తారు. సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 10లోగా జిల్లాల్లో జరిగే శంఖావరానికి జగన్ విచ్చేస్తారు. ప్రతి కార్యక్రమంలో ప్రశాంత కిషోర్ బృందం ఒకరికి చోటు కల్పించి పర్యవేక్షణ బాధ్యత పెట్టారు. ఇలా ఈ 60 రోజుల కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేసేలా కీలక నిర్ణయం తీసుకున్నా రు. జిల్లాలో ఈనెల 15 నుంచి వైసీపీ నేతలు పల్లెబాట పట్టనున్నారు.

# At present member nations of NATO?

## Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
1) England 2) India
3) South Africa 4) Australia

2. **105th Indian Science Congress 2018 to be held in**
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. **Find the wrong pair?**
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. **Name the largest economy in the European Union (EU)?**
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. **The United Nations declared 2017 as…..**
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. **Nobel Prizes are awarded every year in …..**
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. **Find the Indirect Tax?**
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. **National Democratic Alliance (NDA) was founded in**
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. **At present member nations of NATO?**
1) 27 2) 28 3) 29 4) None of these

11. **Who is associated with Bachpan Bachao Andolan?**
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. **Income Tax Day observed every year in India on…..**
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. **Who is Takehiko Nakao?**
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. **Rahul Chaudhari is associated with which sport?**
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. **Who among the following person is NOT associated with BRICS countries?**
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

## FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. **Match the following?**

| Company | Chairman |
|---|---|
| A. Amazon.com | (i) Mary Barra |
| B. General Motors | (ii) Jeff Bezos |
| C. IBM | (iii) Larry Ellison |
| D. Orcale Corporation | (iv) Mark Zuckerberg |
| E. Facebook | (v) Ginni Rometty |

| | A | B | C | D | E |
|---|---|---|---|---|---|
| 1) | (v) | (iv) | (iii) | (ii) | (i) |
| 2) | (i) | (ii) | (iii) | (iv) | (v) |
| 3) | (i) | (iii) | (v) | (ii) | (iv) |
| 4) | (ii) | (i) | (v) | (iii) | (iv) |

24. **Shikha Sharma is the MD & CEO of……**
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. **Which of these are payment banks in India?**
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. **What is the 'Malabar Exercise 2017'?**
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. **Find the correct statement?**
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. **Name the trophies/Cups which are associated with Tennis?**
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. **The current Central Vigilance Commissioner of India?**
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

### Answers

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 11) 4 | 18) 3 | 25) 4 | 32) 1 |
| | | 12) 2 | 19)4 | 26) 3 | 33) 4 |
| 1) 1 | 6) 4 | 13) 3 | 20) 1 | 27) 4 | 34) 1 |
| 2) 1 | 7) 2 | 14) 2 | 21) 4 | 28) 1 | 35) 2 |
| 3) 3 | 8) 4 | 15) 4 | 22) 3 | 29) 3 | 36) 4 |
| 4) 3 | 9) 1 | 16) 4 | 23) 4 | 30) 3 | 37) 4 |
| 5) 3 | 10) 3 | 17) 2 | 24) 2 | 31) 4 | 38) 2 |

## JOBS ఉద్యోగాలు

### పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 382
**పోస్టులు - ఖాళీలు:** ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
**కాంట్రాక్ట్ వ్యవధి:** రెండేళ్లు
**అర్హత:** 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
**వయసు:** 29 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** ఆగస్టు 3 నుంచి
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 16
**వెబ్‌సైట్:** www.powergridindia.com

### హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 42
**ట్రేడ్స్ వారీ ఖాళీలు:** ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
**అర్హత:** పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**స్టయిపెండ్:** రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
**ఎంపిక:** రాత పరీక్ష ద్వారా
**రాత పరీక్ష:** సెప్టెంబరు 10న
**దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ:** ఆగస్టు 19
**చిరునామా:** Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
**వెబ్‌సైట్:** www.hindustancopper.com

### బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 25
**అర్హత:** గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
**వయసు:** 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
**వేతనం:** నెలకు రూ.21,000
**ఎంపిక:** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
**పరీక్షల వివరాలు:** జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
**దరఖాస్తు ఫీజు:** 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
**దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 18
**చిరునామా:** Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
**వెబ్‌సైట్:** www.becil.com

# స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

## ఉష్ణం

**1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?**
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

**2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?**
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

**3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?**
ఎ) పెరుగుతుంది  బి) మారదు
సి) తగ్గుతుంది  డి) పైవేవీకావు

**4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?**
ఎ) ద్విలోహ పలక  బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్  డి) ఆల్‌నికో

**5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?**
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

**6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి**
ఎ) $1^0C < 1^0F$  బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \le 1\ ^0F$  డి) $1^0C \ge 1\ ^0F$

**7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్**
ఎ) $10^3$ బి) 4.186 సి) $4.2 \times 10^3$ డి) $4.186 \times 10^2$

**8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో**
ఎ) 55  బి) 57  సి) 59  డి) 63

**9. బాహ్య పీడనం పెరిగితే**
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి  డి) రెండూ తగ్గుతాయి

**10. విశిష్టోష్ణం---------- పై ఆధారపడుతుంది**
ఎ) పదార్థ ఉనికి  బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత  డి) పదార్థ ద్రవ్యరాశి

**11. $\alpha, \beta, \gamma$ మధ్య సంబంధం?**
ఎ) 2:3:1  బి) 1:2:3  సి) 2:1:3  డి) 3:2:1

**12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?**
ఎ) అల్ప ఉష్ణోగ్రత  బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం  డి) శోషణ సామర్థ్యం

**13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?**
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్చాఫ్ సూత్రం  సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

**14. అధమ ఉష్ణ శోషకాలు?**
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

**15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం**
ఎ) పైరోమీటర్  బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్  డి) రేడియో మైకోర మీటర్

**16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?**
ఎ) వహనం  బి) సంవహనం
సి) కణ పుంజం  డి) వికిరణం

## గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

**17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?**
ఎ) $0^0C$  బి) $-273^0C$  సి) $100^0C$  డి) $273^0C$

**18. మానవ శరీర ఉష్ణోగ్రత?**
ఎ) $37^\circ C$  బి) $98.4^\circ F$  సి) $36.9^\circ C$  డి) ఎ, బి

**19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?**
ఎ) $110^\circ C$  బి) $120^\circ C$  సి) $130^\circ C$  డి) $150^\circ C$

**20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?**
ఎ) B నుంచి A  బి) B నుంచి B
సి) A నుంచి B  డి) A నుంచి A

**21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?**
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

**22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?**
ఎ) తెల్ల పాస్ఫరస్  బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి  డి) బంకమన్ను

**13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?**
ఎ) అధిక బాష్పీభవనం  బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత  డి) సాంద్రీకరణం

**24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?**
ఎ) ఆల్టిమీటర్  బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్  డి) హిప్సా మీటర్

**25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా**
ఎ) సమానం  బి) అసమానం
సి) పోల్చలేం  డి) పైవేవీకావు

**26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?**
ఎ) స్విచ్  బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ  డి) ట్రయోడ్

**27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C**
ఎ) 1  బి) 0.94  సి) 0.03  డి) 0.52

**28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?**
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

**29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?**
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

**30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?**
ఎ) $du = dq + dw$  బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$  డి) $dw = dq + pdv$

**31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?**
ఎ) పాదరసం  బి) నీరు  సి) ఇనుము  డి) వజ్రం

**32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?**
ఎ) 0°C  బి) 32°C  సి) -40°C  డి) 40°F

**33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?**
ఎ) 0°C  బి) 273°C  సి) -273°C  డి) 546°C

**34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో**
ఎ) 11.2  బి) 22.4  సి) 5.2  డి) 18.6

**35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?**
ఎ) అవగాడ్రో సంఖ్య  బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

**36. టార్ అనేది దేని ప్రమాణం?**
ఎ) పీడనం  బి) ఘనపరిమాణం
సి) సాంద్రత  డి) ఉష్ణోగ్రత

**37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?**
ఎ) చార్లెస్ నియమం  బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం  డి) డాల్టన్ నియమం

**38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?**
ఎ) CO, NO  బి) $N_2O, CO_2$
సి) $N_2O$, CO  డి) $CO_3, CO_2$

**39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?**
ఎ) క్లోరిన్ ద్రవం  బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్  డి) సంపీడ్యత హీలియం

**40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది**
ఎ) చల్లగా మారుతుంది  బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు  డి) పైవేవీ కాదు

**41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు**
ఎ) ద్రవ్యరాశి  బి) ఘనపరిమాణం
సి) పీడనం  డి) ఉష్ణోగ్రత

**42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?**
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నొలి డి) క్లాసియస్

**43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?**
ఎ) సంపీడ్యత  బి) వ్యాపనం
సి) విసరణం  డి) అధిశోషణం

**44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?**
ఎ) ఆక్సిజన్  బి) మార్ష్  సి) హైడ్రోజన్  డి) క్లోరిన్

**45. $O_2, N_2, H_2, CO_2$ వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?**
ఎ) బారోమీటర్  బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్  డి) హైడ్రోమీటర్

**46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?**
ఎ) గాజు  బి) చెక్క  సి) రాగి  డి) కాగితం

**47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?**
ఎ) విద్యుత్ హీటర్  బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్  డి) ఎలక్ట్రిక్ బల్బ్

**48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే  బి) లిండే
సి) దేవార్  డి) కామర్ లింగ్ ఓన్స్


**49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే  బి) లిడే  సి) దేవార్  డి) కపిట్జా

**50. సీబెక్ ప్రభావానికి విపర్యం?**
ఎ) ఓమ్ నియమం  బి) కిర్చాఫ్ నియమం
సి) జౌల్ నియమం  డి) కూలోంబ్ నియమం

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) బి | 9) ఎ | 17) బి | 25) సి | 34) బి | 43) ఎ |
| 2) సి | 10) ఎ | 18) డి | 26) సి | 35) బి | 44) బి |
| 3) ఎ | 11) బి | 19) బి | 27) ఎ | 36) ఎ | 45) బి |
| 4) బి | 12) సి | 20) సి | 28) ఎ | 37) సి | 46) సి |
| 5) డి | 13) డి | 21) ఎ | 29) సి | 38) బి | 47) సి |
| 6) బి | 14) ఎ | 22) బి | 30) సి | 39) బి | 48) బి |
| 7) సి | 15) సి | 23) ఎ | 31) బి | 40) ఎ | 49) సి |
| 8) బి | 16) సి | 24) డి | 32) సి | 41) సి | 50) సి |
| | | | 33) సి | 42) సి | |

## అడ్మిషన్స్



### బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
**విభాగం:** రేడియోలాజికల్ ఫిజిక్స్
**సీట్లు:** 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
**అర్హత:** 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
**వయసు:** 26 ఏళ్లు మించరాదు
**స్టయిపెండ్:** నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
**ఎంపిక:** కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
**కామన్ ఎంట్రెన్స్ టెస్ట్:** సెప్టెంబరు 3
**ఇంటర్వ్యూ:** సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
**పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక:** New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
**అడ్మిషన్ ఫీజు:** రూ.3000  **దరఖాస్తు ఫీజు:** రూ.200
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 21
**వెబ్‌సైట్:** recruit.barc.gov.in

### క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
**అర్హత:** ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
**క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి:** 2018 డిసెంబరు 31 వరకు
**అభ్యర్థుల ఎంపిక:** షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**క్యాట్ 2017 జరుగు తేదీ:** నవంబరు 26న
**అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్:** అక్టోబరు 18 నుంచి
**దరఖాస్తు ఫీజు:** రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం:** ఆగస్టు 9 నుంచి
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 20
**వెబ్‌సైట్:** www.iimcat.ac.in

## JOBS ఉద్యోగాలు

### విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 35
**పోస్టులు - ఖాళీలు:** గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 5
**చిరునామా:** District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

### ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**జాయింట్ డైరెక్టర్**
**విభాగం:** ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
**అసిస్టెంట్ డైరెక్టర్**  **ఖాళీలు:** 2
**విభాగం:** మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
**ప్రాజెక్ట్ ఆఫీసర్**  **ఖాళీలు:** 5
**విభాగం:** మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
**దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 12
**వెబ్‌సైట్:** www.nird.org.in, www.ddugky.info

## రేపు తిరకాల రమణయ్య సంతాప సభ

**కొడవలూరు:** సీపీఎం సీనియర్ నాయకుడు తిరకాల రమణయ్య(80) సంతాప సభ ఈ నెల రెండో తేదిన మండలంలోని రామాపురం గ్రామంలో జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోనె దయాకర్ తెలిపారు. సోమవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. సభకు పార్టీ నాయకులు, సానుభూతిపరులు హాజరుకావాలని ఆయన కోరారు. రమణయ్య ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని పేర్కొన్నారు.

## ఆక్వా రైతుపై ఎస్పీకి ఫిర్యాదు

**ఇందుకూరుపేట :** తన వరి పొలం పక్కనే ఆక్వా పంటను సాగుచేస్తున్న రైతుపై ముదివర్తిపాళెం గ్రామానికి చెందిన బద్దెపూడి మొలకయ్య సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సునీల్‌రెడ్డి ఆక్వా పంట నుంచి రసాయనిక, కలుషిత వ్యర్థ పదార్థాల వల్ల తన వరి పదెళ్లుగా దెబ్బతింటుందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ సమస్యపై మత్స్యశాఖకు ఫిర్యాదు చేయడంతో ఆయన తనను బెదిరిస్తున్నారని ఎస్పీకి తెలిపారు.

## మహిళ వద్ద నగదు అపహరణ

**ఇందుకూరుపేట :** కూరగాయలమ్ముకొని జీవించే మహిళ వద్ద ముగ్గురు గుర్తు తెలీని వ్యక్తులు దోపిడీ చేసి నగదు అపహరించారు. ఈ సంఘటన మండలంలోని కొత్తూరులో సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఆ గ్రామానికి చెందిన శేషమ్మ కూరగాయల గంపలతో మార్కెట్‌కు వెళ్లేందుకు వేకువజామున రోడ్డు పక్కన ఆటో కోసం నిలబడి ఉంది. ముగ్గురు యువకులు వచ్చి రూ.500కు చిల్లర ఉందా అని ప్రశ్నించారు. ఆమె బొడ్డులో ఉన్న చేతి సంచిని లాక్కొని ఉడాయించారు. రూ.7వేలు పోయిందని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌చార్జి ఎస్ఐ మధుసూదన్‌రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కరాటేలో ఎక్స్‌లెన్స్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



కరాటే మాస్టర్‌తోపాటు విద్యార్థిని సన్మానిస్తున్న కరస్పాండెంట్

**బుచ్చిరెడ్డిపాళెం:** బుచ్చిరెడ్డిపాళెంలోని ఎక్స్‌లెన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ 5వ తరగతి విద్యార్థి అబ్దుల్‌ఖైయూమ్ కరాటేలో కటా ఈవెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచాడు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం పొందాడు. లిమ్కాబుక్ ఆఫ్ రికార్డుల్లో చోటును సాధించాడు. గిన్నీస్ బుక్ రికార్డు సాధనకు నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఏప్రిల్‌లో నిర్వహించిన ఈవెంట్‌లో తన ప్రతిభను చూపాడు. ఈ సందర్భంగా స్థానిక ఎక్స్‌లెన్స్ స్కూల్లో కరాటే మాస్టరు ఇబ్రహీంతోపాటు ప్రతిభ చాటిన విద్యార్థిని కరస్పాండెంట్ సన్మానించారు. విద్యార్థికి రూ. 1,116ను బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ అయూబ్‌ఖాన్, ప్రధానోపాధ్యాయురాలు షరీనాపర్వీన్, విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగికి సన్మానం

**కోవూరు:** పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సుదీర్ఘ కాలం సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన దేవసహాయంను సోమవారం తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాబ్రాంచ్ మేనేజర్ రవిసుందర్ మాట్లాడుతూ దేవసహాయం అందించిన సేవలు అమోఘమన్నారు. పట్టణంలోని అన్ని వర్గాల ఖాతాదారుల్నీ ఆయన ఆకట్టుకోవడం అభినందనీయమనీ చెప్పారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మాధవరావు, పద్మనాభం , నరేంద్ర మాట్లాడారు.

## నాణ్యమైన భోజనం పెట్టాలి

**కోవూరు:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంఈవో జగన్నాథశర్మ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం జరిగిన మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వారానికి మూడుసార్లు విద్యార్థులకు కోడిగుడ్డు వేయాలన్నారు. మెనూ ప్రకారం ఆహారపదార్థాలు అందించాలన్నారు. కోడిగుడ్డు ధర పెరిగినా కచ్చితంగా నిబంధనల్ని అమలు చేయాలని ఆదేశించారు.

# చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి పాదయాత్ర



పాదయాత్రలో రైతు సంఘం నాయకులు

**కోవూరు:** చక్కెర కర్మాగారాన్ని పునఃప్రారంభించాలని కోరుతూ రైతు సంఘం నాయకులు సోమవారం పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. బజారుకూడలి నుంచి తహసీల్దారు కార్యాలయం వరకూ కరపత్రాల్ని పంపిణీ చేశారు. ఈ సీజన్‌లోనైనా చక్కెర కర్మాగారంలో గానుగ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండుచేశారు. అనంతరం తహసీల్దారు రామలింగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు గండవరపు శేషయ్య, బాబు, బట్టా పెద్దబ్బయ్య, జి.బుజ్జయ్య, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

### పోతిరెడ్డిపాళెంలో మౌలిక వసతులు కల్పించాలని వినతి

పోతిరెడ్డిపాళెం మజరా గిరిజన తిప్ప కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తహసీల్దారు రామలింగేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కరకంబాక రామయ్య, మస్తానమ్మ, బట్టా పెద్దబ్బయ్య పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**బుచ్చిరెడ్డిపాళెం:** బుచ్చిరెడ్డిపాళెంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని బీజేపీ నాయకులు సోమవారం ఎంపీడీవో సుజాతకు వినతిపత్రం అందజేశారు. 4, 10, 11 వార్డుల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని, మిగిలిన చోట్ల తాగునీటి సరఫరా అంతంత మాత్రంగా ఉందని వారు ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో పలు చోట్ల వీధిలైట్లు వెలగడంలేదని బిజేపి నాయకులు తెలిపారు. తాగునీటి బోర్లు పని చేయనందున నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ఎల్ఈడీ బల్బులు వచ్చేదాకా తామేమీచేయలేమని అధికారులు సమాధానమిచ్చారు. ఇలా అధికారులు చెప్పడం బాగోలేదని నాయకులు వాపోయారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాసా శ్రీనివాసులు, రామిశెట్టి మోహన్‌ప్రసాద్, యానాదయ్య, శేషసాయి, తిరుమలేష్ పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలు లలితాదేవికి సన్మానం

**కొడవలూరు:** మండలంలోని నార్సరాజుపాళెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లలితాదేవిని సోమవారం ఎంఈవో వసంతకుమారి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఆమె ఉద్యోగ విరమణ ఈసందర్భంగా ఈ కార్యక్రమం ఆ పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా లలితాదేవి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోనూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందన్నారు. పాఠశాలలను బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు మురళీ, మధుసూదన్‌రావు, లక్ష్మీభవానీ, జె భాస్కర్, వెంకటేశ్వర్లు, ఏఎస్సీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలు విడిపించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆటో కార్మికులు

**బుచ్చిరెడ్డిపాళెం:** బుచ్చిరెడ్డిపాళెంలో కొన్ని రోజులుగా ఎస్పీ స్పెషల్ పార్టీ పోలీసులతోపాటు స్థానిక పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న కేసులో స్వాధీనం చేసుకున్న ఆటోలను విడిపించాలని బీజేపీ నాయకులతో కలిసి ఆటో కార్మికులు స్థానిక తహసీల్దార్ సీహెచ్ రవీంద్రబాబుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అపరాధ రుసుము వసూలు ఆటోలను విడిపిస్తే తమకు ఇబ్బంది ఉండదని కార్మికులు తెలిపారు. వాహనాల కేసు కోర్టుకెళ్తే అవి వచ్చేందుకు నెలలు గడిచే అవకాశం ఉంటుందనీ, జీవనోపాధి దెబ్బతింటుందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూగా శ్రీనివాసులు, షేక్ షబ్బీర్,బషీర్,సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

**నాయుడుపేట :** నాయుడుపేట పురపాలక చట్టం 1965 సెక్షన్ 91-ఏ ప్రకారం ఇంటి పన్నుల నిర్ణయాలలో రూ.19,59,499 తప్పుగా నమోదైందని.. ఆ నగదును సర్దుబాటు చేయనున్నట్లు చైర్‌పర్సన్ షైలారి శోభారాణి అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం కమిషనర్ ఆవినేనిప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

# ఆస్తి పన్నుల్లో రూ.19.60 లక్షల సర్దుబాటు

### రూ.1.1 కోట్ల విలువైన స్థలానికి అభ్యంతరం

నాయుడుపేట నగర పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 64-1బీ ఎల్ఏసాగరంలోని 15 సెంట్ల భూమిలో కంప్యూటర్ సెంటర్ పెట్టుకునేందుకు నెలవల రాజేష్ తండ్రి సుబ్రహ్మణ్యం తహసీల్దార్ కార్యాలయంలో అనుమతులు కోరినట్లు ఆ మేర నగర పంచాయతీ ఆ స్థలానికి అలియనేషన్ ఆమోదానికి కౌన్సిల్‌లో ప్రతిపాదించగా అధికార పక్షమైన వైస్‌చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్ షైలారి నాగభూషణం, ఫ్లోర్‌లీడర్ షేక్‌రఫీ తదితర కౌన్సిలర్లు అందరూ తీవ్ర అభ్యంతరం తెలిపారు. దాదాపు రూ.1.1 కోట్ల విలువ చేసే విలువైన స్థలం అలియనేషన్‌కు అందజేసేందుకు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

● ఇంటర్వ్యూ



## అన్ని పంచాయతీలూ సమానమే

**కోవి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో**

**? చెత్త రహిత పంచాయతీల నిర్మాణంలో నిధులు అన్నీ పంచాయతీలకు విడుదల కాలేదనే అసంతృప్తి ఉంది...**

! : మొత్తం 20 పంచాయతీలలో 12 పంచాయతీలకు నిధులు మంజూరయ్యాయి. మరో 8 పంచాయతీలకు స్థలాలు ఎంపిక చేసి నిర్ధారించ గలిగితే వెంటనే నిధులు విడుదలవుతాయి.

**? ఉద్యమంగా సాగిన మరుగుదొడ్ల నిర్మాణం పట్ల ఇటీవల మౌనం వహించారు...**

! : మొత్తం 7,200 గానూ 6,655 మరుగుదొడ్లు పూర్తయ్యాయి. మిగిలిన 545 తలుపుల గొళ్లాలు, పూతలు, కనెక్షన్లు వంటి ముగింపు పనుల్లో ఉన్నాయి. మూడు, నాలుగు రోజుల్లో పూర్తవడం, వంద శాతం ప్రకటించడం జరుగుతుంది.

**? వివిధ కార్పొరేషన్ల అందించే రుణాలు మాటేమిటి...**

! : మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు నెలాఖరు వరకు గడువుంది. పూర్తి కాగానే బ్యాంకర్లు, వివిధ సభ్యులచే కమిటీలు ఏర్పరచి, వెంటనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతాం.

**? పారిశుధ్య పనులు జరగక పల్లెలు కంపుకొడుతున్నాయి. అందులోనూ వచ్చేది వర్షాకాలం రోగాలు.. దోమలు.. ప్రజలు భయపడుతున్నారు...**

! : ఇప్పటికే గ్రామ స్థాయిలో పంచాయతీ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశాం. జంగంవాని దొరువు లాంటి అనేక గ్రామాలలో పనులు వేగవంతంగా మొదలయ్యాయి.

- ఇందుకూరుపేట

## రుణాలు సకాలంలో చెల్లించాలి

సీతారామపురం: పొదుపు మహిళలు రుణాలను సకాలంలో చెల్లించాలని పంజాబ్ నేషనల్ బ్యాంకు సీనియర్ మేనేజర్ రమణ, ఫీల్డ్ అధికారి అమర్‌నాథ్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పొదుపు గ్రూపుల మొండి బకాయిలను సమీక్షించారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు పరిధిలో 64 గ్రూపులు ఓడీలుగా ఉన్నాయని, వాటిలో 24 గ్రూపుల నుంచి, కొంతమేర వసూలు కాగా, మిగిలిన 40 గ్రూపులు ఓడీగా మిగిలాయన్నారు. ఆ గ్రూపుల సభ్యులు ఈనెలాఖరులోపు రుణాలు చెల్లించాలన్నారు. ప్రతినెలా 16వ తేదీ రికవరీ డేగా ప్రకటిస్తే బ్యాంకుల సహకారం ఉంటుందన్నారు.

## వీఆర్వోల సస్పెన్షన్

**దుత్తలూరు:** పసుపు సాగుచేసినట్లు నకిలీ ధ్రువీకరణపత్రాలు మంజూరు చేశారన్న ఆరోపణలపై దుత్తలూరు వీఆర్వో మనోహర్, కొత్తపేట వీఆర్వో సుధాకర్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ముత్యాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తపేటలో 21 మంది రైతులు పసుపు పండించకున్నా ధ్రువీకరణపత్రాలు మంజూరు చేసినట్లు జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి విచారణలో నిర్ధారించారు.

## బీఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం

**ఉదయగిరి:** ఉదయగిరి ప్రాంతంలో సోమవారం బీఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఎస్ఎన్ఎల్ సేవలు లేకపోవడంతో సెల్‌ఫోన్లు పనిచేయలేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు నిలిచిపోవడంతో ధ్రువీకరణపత్రాల కోసం కార్యాలయాలకు వచ్చిన ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

# పరిహారమా.. పరిహాసమా?

● నెలల తరబడి రైతుల ఎదురుచూపు

**వింజమూరు:** ప్రకృతి వైపరీత్యాలతో పంట కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అందించే పరిహారం, నెలలు గడుస్తున్నా అందకపోవడంతో పరిహాసంగా మారింది. 2016 నవంబర్‌లో సంభవించిన తుపాను కారణంగా మండలంలో 3, 592 మంది రైతులకు చెందిన 9,638 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. 2016 రబీ సీజన్‌లో మినుము, పెసర సాగు చేసిన రైతులు అకాల వర్షానికి 348 మంది నష్టపోగా సుమారు రూ.48 లక్షలు నష్టాన్ని చవిచూశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి 189.43 హెక్టార్లలోని వరి, రాగి, పత్తి, నువ్వు, మొక్కజొన్న పంటలు ధ్వంసం కాగా, 287 మంది రైతులు నష్టపోయారు.



వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)


అరటి, బొప్పాయి, మామిమి, నిమ్మ రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు.



తుపానుకు నేలమట్టమైన మొక్కజొన్న(ఫైల్)

వీరందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.2.780 కోట్లు రావాల్సి ఉండగా, ఇప్పటిదాకా ఒక్క రూపాయి కూడా అందలేదు.

### పరిహారం వస్తుందో రాదో..



వడగండ్ల వర్షానికి బొప్పాయి, నిమ్మ, మామిడి పంటలు తీవ్రంగా నష్టపోయా. పరిహారం వస్తుం దా, రాదా అనేది సందేహంగా ఉంది.

-చినమాలకొండారెడ్డి


### పంట సాగుకు చేయూత



ప్రస్తుత పరిస్థితుల్లో పంట నష్టపరిహారం అందిస్తే, మళ్లీ పంట సాగుకు చేయూతగా ఉంటుంది. త్వరలో అందచేయాలని కోరుతున్నా.

-రమేష్, కాటేపల్లి

### నిధులు రాగానే జమచేస్తాం



ప్రభుత్వం పరిహారం మంజూరు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేస్తాం. త్వరలో నిధులు మంజూరు అవుతాయి

- సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారి

● ఇంటర్వ్యూ



## మండల కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక పాఠశాలలు

**ఈస్టర్‌రాణి, సీడీపీవో**

**?. ప్రాజెక్టు పరిధిలో ఎన్ని ప్రీస్కూల్స్ ఏర్పాటు చేశారు.**

!. ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలోని సీతారామపురం, వరికుంటపాడు, ఉదయగిరి, మర్రిపాడు మండల కేంద్రాల్లో ప్రీస్కూల్స్ ఏర్పాటు చేశాం.

**?. ప్రాజెక్టు పరిధిలో ఎన్ని కేంద్రాలున్నాయి.**

!. నాలుగు మండలాల్లో 240 అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి.

**?. సొంత భవనాల పరిస్థితి ఏంటి.**

!. 56 కేంద్రాలకు సొంత భవనాలున్నాయి. 114 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. మిగిలిన కేంద్రాలు దాతల సహకారంతో నడుస్తున్నాయి.

**?. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు మంజూరయ్యాయా.**

!. ప్రాజెక్టు పరిధిలో 15 భవనాలు నిర్మాణ దశలో వున్నాయి . 10 భవనాల పనులు ప్రారంభం కాలేదు.

- ఉదయగిరి

## కూలి చెల్లించండి

**ఉదయగిరి:** ఉపాధి హామీ కూలి చెల్లించాలని పలువురు కూలీలు సోమవారం ఇన్‌చార్జి ఏపీవో నరసింహారావుకు వినతిపత్రం అందచేశారు. నాలుగు నెలలుగా పనులు చేస్తున్నా కూలి అందడం లేదని పుల్లాయపల్లి, మాసాయిపేట గ్రామాలకు చెందిన పలువురు కూలీలుఆయన దృష్టికి తీసుకొచ్చారు.

## కాశినాయన సన్నిధిలో అన్నదానం

**వింజమూరు:** చంద్రపడియ సమీపంలోని అవధూత కాశినాయన అశ్రమంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వింజమూరు వాసులు ముక్కమల్ల శ్రీనివాసులురెడ్డి, అరుణ దంపతులు ఉభయకర్తలుగా అన్నదానం చేశారు.

## పోలేరమ్మ గ్రామోత్సవం

**వింజమూరు:** వింజమూరులోని ఎర్రబల్లిపాళెంలో వెలసిన పోలేరమ్మ ఆలయ వేడుకల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి కాయాకర్పూరం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

## చిన్నారులకు ఫిజియోథెరపీ

ఉదయగిరి: స్థానిక విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఫిజియోథెరపిస్టు చాముండేశ్వరి దివ్యాంగులైన చిన్నారులకు వైద్యసేవలందించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిసోర్సుపర్సన్లు వెంకటముని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగికి సన్మానం

**దుత్తలూరు:** దుత్తలూరు ఆంధ్రాబ్యాంకులో సబ్ మేనేజర్‌గా పని చేస్తున్న పైడి కోటయ్య సోమవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది ఘనంగా సన్మానించారు. రెండేళ్లుగా దుత్తలూరు శాఖలో పనిచేస్తున్న ఆయన అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రామాంజనేయులు, ఎస్ఐ వెంకటరాజేష్, నారపరెడ్డి, మధు, కందుల శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోటయ్య దంపతులనను సన్మానిస్తున్న బ్యాంకు సిబ్బంది

## రైతు సమస్యలు పరిష్కరించండి

**వింజమూరు:** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా మండలంలోని పలు సమస్యలను జడ్పీటీసీ సభ్యుడు పీవీ నారాయణరెడ్డి తహసీల్దారు మస్తానయ్య దృష్టికి తీసుకొచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు, శ్రీనివాసులునాయుడు, శ్రీనివాసులయాదవ్, బాదుల్లా తదితరులున్నారు.

**ఉదయగిరి:**స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దారు టి.వెంకటసునీల్, ఎంపీడీవో వీరాస్వామి, ఎంఈవో పి.మోహన్‌రావు, హౌసింగ్ ఏఈ కరీముల్లా, సీడీపీవో ఈస్టర్‌రాణి, ఈవోపీఆర్డీ కళాధర్ తదితరులు పాల్గొన్నారు. పసుపు కుంభకోణంలో బాధ్యులుగా చేస్తున్న మండలంలోని వీఆర్వోలను సస్పెండ్ చేయడంతో ఉదయగిరి వీఆర్వో లక్ష్మినారాయణ ఒక్కరు మాత్రమే హాజరయ్యారు. ఆర్ఐలు సురేంద్ర, శివప్రసాద్ పాల్గొన్నారు.



తహసీల్దారుకు సమస్యలు వివరిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు

# వర్గీకరణ కోసం ఉద్యమం తీవ్రతరం




దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**వింజమూరు:** ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు పందిటి అంబేద్కర్ తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట చేస్తున్న నిరసన దీక్ష సోమవారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎన్నోరకాలుగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే. మాదిగల సత్తా ఏంటో చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, వీరరాఘవులు, జార్జి, బాబు, నాగేష్, నరసింహులు, చినమాలకొండయ్య తదితరులున్నారు.

## రామిరెడ్డి సేవలు ఆదర్శనీయం

**సీతారామపురం:** విద్యాభివృద్ధి, సామాజిక సేవా రంగాల్లో రామిరెడ్డి కృషి ఆదర్శనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం అయ్యవారిపల్లి జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో సోషల్ ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందిన గాజులపల్లి రామిరెడ్డిని సన్మానించారు. జడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు గురవారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పాముల రమణయ్య, ఎంపీడీవో కిరణ్‌కుమార్, తహసీల్దారు కోటేశ్వరరావు, ఎంఈవోలు అల్లాబక్ష్, మోహన్‌రావు, మస్తాన్‌వలి పాల్గొన్నారు

## వీఆర్వోల సమావేశం

**వింజమూరు:** భూ రికార్డుల ప్యూరి ఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని తహసీల్దారు మస్తానయ్య ఆదేశించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణపత్రాలను జాప్యం లేకుండా జారీ చేయాలన్నారు. కార్యాలయానికి వచ్చేవారికి పూర్తి సమాచారం తెలియచేయాలన్నారు. పదే పదే కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు.

## నేటి నుంచి పారిశుధ్య కార్మికుల సమ్మె

**ఉదయగిరి రూరల్:** వేతనాలివ్వాలని కోరుతూ మంగళవారం నుంచి పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ కార్యదర్శి లక్ష్మినరసయ్య సోమవారం తెలిపారు. ఏడాదిగా వేతనాలు చెల్లించకపోవడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా, ఫలితం కనిపించక పోవడంతోనే సమ్మెకు సిద్ధమైనట్లు వివరించారు

## ఘనంగా గంగమ్మ ఉత్సవాలు



బొల్లావుల ఊరేగింపులో భక్తులు

**వరికుంటపాడు:** గంగమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా సోమవారం బొల్లావులు, అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. మంగళవారం బండ్లపొంగళ్ల కార్యక్రమంలో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## కారు బోల్తా

**సీతారామపురం:** రోడ్డు పక్కన నిలిపి వుంచిన కారు అదుపుతప్పి వాగులో బోల్తా పడింది. సీతారామపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఏడుకొండలు ఉదయగిరికి వెళుతుండగా ఆయన ప్రయాణిస్తున్న కారు రంగనాయుడుపల్లి సమీపంలోని బ్రిడ్జి వద్ద ఆగిపోయింది. మెకానిక్ దానికి మరమ్మతులు చేస్తుండగా అదుపు తప్పింది. ఈ సంఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

## దినఫలాలు

**అదృష్టసంఖ్యలు: 1, 9**



**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. అంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



**మిథునరాశి:(మే21-జూన్21):** వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



**కర్కాటకరాశి:(జూన్22-జూలై23):** పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



**సింహరాశి:(జూలై24-ఆగస్టు23):** బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



**కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23):** సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



**మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20):** వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# 7న వెంకయ్యకు ఆత్మీయ అభినందన సత్కారం



సమావేశంలో మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**నెల్లూరు (సాంస్కృతికం) :** నెల్లూరు ముద్దుబిడ్డ భారతదేశానికి 14వ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా ఎం. వెంకయ్యనాయుడుకు ఈ నెల 7వ తేదీ ఆత్మీయ అభినందన సత్కారం నిర్వహిస్తున్నట్లు అభినందన సత్కార కమిటీ చైర్మన్, వీపీఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరులోని ఓ ప్రైవేటు హోటల్‌లో సోమవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యున్నత స్థాయి పదవిని చేపట్టిన వెంకయ్యనాయుడి జీవిత విశేషాలను నేటితరం, భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా ఆత్మీయ సన్మానం చేస్తున్నామని ప్రజలు అందరూ తరలిరావాలని కోరారు. రత్నం విద్యాసంస్థల అధినేత కేవీ రత్నం మాట్లాడుతూ వెంకయ్యనాయుడు సాధించిన విజయాలు, ఆశయాలు భావితరానికి ఈ సభ ద్వారా తెలియజేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి జిల్లాలోని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తరలించి విజయవంతం చేయాలని కోరారు. ఆత్మీయ అభినందన సభ ఆహ్వాన కమిటీ సభ్యుడు తుంగా శివప్రభాతరెడ్డి మాట్లాడుతూ వెంకయ్యనాయుడు కుగ్రామంలో జన్మించి స్వయంకృషితో అంచలంచెలుగా రాజకీయాల్లో అత్యున్నత పదవులు పొందారని తెలిపారు. అలాంటి వ్యక్తిని తమ కమిటీ ఆత్మీయ సన్మానం చేయడం అందులో తాను పాల్గొనడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆగస్టు 7వ తేదీ వీఆర్‌సీ మైదానంలో జరిగే ఆత్మీయ అభినంద సభను రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నామన్నారు. వెంకయ్య నాయుడుకు జరిగే అభినందన జిల్లా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో నిర్వహించేందుకు ఆహ్వాన కమిటీ ఏర్పడిందన్నారు. ఈ కమిటీలో మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కె.వి.రత్నం, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు జోలేంద్రప్రసాద్, బి.మనోహర్‌రెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో మైథిలీ మనోహర్‌రెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్, వినోద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రద్దీ

● నేటినుంచి పెరిగిన మార్కెట్ విలువ అమలు



సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రజల సందడి

**నెల్లూరు (హరనాథపురం) :** జిల్లాలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు సోమవారం కిటకిటలాడాయి. భూములు, స్థలాల మార్కెట్ విలువ భారీగా పెరుగుతాయన్న వార్తల నేపథ్యంలో పలువురు అధిక సంఖ్యలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సందడి వాతావరణం నెలకొంది. దీంతో సబ్ రిజిస్ట్రార్లు వచ్చిన వారికి వచ్చినట్లు రిజిస్ట్రేషన్లు చేసి పంపారు.

**నేటి నుంచి పెరిగిన విలువ అమలు :** జిల్లాలో పెరిగిన భూములు, స్థలాల మార్కెట్ విలువలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. జిల్లాలో 4 నుంచి 100శాతం వరకు భూములు, స్థలాల మార్కెట్ విలువలు పెరిగాయి. సబ్ రిజిస్ట్రార్లు విలువలు పెంచుతూ ప్రతిపాదనలు తయారుచేసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్‌కు పంపడంతో ఆయన వాటికి ఆమోదం తెలిపారు. అధికారిక ఆమోదం లభించడంతో మంగళవారం నుంచి పెరిగిన విలువలు అమలులోకి వస్తాయి.

## నేటినుంచి ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్



జడ్పీ హాల్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో

**నెల్లూరు (క్యాంపస్) :** ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియ నేటి నుంచి (మంగళవారం) నగరంలోని నూతన జడ్పీ కార్యాలయంలో ప్రారంభం కానుంది. తొలిరోజు హెచ్ఎం గ్రేడ్-2 (ఎల్‌ఎఫ్‌ఎల్), పీఎస్ హెచ్‌ఎంలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ కౌన్సెలింగ్‌ను నూతన జడ్పీ కార్యాలయంలో రెండు హాళ్లలో చేపడుతున్నారు.

**సీసీ కెమెరాల మధ్య కౌన్సెలింగ్ :** కౌన్సెలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలన్న భావనతో సీసీ కెమెరాల మధ్య కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. కౌన్సెలింగ్ నిర్వహించే రెండు హాళ్ళ, జడ్పీ కార్యాలయం బయట ఆవరణాలలో మొత్తం 15 సీసీ కెమెరాలను అమర్చనున్నారు. ఈ కౌన్సెలింగ్‌ను కలెక్టర్, డీఈవో వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కౌన్సెలింగ్‌లో గందరగోళం జరగకుండా పీఈటీ, పోలీసుల సహకారం తీసుకుంటున్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన డీఈవో :** కౌన్సెలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను నూతన జడ్పీ కార్యాలయంలో సోమవారం డీఈవో మువ్వా రామలింగం పరిశీలించారు. ఏర్పాట్లు చేస్తున్న అధికారులతో చర్చించారు. పీఈటీలతో కూడిన డిసిప్లేన్ కమిటీతో సమావేశం ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని కోరారు. ఎప్పటి నుంచో ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్న కౌన్సెలింగ్ నేడు ఉదయం 8గంటల నుంచి ప్రారంభం కానుంది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెక్షన్లలో జడ్పీ కార్యాలయంలోని రెండు హాళ్లలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.

### రేపు ఉపాధి ఎంపికలు

**నెల్లూరు (క్యాంపస్) :** జిల్లా ఉపాధి కార్యాలయంలో రిలయన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కమిటీ బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.శ్రీరాములు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫుల్ టైం, పార్ట్‌టైం పోస్టుల కోసం ఎంపికలు జరుగుతాయన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఏఆర్‌డీఎం పోస్టులకు అర్హులని, ట్రైనీ పోస్టులకు ఇంటర్ ఉత్తీర్ణత అయిన వారు అర్హులన్నారు. 25ఏళ్లు పైబడిన వారు ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చన్నారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.1.80లక్షలు వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు 2వ తేదీ ఉదయం 10.30గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయానికి హాజరు కావాలన్నారు.

## వ్యవసాయశాఖ ఇన్‌చార్జి జేడీగా ఆనందకుమారి

● పశుసంవర్ధక శాఖ ఎఫ్ఏసీ జేడీగా ఠాగూర్

**నెల్లూరు (వ్యవసాయం) :** వ్యవసాయశాఖ ఇన్‌చార్జి జేడీగా ఆత్మ ప్రాజెక్టు పీడీ ఆనందకుమారికి బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. జేడీ హేమమహేశ్వరరావు ఉద్యోగ విరమణ చేయడంతో తాత్కాలిక బాధ్యతలను ఆమెకు అప్పగించారు. రెగ్యులర్ జేడీగా అనంతపురం డీడీఏ చంద్రనాయక్‌కు పదోన్నతి కల్పిస్తూ వ్యవసాయశాఖ జీవో విడుదల చేసింది. ఆయన మరో వారంలో బాధ్యతలు స్వీకరిస్తారు. పశుసంవర్ధక శాఖ జేడీగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన శ్రీధర్‌కుమార్ స్థానంలో ఒంగోలు జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ రవీంద్రనాథ్‌ఠాగూర్‌కు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఆ శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. కనుపూరు కాలువ సబ్‌డివిజన్ డీఈగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన సమీవుల్లా స్థానంలో రాపూరు ప్రత్యేక సబ్ డివిజన్ డీఈ కోటేశ్వరరావుకు జిల్లా జలవనరులశాఖ అధికారులు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### ఇన్‌చార్జి డీఎఫ్‌వోల నియామకం

**నెల్లూరు (వెంకటేశ్వరపురం) :** జిల్లా సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌వో చాణక్యరాజు పదవీ విరమణ చేయడంతో ప్రభుత్వం తాత్కాలికంగా రెండు విభాగాలకు ఇన్‌చార్జులను నియమించింది. టెరిటోరియల్‌కు ఒంగోలు సోషల్ ఫారెస్టు డీఎఫ్‌వోగా పని చేస్తున్న మహబూబ్‌బాషాను, జిల్లా సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌వోగా కావలి ఏసీఎఫ్‌గా పని చేస్తున్న ఆనంద్‌ను ఇన్‌చార్జులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

| | | |
|---|---|---|
| గ్రాము ధర | - | 2,738 |
| సవర (8 గ్రాములు) | - | 21,904 |
| వెండి కిలో ధర | - | 41,600 |
| వెండి గ్రాము ధర | - | 41.60 |

## చికెన్ ధరలు



వెన్‌కాబ్..

| | |
|---|---|
| బాయిలర్ రైతు ధర | 77 |
| లేయర్ | 75 |
| స్కిన్ చికెన్ | 127 |
| స్కిన్‌లెస్ చికెన్ | 150 |
| లేయర్ మాంసం | 125 |

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

| | |
|---|---|
| బాయిలర్ లైవ్ | 85 |
| లేయర్ లైవ్ | 75 |
| స్కిన్ చికెన్ | 142 |
| స్కిన్‌లెస్ | 166 |
| లేయర్ | 128 |

## నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.1,200 నుంచి రూ. 2,200 వరకు

పండ్లు: రూ.800 నుంచి రూ.1,200 వరకు

## జలాశయాల్లో నీటిమట్టాలు

**సోమశిల**

| | |
|---|---|
| పూర్తి సామర్థ్యం: | 78 టీఎంసీలు |
| ప్రస్తుత నీటినిల్వ: | 7.174 టీఎంసీలు |
| ఇన్‌ఫ్లో : | ------------ |
| అవుట్‌ఫ్లో : | 200 క్యూసెక్కులు |
| ఆవిరి : | 64 క్యూసెక్కులు |

**సంగం ఆనకట్ట**

| | |
|---|---|
| నీటిమట్టం : | ------------- |
| కనిగిరికాలువ : | ------------- |
| ఎడమ కాలువ : | ------------- |
| కనుపూరు కాలువ: | ------------- |
| బీపీఆర్ కాలువ : | ------------- |
| నెల్లూరుచెరువుకాలువ : | ------------ |

ప్రకటనల కోసం : 9985411013 దినపత్రిక కోసం : 9985411424




## నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.

నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!

## ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయక పోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

## మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.


## చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను

అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?




# చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

# అద్భుతం చేశాయ్!


కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మెసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

## పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

| | | | |
|---|---|---|---|
| 1. మంచు | | | W |
| 2. తక్కువ | | | W |
| 3. విల్లు | | | W |
| 4. ఆవు | | | W |
| 5. వరుస | | | W |

## బొమ్మ గీయండి




## జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ..........
2. జబులు ▸ ..........
3. వుకొలు ▸ ..........


## జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ..........
2. CERA ▸ ..........
3. DWIN ▸ ..........

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

## చుక్కలు కలపండి



## దారి కనుక్కోండి



## జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new



విక్రయానికి సిద్ధంగా గణపయ్యలు





తుది మెరుగులు దిద్దుతున్న కళాకారులు







# కాలుష్య రహిత వినాయకులు

- చవితికి సిద్ధమవుతున్న గణపతులు
- కళాకారుల చేతిలో తుదిరూపు

కులమతాలకు అతీతంగా చిన్నాపెద్దా అందరూ కూడా సంబరంగా జరుపుకునే పండుగ వినాయక చవితి. ఈ పండుగ ఈ ఏడాది ఆగస్టు 25న రానున్నది. ఈసారి మరింత ఉత్సాహంగా జరుపుకోవాలని యువకులు ఉత్సాహపడుతున్నారు. అందుకు నేనూ.. సిద్ధమే.. అంటూ బొజ్జ గణపయ్యలు రెడీ అవుతున్నారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్ ప్యారీస్‌తో కాకుండా కొం చెం భిన్నంగా ఈ సారి విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇరవై ఐదుశాతం ప్లాస్టిక్ ప్యారీస్‌తో 75శాతం చాక్‌పౌడర్‌ను కలిపి తయారు చేస్తున్నారు. కలర్స్‌కూడా వాటర్‌బేస్ కలర్స్‌ను వాడుతున్నారు. వీటిని నీటిలో వేయగానే త్వరగా కరిగిపోతాయి. వీటి వల్ల నీరు కలుషితం కాదు. ఈ విగ్రహాల ధర నాలుగువేల నుంచి రూ.35 వేల వరకు ఉన్నాయి.

- ఫొటోలు : గురుప్రసాద్

## జిల్లాలో కొత్తగా 44,056 మంది ఓటర్ల నమోదు

**నెల్లూరు(కలెక్టరేట్):** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించిన కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం ద్వారా జూలై30వ తేదీ వరకు కొత్త ఓటర్ల చేర్పులు, సవరణలు, తొలగింపులు నమోదయ్యాయి.. 44,056 మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. 10,312 మంది ఓటర్లను తొలగించారు. 7,844 ఓటర్ల సవరణలు జరిగాయి.



1,600 మంది ఓటర్ల బదిలీలు జరిగాయి. 18 నుంచి 21 సంవత్సరాల కొత్త ఓటర్లతో పాటుగా ఇప్పటి వరకు ఓటర్లుగా నమోదు కాని వారు కూడా ఓటర్లుగా నమోదయ్యారు. జూలై 1 నుంచి 31వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కింద జిల్లాలో ఓటర్ల నమోదు చేపట్టారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి యువతను ఓటరుగా నమోదు చేయించారు. జూలై 9, 23 తేదీలలో బూత్ స్థాయిలో నమోదు నిర్వహించారు. బీఎల్‌వోలు ఇంటింటి సర్వే సమయంలో మరణించిన, గ్రామంలో లేని ఓటర్లను గుర్తించి జాబితా నుంచి తొలగించారు. విద్యా సంస్థలలో ప్రత్యేక ప్రచారం కూడా నిర్వహించారు. 2017 జనవరి 16 వరకు జిల్లాలో 20,08,600 ఓటర్లు ఉన్నారు. జూలై 31 వరకు కొత్త ఓటర్ల వివరాలు వస్తే కొత్త ఓటర్ల, తొలగించిన ఓటర్ల వివరాలు పూర్తిగా తెలుస్తాయి. మంగళవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో ఓటర్ల వివరాలు తెలియనున్నాయి.

## కోదండరాముడి సేవలో వేమిరెడ్డి

**నెల్లూరు (సాంస్కృతికం) :** నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని అన్నపూర్ణా సమేత కాశీవిశ్వనాథ స్వామి ఆలయం, శ్రీకోదండరామస్వామి ఆలయాల్ని వీపీఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం సందర్శించారు. అర్చకులు పూర్ణకుంభంతో వేమిరెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, ఆలయ చైర్మన్ కొలపర్తి రమేష్‌కుమార్, ఈవో జానకమ్మ, ధర్మకర్తలు యర్రసాయి, యర్రవిజయ్, మల్లికార్జున, సుందరమ్మ, కిషోర్ పాల్గొన్నారు.



వేమిరెడ్డికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

## స్వర్ణ గరుడుడిపై లక్ష్మీనరసింహుడు

- వైభవంగా శాంతిహోమం



గరుడ వాహనంపై నృసింహుడు

**రాపూరు:** పెంచలకోన క్షేత్రంలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రం (స్వాతి) సందర్భరంగా సోమవారం శ్రీవారు బంగారు గరుడ వాహనంపై కొలువుదీరి తిరువీధుల్లో ఊరేగారు. ఉదయం మూలవిరాట్‌కు ప్రత్యేక చందనాలాంకారసేవ చేసి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులను తిరుచ్చిపై ఉంచి గిరి ప్రదక్షణ నిర్వహించి పూజలు చేశారు. అలాగే శ్రీవారి అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండాల్లో శాంతిహోమం నిర్వహించారు. రాత్రి స్వామి వారిని బంగారు గరుడ వాహనంపై ఉంచి శోభాయమానంగా అలకరించి క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఇష్ట వాహనంపై కొలువుదీరిన స్వామివారిని దర్శించుకుని గోవింద, పెంచలనామ స్మరణలు చేశారు.

## బాబోయ్.. మునిగిపోతామా!!

- తారకేశ్వరా ముంచేస్తావా.. కథనంపై ప్రజల్లో ఆందోళన, చర్చ

**సూళ్లూరుపేట :** సూళ్లూరుపేటకు జల గండంలా నిర్మించనున్న తారకేశ్వర టెక్స్‌టైల్ పార్కుపై 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక సోమవారం ప్రచురించిన 'తారకేశ్వరా.. ముంచేస్తావా' కథనం సంచలనం రేకెత్తించింది. పాముల కాలువ ఒడ్డున నిర్మాణ స్థలాన్ని 6 అడుగులు ఎత్తుచేసి ప్రహరీ సైతం నిర్మిస్తుండటంతో ఈ టెక్స్‌టైల్స్ పార్కు పూర్తి అయితే పేట ప్రాంతం ముంపునకు గురయ్యే ప్రమాదం తప్పదంటూ ప్రజలు ఆందోళన పడుతున్నారు. ఈ టెక్స్‌టైల్ పార్కు వల్ల కలిగే అనర్థాలు ఆంధ్రజ్యోతి ప్రచురించడంతో పలువురు అభినందించారు. ఈ కథనం ప్రజల్లో చైతన్యం కలిగించింది. పలువురు ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అవసరమైతే ఉద్యమానికి సైతం సిద్ధమవుతామంటుండటం విశేషం.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



వరదాపురం వద్ద రోడ్డు పక్కనే నిలిపిన కారు

## ఆ కారు ఎవరిదో?

నాలుగు రోజులుగా రోడ్డు పక్కనే..!

ఆ కారు ఎవరిదో....అందులో ఏ ముందో ఏమో....నాలుగు రోజులుగా రోడ్డు పక్కనే పార్క్‌చేసి ఉంది. కారు టైర్ పంక్చర్ కావడంతో చక్రం ఊడదీసినట్టున్నారు. ఏపీ-09 ఏఏ 0012 నెంబరు కలిగిన ఫోర్ట్ ఐకాన్ కంపెనీకి చెందిన ఎరుపు రంగు కారును నాలుగు రోజుల కిందట పొదలకూరు మండలం వరదాపురం సాయినాథ్ హైస్కూల్ హాస్టల్ ఎదురుగా రోడ్డు పక్కనే పార్క్ చేశారు. కారు ముందు టైర్ పంక్చర్ కావడంతో ఓ వ్యక్తి దాన్ని ఊడదీసుకొని సమీపంలోని దుకాణం వద్దకు వెళ్లాడు. అక్కడ మెకానిక్ ఈ సమయంలో పంక్చర్ వేయనని చెప్పడంతో రెండు కిలోమీటర్ల దూరంలోని తాటిపర్తికి వెళ్లాడు. ఆ సమయంలో పోలీసు వాహనం సైరన్ వినబడటంతో ఆ వ్యక్తి పరారయ్యాడన్నది స్థానికుల కథనం. దీన్ని బట్టి ఆ కారులో ఏముందో ఏమోనని వారు చర్చించుకుంటున్నారు. కారుకు కూలింగ్ గ్లాసులు అమర్చడంతో లోపల ఏముందో స్పష్టంగా కనిపించడం లేదు. ముందు వైపు నున్న గ్లాసు నుంచి చూస్తే వెనుక వైపు సీటు ముందుకు వాల్చినట్లు, దానిపై ఏదో గుడ్డ కప్పినట్లుగా ఉందని వారంటున్నారు. కారులో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్నారా? అన్న అనుమానం కలుగుతోందని, ఏది ఏమైనా పోలీసులు విచారించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- పొదలకూరు

## రేపటి నుంచి గ్రామసభలు

**చేజర్ల:** మండలంలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్, ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకం కింద బుధవారం నుంచి 9వ తేదీ వరకు గ్రామాల్లో అధికారులు మూడు బృందాలుగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. 2వ తేదీ కోటితీర్థం, టీకె.పాడు, ఆదురుపల్లి, చిత్తలూరు, గొల్లపల్లి, వావిలేరు, 3న యనమదల, నాగలవెళ్లటూరు, చేజర్ల, బోడిపాడు, ఎన్.వి.కండ్రిగ, ఏటూరు, 5న పాడేరు, నెర్నూరు, ఓబులాయపల్లి, కాకివాయి, 8న తిమ్మాయపాళెం, పెరుమళ్ళపాడు, మడపల్లి, పెళ్ళేరు, మామిడూరు, 9న పాతపాడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఇంటర్వ్యూ



## అన్న అమృతహస్తం పక్కాగా అమలు

రత్నమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్

**?. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుకు తీసుకుంటున్న చర్యలు**

!. రోజూ కేంద్రాల పనితీరును పరిశీలిస్తున్నాం. సమయపాలన పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆయాలు, కార్యకర్తలు సక్రమంగా విధులు నిర్వహించేలా సూచిస్తున్నాం.

**?. అన్న అమృతహస్తం అమలు తీరు ఎలా ఉంది, మెనూ పాటిస్తున్నారా?**

!. అమృతహస్తం పథకం కింద ప్రతి రోజు అన్నం, కూరగాయల సాంబారు, 200మిలీ పాలు, ఒక ఉడకబెట్టిన కోడిగుడ్డు అందిస్తున్నాం. కేంద్రాలకు రాలేనివారికి ఇంటికి తీసుకెళ్లి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

**?. అన్ని కేంద్రాలకు పక్కా భవనాలున్నాయా**

!. కొన్ని గ్రామాల్లో భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. పక్కా భవనాలు లేని కేంద్రాలను గుర్తించి నివేదికలు పంపించాం.

- అనంతసాగరం

## ఆర్టీసీ సర్వీసుల రద్దుతో..
# ప్రయాణం దుర్భరం

**అనంతసాగరం:** ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం. ప్రయాణికులు కోరిన విధంగా బస్సులను ఏర్పాటు చేస్తాం అంటూ ఉపన్యాసాలు చేసే ఆర్టీసీ అధికారులు వివిధ కారణాలు చూపుతూ నడుపుతున్న ఆర్టీసీ సర్వీసులను అర్ధాంతరంగా నిలిపివేయడంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నష్టం వస్తోందంటూ అనంతసాగరం, సోమశిల గ్రామాల మీదుగా వెళ్లే ఆర్టీసీ సర్వీసులను ఇటీవల నిలిపివేశారు. తెల్లవారు జామున 5:30 గంటలకు నెల్లూరు 1 డిపో నుంచి సోమశిలకు, అక్కడి నుంచి నెల్లూరుకు ఎక్స్‌ప్రెస్ సర్వీసు ఉండేది. నెల్లూరులో వైద్యం, ఇతర పనుల మీద వెళ్లే గ్రామస్థులకు ఈ సర్వీసు ఎంతో సౌలభ్యంగా వుండేది. 3నెలల క్రితం ఈ సర్వీసును రద్దుచేశారు. దీంతో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు నెల్లూరుకు వెళ్లేందుకు బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 10గంటల సమయంలో ఎక్స్‌ప్రెస్ సర్వీసు బదులు ఆర్డినరీ బస్సునైనా నడపాలని ప్రయాణికులు కోరినా అధికారులు స్పందించలేదు. అనంతసాగరం నుంచి చెన్నైకి వెళ్లే ఆత్మకూరు డిపోకు చెందిన నాలుగు ఎక్స్‌ప్రెస్ బస్సులను కూడా ఒకటిన్నర నెల నుంచి నిలిపివేశారు. ఈ సర్వీసులు అనంతసాగరం, చుట్టుపక్కల గ్రామాలవారు చెన్నై వెళ్లేందుకు అనుకూలంగా ఉండేవి. ఉదయం 7గంటలకు, మధ్యాహ్నం 12గంటలకు, సాయంత్రం 6గంటలకు, రాత్రి 7.30 గంటలకు అనంతసాగరం నుంచి ఆత్మకూరు, నెల్లూరు మీదుగా చెన్నైకు నడుపుతున్న ఈ సర్వీసులు రద్దు కావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అనంతసాగరం నుంచి నేరుగా నెల్లూరు వెళ్లేందుకు ఉదయం వేళల్లో ఆర్టీసీ సర్వీసులు లేకపోవడంతో ఆటోల్లో ఆత్మకూరుకు వెళ్లి అక్కడి నుంచి నెల్లూరుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ సర్వీసుల రద్దుపై ఇటీవల పర్యటనకు వచ్చిన రీజనల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేసినా, ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు దృష్టిసారించి రద్దుచేసిన సర్వీసులు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



చెన్నై సర్వీసును కొనసాగించాలని ఆర్ఎంకు ఫిర్యాదు చేస్తున్న ప్రజలు(ఫైల్)

### ఎక్స్‌ప్రెస్ రద్దుతో ఇబ్బందులు



సోమశిల ఎక్స్‌ప్రెస్ సర్వీసు తెల్లవారు జామున నెల్లూరు వెళ్లేందుకు ఎంతో అనుకూలంగా ఉండేది. అర్ధాంతరంగా సర్వీసును రద్దు చేయడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

- రెహమాన్, సోమశిల


### సర్వీసు పునరుద్ధరించాలి



తెల్లవారుజామున నెల్లూరు వెళ్లేందుకు ఆర్టీసీ సర్వీసు నడిపేలా చర్యలు తీసుకోవాలి. రద్దుతో నెల్లూరు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ఆందోళన చేసినా ఫలితం లేదు.

- ఏడుకొండలు, సోమశిల

### చెన్నైకి వెళ్లాలంటే కష్టమే



అనంతసాగరం నుంచి చెన్నైకి నడుపుతున్న నాలుగు సర్వీసులను రద్దు చేశారు. దీంతో చెన్నైకు వెళ్లాలంటే కష్టతరంగా ఉంది. చెన్నై సర్వీసును నడిపేవిధంగా చర్యలు తీసుకోవాలి.

- మస్తానయ్య, అనంతసాగరం

# పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**ఆత్మకూరు:** అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతసాగరం నుంచి విచ్చేసిన పలువురు మహిళలు సీపీఎం నేతలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీసభ్యుడు గంటా లక్ష్మీపతి, ఎం.వల్లయ్య మాట్లాడుతూ అనంతసాగరం మండలంలోని 911, 912 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూముల్లో పేదలందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఇంటిస్థలాలు మంజూరు చేయాలని అనంతసాగరం తహసీల్దారును పలుమార్లు కోరినా ప్రయోజనం లేకపోయిందన్నారు. దాంతో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ఈ మేరకు ఆర్డీవో బాపిరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ షేక్ సందాని, పట్టణ సీపీఎం కార్యదర్శి ఆత్మకూరు నాగయ్య, అనంతసాగరం సీపీఎం నేతలు జి.సుబ్బరాయుడు, షేక్ అన్వర్, ఖదీర్, కాలేషా, ఫకూర్‌సా, మహిళలు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు

## ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి

**ఏఎస్‌పేట:** ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకుని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎంపీడీవో రమణయ్య తెలిపారు. మరుగుదొడ్డి నిర్మించుకునే వారికి ప్రభుత్వం రూ.15వేల ఆర్థిక సహాయం అందచేస్తుందన్నారు.

## శీతల శవపేటిక వితరణ

**మర్రిపాడు:** మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శీతల శవపేటిక అందుబాటులో ఉంటుందని వైద్యాధికారి వెంకటకిషోర్ తెలిపారు. పల్లవోలు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కొర్రపాటి మస్తాన్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శీతలశవపేటికను సోమవారం పీహెచ్‌సీకి అందచేశారు. గతంలో శీతల శవపేటిక అవసరమైతే ఆత్మకూరు, బద్వేల్, ఉదయగిరి ప్రాంతాల నుంచి తీసుకునిరావాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఈ సమస్యను గుర్తించిన మస్తాన్ ఔదార్యంతో శవపేటికను అందచేశారన్నారు. మండలంలో ఎవరికైనా అవసరం ఉంటే 9490039269, 9490726454 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## ఉత్సవాలకు ముస్తాబు

**మర్రిపాడు:** చుంచులూరు గ్రామంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంద్రాక్షాంబిక ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేయనున్నారు. గ్రామంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పనితీరు మార్చుకోండి



సమీక్ష నిర్వహిస్తున్న ఏపీడీ శ్రీహరి

**కలువాయి:** ఉపాధి హామీ సిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలని ఏపీడీ ఎం.శ్రీహరి అన్నారు. సోమవారం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. రోజుకు 2,500 మంది కూలీలకు పని కల్పించాల్సి ఉండగా కేవలం 1000 మందికి కూడా పని చూపడం లేదన్నారు. కూలీలకు కూడా వేతనాలు తక్కువగా వస్తున్నాయని, కనీసం 150 రూపాయలు వచ్చేలా పని చేయించాలని సూచించారు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు జరిగిన పనులపై సమీక్షించారు. ఇప్పటికైనా పనితీరు మెరుగుపరుచుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మద్యం దుకాణం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

## మద్యం వద్దంటూ మహిళల నిరసన

**ఆత్మకూరు:** పట్టణంలో జనసంచారం వున్న ప్రాంతాల్లో మద్యం దుకాణాల ఏర్పాటుకు వ్యతిరేకంగా మహిళలు నిరసనలు కొనసాగిస్తున్నారు. సోమవారం బంగ్లాసెంటర్ సెంటర్ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటుపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణం ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. ఎస్ఐ ఖాజీబాబు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**చేజర్ల:** గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ హమీద్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు అందుతున్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు వీఆర్‌వోల సమక్షంలో గ్రామ రెవెన్యూ రికార్డులను పరిశీలించనున్నట్లు వివరించారు.

## నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్

**చేజర్ల:** గ్రామాల్లో ఆగస్టు 1వ తేదీ నుంచి మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయనున్నారు. 9 నెలల నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆయా అంగన్‌వాడీ సెంటర్లలో, 6 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# నగదు తీసివ్వమంటే మోసం చేశాడు

- పోలీసులూ రూ.10 వేలు ఖర్చు పెట్టించారు
- ఎస్పీ గ్రీవెన్స్‌లో బాధితుడి ఫిర్యాదు

**నెల్లూరు (క్రైం):** ఏటీఎం కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తి తనను మోసగించి రూ.24, 400 డ్రా చేసుకున్నాడని తనకు న్యాయం చేయాలని ఏఎస్‌పేట మండలం గుడిపాడు పంచాయతీ అచ్చా సాహెబ్ పేటకు చెందిన మల్లి కార్జున సోమవారం పోలీస్ గ్రీవెన్స్‌లో ఎస్పీ రామకృష్ణకు మొరపెట్టుకున్నాడు. జూలై 7న వింజమూరులో నగదు తీసుకునేందుకు వెళ్లిన తాను సాయంకోసం అక్కడే వున్న ఓ వ్యక్తిని కోరగా, రూ.20 వేలు డ్రాచేసి ఇచ్చాడని తెలిపాడు. 15వ తేదీన బ్యాంకుకు వెళ్లగా తన ఖాతాలోని రూ.24,400 డ్రా అయినట్టు బ్యాంకు అధికారులు తెలిపారని, ఈ విషయంపై మేనేజర్‌ను సంప్రదించగా, బద్వేలులోని ఓ మహిళ ఖాతాకు రూ.24,400 ట్రాన్స్‌ఫర్ అయినట్టు తెలియజేసి సీసీ ఫుటేజీ కూడా ఇచ్చాడని తెలియజేశాడు. వీటి సాయంతో వింజమూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బద్వేలుకు వెళ్లేందుకు కారు బాడుగకని చెప్పి పోలీసులు రెండుసార్లు తనతో రూ.10 వేలు ఖర్చు పెట్టించారు. కానీ, కేసులో పురోగతి లేదని విన్నవించాడు.

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**మర్రిపాడు:** పొంగూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం ఎంఈవో సత్యనారాయణ ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. నందవరానికి చెందిన పార్లపల్లి రామ్మోహన్‌రావు ఇందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5000లు, మిగతా స్థానాల్లో నిలిచిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2500ల చొప్పున అందచేశారు.

● మంజూరైనా బోర్లు వేయలేదు ● వేసినా విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు

# నీరివ్వని జలసిరి!

**ఆత్మకూరు:** ఎన్టీఆర్ జలసిరి పథకం కింద బోర్లు మంజూరైతే మెట్టభూములకు సాగునీరు అందుతుందని సంబరపడ్డ రైతులకు నిరాశే మిగిలింది. దరఖాస్తు చేసుకున్న పలువురు రైతులకు బోర్లు మంజూరుకాలేదు. మంజూరైన వారికి బోర్లు వేయడంలేదు. తవ్విన బోర్లకు విద్యుత్ సౌకర్యం కల్పించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెట్ట పొలాలకు సాగు నీరందించి మాగాణులుగా మర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎన్టీఆర్ జలసిరి పథకం అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఉచితంగా బోర్లు వేసి విద్యుత్ కనెక్షన్ సైతం ఇస్తారు. 2016లో ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో 2000 మందికి పైగా రైతులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. వీరి భూములను పరిశీలించిన అధికారులు, తొలి విడతలో కొందరికి బోర్లు మంజూరు చేశారు. వాటిలో కొన్ని మాత్రమే తవ్వించారు. మిగిలిన వాటి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది రెండవ విడతగా మరికొన్ని బోర్లు మంజూరైనట్లు అధికారులు ప్రకటించారు.

● ఆత్మకూరు మండలంలో 100 మంది రైతులు జలసిరి పథకానికి దరఖాస్తు చేసుకోగా, 79 మంది రైతులను అధికారులు అర్హులుగా గుర్తించారు. మంజూరులైన వాటిలో ముందుగా 17 బోర్లు వేసేందుకు అనుమతులు లభించాయి. వాటిలో కేవలం 12 బోర్లు మాత్రమే వేశారు. ఆ వేసిన బోర్లకు విద్యుత్ సౌకర్యం ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి.


సాగునీటి సౌకర్యం లేక బీళ్లుగా మారిన భూములు

● అనంతసాగరం మండలం కామిరెడ్డిపాడులో 10 మంది రైతులు ఎన్టీఆర్ జలసిరి పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు. ఎనిమిది మందికి మాత్రం బోర్లు మంజూరయ్యాయి. సంబంధిత అధికారులు భూమిని పరిశీలించి నీరుపడే ప్రదేశంలో పాయింట్ పెట్టి వెళ్లారు. నెలలు గడుస్తున్నా బోర్లు వేసిన దాఖలాలు లేవు. అప్పటినుంచీ తాము అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేదు

ఏడాది క్రితం జలసిరి పథకం కింద బోరు కోసం దరఖాస్తు చేసుకున్నాను. అధికారులు వచ్చి పొలాలను పరిశీలించి వెళ్లారు. మరోసారి ఇంకొంతమంది అధికారులు వచ్చి పాయింట్ పెట్టి వెళ్లారు. ఏడాది గడుస్తున్నా బోరు వేసిన దాఖలాలు లేవు.

- ముత్తినేని వెంకటేశ్వర్లు

### ఎంతో ఆశపడ్డాం

జలసిరి పథకం కింద బోర్లు మంజూరవుతాయని ఎంతో ఆశపడ్డాం. పంటలు పండించుకోవచ్చని కలలుగన్నాం. అధికారులు పొలాల్లోకి వచ్చి పాయింట్లు గుర్తుపెట్టి వెళ్లారు. అంతే... బోర్లు మాత్రం వేయలేదు. అడిగితే సమాధానం చెప్పే నాథులే లేరు.

-పెయ్యల వెంకటేశ్వర్లు

# నిండుకున్న జలాలు.. ఎండుతున్న పొలాలు


నీళ్లు లేక ఎండిన వరిపొలం


నీళ్లులేని పెన్నానది

**సంగం:** మండలంలోని దువ్వూరులో బోర్ల ఆధారంగా సాగు చేసిన వరి పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయి. బోర్లలో నీళ్లు పుష్కలంగా ఉండడంతో జూన్‌లో నార్లు పోసి జూలై మొదటి వారంలో నాట్లు వేశారు. మే నెలాఖరు వరకు సంగం పెన్నానదిలో నీళ్లు ఉండడంతో బోర్లలో పుష్కలంగా నీరు వస్తుండేది.

ప్రస్తుతం పెన్నానది ఎండిపోవడంతో బోర్లలో నీళ్లు రావడంలేదు. కొందరు రైతులు మరింత లోతుకు బోర్లు దింపినా సరిగా నీళ్లు రావడంలేదు. దీంతో వరి పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయి. వేలకు వేలు ఖర్చు చేసి సాగు చేసిన పంట ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బస్సు పాసుల పంపిణీ

**అనంతసాగరం:** మండలంలోని రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వివిధ గ్రామాల విద్యార్థులకు రేవూరు దివంగత సర్పంచ్ మన్నెం సుబ్బారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన కుమారుడు రవీంద్రనాథ్‌రెడ్డి ఉచితంగా బస్సుపాసులుపంపిణీ చేశారు. గ్రామంలో ఇటీవల మృత్యువాత పడిన ఆరు కుటుంబాలకు కూడా ఆర్థిక సాయం అందచేశారు.


పాసులు పంపిణీ చేస్తున్న మన్నెం రవీంద్రనాథ్ రెడ్డి

## దళితుల సమస్యలు పరిష్కరించాలి



దీక్ష చేస్తున్న దళితులు

**సంగం:** సమస్యలు పరిష్కరించాలంటూ కొరిమెర్లకు చెందిన దళితులు సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద రిలే దీక్షలు ప్రారంభించారు.. దళితులకు శ్మశాన స్థలం కేటాయించి అభివృద్ధి చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో సీజేఎఫ్ఎస్ భూములకు నీటి వసతి కల్పించి సాగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు భాస్కరయ్య, అంకయ్య, సురేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ స్థలం ఆక్రమిస్తున్నారు

**సంగం:** జండాదిబ్బ ఎస్టీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన స్థలంలో నిర్మిస్తున్న ఇంటి పనులను నిలిపివేయాలని గ్రామానికి చెందిన మహిళలు సోమవారం తహసీల్దారు ఉమాదేవికి ఫిర్యాదు చేశారు. ఎస్టీ కాలనీకి ఇళ్ల స్థలాలపంపిణీ సమయంలో ప్రజావయోగ కార్యక్రమాలకు నాలుగు ప్లాట్లను వదిలేశారు. రెండు ప్లాట్లలో గుడి నిర్మించగా మరో ప్లాట్‌ను అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించారు. అందులో అంగన్‌వాడీ భవనం నిర్మించగా కొంత స్థలం మిగిలింది. ఆ స్థలాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించి బేస్‌మెంట్ వేశాడు. దీంతో వారు తహసీల్దారు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దారు పనులు నిలిపివేయించారు.


ఫిర్యాదు చేస్తున్న మహిళలు

# ఈ-క్రాప్‌తో పంటల సమగ్ర సమాచారం

**ఆత్మకూరు:** సాగులో వున్న పంటల వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందని ఏఎస్‌వో ఎన్.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వ్యవసాయ విస్తరణాధికారులతో ఈ-క్రాప్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదుతో పంట చేతికందిన సమయంలో ఎంత దిగుబడి వచ్చిందనే విషయం తెలుస్తుందన్నారు. తుపానులు వచ్చిన సమయంలో నష్టపరిహారం అందించడం సులభమవుతుందని వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారులు పంటలను ఈ-క్రాప్ విధానంలో పక్కాగా నమోదు చేయాలని వివరించారు


పంట వివరాల నమోదుపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌వో శ్రీనివాసులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ గోపీనాథ్

## నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్

**ఏఎస్‌పేట:** మండలంలో మంగళవారం నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభించనున్నట్లు డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజిల్స్, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యాక్సినేషన్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. దీనిపై ఆరోగ్య వైద్యసిబ్బందితో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులకు అవగాహన కల్పించామని తెలిపారు.

## సెపక్‌తక్రా పోటీల్లో రేవూరు విద్యార్థుల ప్రతిభ

**అనంతసాగరం:** రాష్ట్ర స్థాయి సెపక్‌తక్రా పోటీల్లో అనంతసాగరం మండలం రేవూరు ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు ప్రతిభ చూపి మూడవ స్థానంలో నిలిచారని సత్తాచాటారు. జులై 28, 29, 30 తేదీల్లో కర్నూలులో నిర్వహించిన అండర్-18 రాష్ట్ర స్థాయి పోటీల్లో ధనమ్మ, రేవతి, కళ్యాణి, ప్రవలిక మూడవస్థానంలో నిలిచారు. ఆ విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అన్వర్‌బాషా, పీడీ అరోరా, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానికులు అభినందించారు.



విద్యార్థులకు అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## గ్రీవెన్స్‌సెల్‌కు అధికారుల గైర్హాజరు

**ఆత్మకూరు:** ఆత్మకూరు తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి ఎంపీడీవో, వెలుగు ఏపీఎం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, హౌసింగ్ ఏఈ తప్ప మిగిలిన అధికారులందరూ గైర్హాజరయ్యారు. తహసీల్దారు సెలవులో ఉండడంతో, వీఆర్వోలు, ఇతర శాఖల అధికారులెవరూ హాజరు కాలేదు. దాంతో సమస్యలు విన్నవించేందుకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఉసూరుమంటూ వెనుతిరిగారు.

## మెట్టలో ముందుకు సాగని వ్యవసాయ పనులు

**మర్రిపాడు:** మర్రిపాడు మండలంలో వ్యవసాయ పనులు దుక్కులు ముందుకు సాగడం లేదు. మండలంలో ఎలాంటి సాగునీటి వనరులు లేకపోవడంతో, వర్షమే వ్యవసాయానికి ఆధారం. సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా, చినుకు జాడ కనిపించడం లేదు. కారుమబ్బులు కమ్మి అప్పుడప్పుడు చిరుజల్లులు పడి సరిపెడుతున్నాయే తప్ప, సాగు అవసరమైనంత వర్షం కురిసిన పాపాన పోలేదు. దీంతో మండలంలోని ఎక్కడ చూసినా వాగులు, వంకలు, చెరువులు ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. చివరికి వ్యవసాయ బోర్లు కూడా ఎండిపోవడంతో వ్యవసాయం చేయాలంటేనే రైతులు హడలెత్తిపోతున్నారు. జూలై నెల ముగిసినా వర్షాలు పడకపోవడంతో అంతుచిక్కని పరిస్థితి నెలకొంది. కనీసం ఆగస్టులోనైనా వర్షాలు పడకపోతే మండలంలో వ్యవసాయం ఈ ఏడాది అటకెక్కినట్లేనని రైతులు అభిప్రాయపడుతున్నారు.

## రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగికి సన్మానం

**వాకాడు:** స్థానిక ఆంధ్రబ్యాంకు శాఖలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చెందిన రాధయ్యకు ఆ శాఖ సిబ్బంది, ఖాతాదారులు సోమవారం ఘన వీడ్కోలు పలికారు. కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి కళాభవన్‌లో ఆయనకు సన్మాన సభ నిర్వహించారు. 40 ఏళ్లపాటు వివిధ ప్రాంతాలలో పని చేసిన రాధయ్యను, ఆయన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, ఇతర బ్యాంకు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్ దంపతులకు సన్మానం



హెడ్‌కానిస్టేబుల్ పోలిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న సీఐ దశరథరామారావు, ఎస్‌ఐలు

**గూడూరు(టౌన్):** రైల్వే జీఆర్‌పీ పోలీసుగా 37 ఏళ్లుగా సేవలందించిన హెడ్‌కానిస్టేబుల్ పోలిరెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆయన దంపతులను రైల్వే సీఐ దశరథరామారావు, ఎస్‌ఐలు, సిబ్బంది సోమవారం స్థానిక ద్వారాకామాయి కల్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిబద్ధతతో వ్యవహరించడం ద్వారా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన శేష జీవితం ఆనందంగా గడపాలని కోరుకుంటున్నామన్నారు. పోలిరెడ్డి పదవీ విరమణ పొందినా పోలీసులకు సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. ఈయన సర్వీస్‌లో రైలు ప్రమాదాల్లో మృతి చెందిన సుమారు 800 మంది అనాథ మృతదేహాలకు దహన సంస్కారాలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. ఈయనను స్ఫూర్తిగా తీసుకుని కొత్తగా వచ్చిన సిబ్బంది విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్‌ఐ బాలకృష్ణ, ఎస్‌ఐలు సుధాకర్, బాబి, నరేష్, జనార్దనరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు సన్మానం



తహసీల్దార్ వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గూడూరు(రూరల్):** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరుబోయిన గోపాల్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరిస్తున్న అధికారులను కాంగ్రెస్ పార్టీ అభినందిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపితే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించడంతో పాటు పేద ప్రజలకు మేలు చేసే అధికారులను ఉత్సాహపరిచేందుకు సన్మాన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా తహసీల్దార్‌ను సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు జహంగీర్, సిద్ధయ్య నాయుడు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## దాడి చేశాడని ఫిర్యాదు

**చిల్లకూరు:** చిల్లకూరుకు చెందిన నందవరం సుబ్బారావు అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కొండా రామచంద్రారెడ్డి దాడి చేసి గాయపరిచారని సోమవారం నందవరం సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం మేరకు.. సుబ్బారావు పశువులను మేతకు తోలుకుని సమీప గిరిజన కాలనీ వద్దకు రాగా అక్కడ అ తనిపై రాడ్‌తో దాడి చేసి గాయపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.



చికిత్స పొందుతున్న సుబ్బారావు

# వర్షంతో ఉపశమనం



చర్చివీధిలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

**గూడూరు:** పట్టణంలో సోమవారం వేకువజాము నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. పది రోజులుగా ఎండలు తీవ్రంగా ఉండటంతో ఉక్కపోతకు ప్రజలు అల్లాడిపోయారు. వర్షాకాలం ప్రారంభం అయినా చినుకు జాడలేకపోవడం, ఎండలు వేసవిని తలపించేలా ఉండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈ ఏడాది వర్షపాతం పెద్దగా నమోదు కాకపోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లు, బావులు ఎండిపోయే స్థితికి చేరకున్నాయి. ఈ క్రమంలో సోమవారం వేకువజాము నుంచి వర్షం కురవడంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వర్షం కురిసింది. ఇప్పటికే దుక్కులు దున్ని ఖరీఫ్ సీజన్‌లో సాగుకు సిద్ధమైన రైతన్నకు ఈ వర్షం కొంత మేలు కలిగిస్తుందన్న అభిప్రాయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. వరుణుడు కరిణించి ఇదే తరహాలో వర్షాలు కురిసి చెరువులు నిండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. సమృద్ధిగా నీరు ఉంటేనే సాగు సాధ్యపడుతుందని రైతులు అంటున్నారు. అదేవిధంగా మండలంలోని నెల్లటూరు గ్రామంలో వర్షానికి చెట్టుకొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో రెండు గంటలు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పండింది. విద్యుత్ అధికారులు ఎక్స్‌కవేటర్ సాయంతో చెట్టకొమ్మలను తొలగించి మరమ్మతులు చేపట్టారు. అయితే ఉదయం 9 గంటల నుంచి వర్షం నిలిచిపోయి ఎండ కాసింది.



వాకాడు: వర్షంలో గొడుగుల చాటున వెళుతున్న చిన్నారులు

### మెట్ట రైతులకు ఊరట

**కోట:** మండలంలోని పలు గ్రామాల్లో తెల్లవారు జాము నుంచి ఉదయం 8 గంటల వరకు చిరుజల్లులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. దీంతో మెట్ట రైతులు ఊరట చెందారు. మెట్ట గ్రామాలైన చిట్టేడు, కేశవరం, కొండుగుంట, మద్దాలి, మద్దాలికండ్రిగ, రాఘవపురం, సిద్ధమకండ్రిగ, రామాపురం గ్రామాలలోని మెట్ట రైతులంతా అరకొరగా ఎల్లి దుక్కులు చేసి ఉన్నారు. తేలికపాటి వర్షం వస్తే మిగతా భూముల్లో దుక్కిలు చేసుకుందామని మెట్ట రైతులు భావించారు. ఈ మేరకు కొద్దిపాటి వర్షం పడటంతో మెట్ట రైతులు ఉరకలు వేస్తూ దుక్కులకు శ్రీకారం చుడుతున్నారు. అదేవిధంగా మల్లె, వేరుశనగ రైతులకు ఈ వర్షం ఎంతో ఊరటనిచ్చింది.



నెల్లటూరులో చెట్ల కొమ్మలు తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

కాగా చిన్నపాటి వర్షానికే విద్యానగర్, కోట పట్టణం, క్రాస్‌రోడ్డు ప్రాంతాలలో వర్షపునీరు నిలిచి అక్కడక్కడ చిత్తడిచిత్తడిగా మారింది.

### వాకాడులో..

**వాకాడు:** మండలంలో ఓ మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నాలుగు గంటల సమయం నుంచి ఆకాశంలో మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి. ఆ తరువాత సన్నటి ఈదురు గాలులు వీస్తూ వర్షం పడటం ప్రారంభమైంది. ఈ వర్షంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. దీంతో వీధులు బురదమయమై దర్శనమిచ్చాయి.



కోట: క్రాస్‌రోడ్డులో నిలిచిన నీరు

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే

**గూడూరు:** నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద విలేఖరులతో ఆయన మాట్లాడుతూ గూడూరులో ఎస్టీ బాలికల వసతిగృహ నిర్మాణానికి రూ. 1.67 కోట్లు, కోట మండలంలో బీసీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ. 63 లక్షలు మంజూరయ్యాయన్నారు. కోట, వాకాడు, చిట్టమూరు, గూడరు మండలాల పరిధిలోని వాటర్ ట్యాంకుల మరమ్మతులకు ఒక్కో ట్యాంకుకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని, ఈ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టనున్నారన్నారు. పట్టణ పరిధిలో ఇప్పటి వరకు ఎటువంటి అభివృద్ధి పనులు జరగని వార్డులలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గ్రాంటు ద్వారా నిధులు మంజూరు చేస్తామన్నారు. సాధారణంగా ఎమ్మెల్యే నిధులు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. అయితే నియోజకవర్గంలో ఉన్న తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇబ్బందులు తీర్చేందుకు రూ.1.5 కోట్లు వినియోగిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంగా ద్వారా లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం నుంచి పల్స్ సర్వే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పులిమి శ్రీనివాసులు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, వాటంబేడు శివకుమార్, నిమ్మకాయల నరసింహులు, వల్లూరు మోహన్, పిట్టి నాగరాజు, బొమ్మిరెడ్డి మధురెడ్డి పాల్గొన్నారు.



ఆర్డీవో అరుణ్‌బాబుతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

### ఎమ్మెల్యేకు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి..

స్థానిక గ్రామ సేవకుల భవనం వద్ద ఎస్సీ వర్గీకరణ సాధనకు 10 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు ఎస్సీ వర్గీకరణకు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసులు, పెంచలయ్య, నాగరాజు పాల్గొన్నారు.

### ఆర్డీవో అరుణ్‌బాబుతో చర్చలు

స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అరుణ్‌బాబుతో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పలు సమస్యల పరిష్కారానికై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హౌస్ ఫర్ ఆల్ పథకం ద్వారా ఇళ్ల మంజూరు పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చవటపాళెంలో ఓల్టేజీ సమస్యతో గృహోపకరణ వస్తువులు కాలిపోయిన వారికి న్యాయం చేయాలన్నారు. తదితర సమస్యలపై చర్చించారు.

### ఆర్టీసీ వేళలు

**గూడూరు నుంచి..**

- తిరుమలకు ఉదయం 4.00, 4.15, 6.15, 7.00, 8.00, 8.30, 9.45, 10.15, 10.45, 11.30, మధ్యాహ్నం 1.45, 2.15, 3.00, 4.00, 4.30, 5.30, 6.00, 6.30, రాత్రి 7.00 గంటలకు..
- విజయవాడకు సాయంత్రం 5.00
- బెంగుళూరుకు రాత్రి 10:30

**వాకాడు నుంచి..**

- విజయవాడకు ఉదయం 9.00, 10:30, మధ్యాహ్నం 1:30 గంటలకు
- ప్రొద్దుటూరుకు ఉదయం 5.00
- చెన్నైకు ఉదయం 5.00
- కనిగిరికి మధ్యాహ్నం 2 గంటలకు

### సినిమా గైడ్

**గూడూరు**

| | |
|---|---|
| శ్రీనివాస్ తేజ: | డీజే |
| సుందరమహల్: | వాసుకి |
| సీవీ : | ఫిదా |
| సంగం: | గౌతమనంద |

**కోట**

| | |
|---|---|
| ఆర్ఆర్‌టి : | ఫిదా |
| రామ్‌రాజ్: | దండుపాళ్యం -2 |
| అరుణ: | గౌతమనంద |

ఆంధ్రజ్యోతి
మంగళవారం,
1 ఆగస్టు 2017
గూడూరు జోన్ 5
చిల్లకూరు । వాకాడు । కోట

## వృత్తిని దైవంగా భావించాలి

● డీఎంహెచ్‌వో డాక్టర్ వరసుందరం

● డాక్టర్ సుందరరావుకు ఘన సన్మానం



సుందరరావు దంపతులను సన్మానిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ వరసుందరం

**కోట:** ఏ శాఖలో పనిచేసే ఉద్యోగైనా నమ్ముకున్న వృత్తిని దైవంగా భావించి పనిచేసినప్పుడే తన లక్ష్యాలను అధిగమించగలుతారని డీఎంహెచ్‌వో డాక్టర్ వరసుందరం అన్నారు. కోటలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పనిచేస్తూ ఉద్యోగ విమరణ చేసిన ఎం సుందరరావుకు జరిగిన అభినందన సభలో పాల్గొన్న ఆయన స్థానిక వైద్యాధికారి డాక్టర్ రవికుమార్, సిబ్బందితో కలసి సుందరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చిట్టేడు, వల్లిపేడు, కోట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యసిబ్బంది షీల్డులు, మెమోంటోలు, శాలువాలతో సుందరరావు దంపతులను సన్మానించారు. అనంతరం జరిగిన సభలో డీఎంహెచ్‌వో డాక్టర్ వరసుందరం మాట్లాడుతూ వైద్య వృత్తి అనేది పేరుకే సులభమైనప్పటికీ ఆ వృత్తిలో ఎన్నో ఆటుపోట్లు ఉన్నాయన్నారు. అలాంటి వాటికి తలొగ్గకుండా నమ్ముకున్న ధర్మానికి న్యాయం చేసి సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందుతున్న సుందరరావు అభినందనీయుడన్నారు. వివిధ ప్రాంతాల్లో పని చేసిన ఆయన అందరి మన్ననలు పొంఆరన్నారు. వృత్తిపట్ల గౌరవం పెంచుకొని చిత్తశుద్ధితో సేవలందిస్తే అందరూ అభినందిస్తారని పేర్కొన్నారు. సుందరరావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సుందరరావు మాట్లాడుతూ తాను వృత్తిలో ఎన్నో విజయాలు సాధించడం వెనుక తన కిందిస్థాయి సిబ్బంది సహకారం ఎంతో ఉందన్నారు. వారి ఆదరణ, అభిమానం జన్మజన్మలకు మరువలేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశ వలంటీర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శివాలయంలో చోరీ

**చిల్లకూరు:** మండలంలోని బల్లవోలులో సోమవారం వేకువన శివాలయంలో చోరీ జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించి ఒక సవర విలువ చేసే మంగళ సూత్రం అపహరించుకు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు.

# తాండవిస్తున్న కరువు!

● పూర్తిగా ఎండిన గూడూరు పెద్దచెరువు

● బీళ్లుగా పంట పొలాలు


● పశువులకు సైతం నీరందని వైనం



బీటలు వారిన పంటపొలాలు

**గూడూరు:** గూడూరు ప్రాంతంలో కరువు తాండవిస్తోంది. రెండేళ్లుగా గూడూరు పెద్దచెరువు ఆయకట్టు కింద పంటలు సాగులో లేవు. పంట పొలాలు బీళ్లుగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ సాగు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ప్రాంత రైతులు చినుకు కోసం ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. 2015 నవంబర్‌లో భారీ వర్షాలకు గూడూరు పెద్దచెరువు పూర్తిగా నిండింది. ఆ ఏడాది పూర్తిస్థాయిలో సుమారు 1200 ఎకరాలకు పైబడి వరి సాగు సాగింది. ఈ ఏడాది ముందు కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 2013లో సాగు సజావుగా జరిగింది. ఈ ఏడాది వర్షాభావం ఏర్పడింది. రెండేళ్లకోసారి రైతులు సాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. తెలుగుగంగ కాలువల అనుసంధానం కలిగిన చెరువులలో గూడూరు పెద్దచెరువు ఒకటి. కండలేరు రిజర్వాయర్ నుంచి తెలుగుగంగ కాలువల ద్వారా గతంలో ఈ చెరువుకు నీటిని అందించేవారు. దీంతో పంటలు సాగయ్యేవి. కండలేరులో నీటి నిల్వలు లేకపోవడంతో చెరువుకు నీటిని మళ్లించలేని పరిస్థితి నెలకొంది. ఈ చెరువు కింద ఎక్కువగా కౌలు రైతులు పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నీరు లేకపోవడంతో పొలాలను బీళ్లుగా ఉంచుకోవాల్సి వచ్చింది. కౌలు మాత్రం చెల్లించాల్సిన పరిస్థితి రావడంతో అప్పుల పాలవుతున్నారు. దేవాదాయ శాఖ భూములను దక్కించుకున్న వారి పరిస్థితీ దయనీయంగా మారింది. మరోవైపు పాడి పరిశ్రమ కూడా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పశుగ్రాసం కొరత తీవ్రంగా వేధిస్తోంది. గ్రాసం నిల్వలు లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నారు. గ్రాసం ధర ఆకాశాన్నంటుతోంది. ట్రాక్టరు గడ్డి ఇంటికి రావాలంటే ఖర్చు తడిసి మోపెడవుతోందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గడ్డిని అందిస్తామని చేసిన ప్రకటన కూడా ఫలితాలను ఇవ్వడంలేదు. ఫలితంగా పాడి రైతులు కూడా అప్పుల్లో కూరుకుపోతున్నారు. కరువు మండలాలకు అందించే సాయం కూడా అందిన దాఖలాలు లేవు. దీంతో రైతన్న దిక్కుతోచని స్థితిలో వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.

### వర్షం లేక అవస్థలు



ఈ ప్రాంతంలో పెద్ద చెరువుపై ఆధారపడి పంటలు సాగవుతాయి. వర్షాలు లేక పొలాలను బీడుగా వదిలేయాల్సి వస్తోంది. తాగేందుకు పశువులకు నీరు లేక పాడి రైతులు అవస్థలు పడుతున్నారు. గడ్డి ధర పెరగడంతో దిక్కుతోచడం లేదు. రైతులు నష్టాల్లో కూరుకుపోయారు.

**- దుద్దా రమణారెడ్డి**



ఎండిపోయిన గూడూరు పెద్దచెరువు

### కన్నీళ్లే మిగిలాయి



సాగునీరు లేనందున పంటలు వేయొద్దని ప్రభుత్వం చెప్పింది. రైతుకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. వ్యవసాయాన్ని నమ్ముకున్న వారికి కన్నీళ్లే మిగులుతున్నాయి. కరువు బారిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**- పెద్ద రమణయ్య**



బీళ్లుగా పొలాలు

## ● ఇంటర్వ్యూ



### సత్వర సేవలతో ఖాతాదారులకు చేయూత

**● రవికుమార్, ప్రధాన తపాలా కార్యాలయ అధికారి**

**? ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయా.**

! సత్వర సేవలతో ఖాతాదారులను ఆకట్టుకుంటున్నాం. దీంతో తపాలా సేవలు వినియోగించుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

**? ప్రధాన కార్యాలయ పరిధిలో ఉత్తరాల బట్వాడాలో లోపాలున్నాయా.**

! ఏ రోజు వచ్చిన బట్వాడాలను ఆ రోజే ప్రజలకు అందిస్తున్నాం. సిబ్బంది సేవలు మెరుగుపడ్డాయి.

**? తపాలా కార్యాలయంలో పథకాల వివరాలు.**

! ప్రధాన కార్యాలయ పరిధిలోని 10 ఏళ్ల బాలికలు సుకన్య సంవృద్ధి యోజన పథకం, 18 ఏళ్ల పైబడి 40 ఏళ్లలోపు వయసు వారికి అటల్ పింఛన్ యోజన పథకం ఉన్నాయి. తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా పథకం, బోనస్ ఎక్కువ శాతం ఉండటంతో ప్రజలు తపాలా బీమా వైపు మొగ్గ చూపుతున్నారు.

**- గూడూరు**

## కోడిగుడ్ల సరఫరాలో

# లోపాలుంటే సమాచారం ఇవ్వండి

**కోట:** పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో అందించే కోడి గుడ్ల సరఫరాలో లోపాలు ఉంటే తక్షణం తమ దృష్టికి తెస్తే చర్యలు తీసుకుంటామని ఎంఈవో మాణికల వెంకట సునీల్ అన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం పాఠశాలల హెచ్‌ఎంలు, గురుకులాల ప్రిన్సిపాళ్లకు మధ్యాహ్న భోజన పథకం, బదిలీల కౌన్సెలింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వారంలో మూడు కోడిగుడ్లను అందజేయాలన్నారు. ఈ కోడిగుడ్లలో నాణ్యత లోపించకుండా ఉండాలన్నారు. సమదుస్తులు అందని పాఠశాలల వివరాలను తెలపాలన్నారు. అనివార్య కారణాల వల్ల పాఠ్యపుస్తకాలు సరిపడ అందజేయడంలో జాప్యం జరిగిందన్నారు. వీటి నివేదిక పంపితే తక్షణం పాఠ్యపుస్తకాలు అందజేస్తామన్నారు. మంగళవారం నుంచి జరిగే ఉపాధ్యాయ బదిలీ కౌన్సెలింగ్‌కు హాజరయ్యే హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



మాట్లాడుతున్న ఎంఈవో వెంకటసునీల్

## పేదలకు ప్రభుత్వ భూములు పంచాలి




ధర్నా చేస్తున్న రైతుకూలీ సంఘం నాయకులు

**గూడూరు(టౌన్):** సైదాపురం మండలంలో అర్హులైన పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య మాట్లాడుతూ సైదాపురం మండలం తురిమెర్ల గ్రామ సమీపంలో 600 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను బడా స్వామ్యులు ఆక్రమించకున్నారన్నారు. ఆ భూములను వారి నుంచి విడిపించి పేదలకు పంపిణీ చేయాలన్నారు. అనంతరం ఆర్డీవో అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, వెంకటయ్య, మస్తానయ్య, కృష్ణమ్మ, చిన్నమ్మ, వజ్రమ్మ పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత




మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు

**గూడూరు(రూరల్):** విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించడం సామాజిక బాధ్యతగా భావించాలని 24 ఆంధ్రా బెటాలియన్ సుబేదార్ గోపాల్ సింగ్ అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి వీవీ.కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

**చిల్లకూరు:** స్థానిక గిరిజన కాలనీ సమీపంలోని డంపింగ్ యార్డు ఆవరణంలో స్వర్ణ టోల్‌వే ఆధ్వర్యంలో ఎంపీటీసీ జీవని, సర్పంచు రామ్మూరి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో యనమల ప్రభాకర్, లోకేష్, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపీటీసీ, సర్పంచు



### భూములు మావి... రికార్డుల్లో పేర్లు మరొకరివి

పెళ్లకూరు మండలం చెన్నప్పనాయుడుపేటలో మాకున్న భూముల్లో దాదాపు నలభై ఏళ్లుగా సాగు చేసుకొంటూ ఉన్నాం. అయితే ఇటీవల మాకు సంబంధించి రికార్డుల్లో వేరే వాళ్ల పేర్లు నమోదయ్యాయి. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రికార్డులు సరిచేసుకునేందుకు వచ్చాం.

- చెన్నప్పనాయుడుపేట గ్రామస్థులు

# సమస్యలు స్థానికంగానే పరిష్కరించాలి

**● కలెక్టర్ ముత్యాలరాజు**

**నాయుడుపేట:** గ్రామ స్థాయి సమస్యలను ఆయా గ్రామాల్లోనే వీఆర్వోల సమక్షంలో పరిష్కరించుకునేలా.. అలాగే మండల స్థాయి సమస్యలు తహసీల్దార్ సమక్షంలో పరిష్కరించుకోవాలని కలెక్టర్ ముత్యాలరాజు పేర్కొన్నారు. సోమవారం నాయుడుపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా విజ్ఞాప్తుల దినానికి కలెక్టర్ ముత్యాలరాజు, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, ఆర్డీవో శీనానాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డివిజన్‌లోని తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, హౌసింగ్, ఐసీడీఎస్ తదితర అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. డివిజన్‌లోని 6 మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి వచ్చిన ఫిర్యాదులలో దాదాపు 50శాతం సమస్యలను పరిష్కరించారు.



కలెక్టర్‌కు అర్జీలు సమర్పిస్తున్న అర్జీదారులు

### పట్టాదారు పేరుమార్పిడి చేయాలి



వంశపారంపర్యంగా వస్తున్న తమ పొలం పట్టాదారు పేరు మార్పు కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా. నాయుడుపేటకు కలెక్టర్ రావడంతో తమ సమస్య పరిష్కారమవుతుందని ఆశతో సూళ్లూరుపేట మండలం కోటపోలూరు గ్రామం నుంచి వచ్చా.

- నారపరెడ్డి కృష్ణారెడ్డి

### పింఛన్ కోసం తిరుగుతూనే ఉన్నా



భర్త మృతి చెంది రెండేళ్లు అయింది. నాకు ఎటువంటి జీవనధారం లేకపోవడంతో వితంతు పింఛన్ కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. నాయుడుపేటకు కలెక్టర్ రావడంతో న్యాయం జరుగుతున్న ఆశతో దొరవారిసత్రం మండలం తల్లంపాడు గ్రామం నుంచి వచ్చా.

- బూదూరు అంకమ్మ

# ఆస్తి పన్నుల్లో రూ.19.60 లక్షల సర్దుబాటు

**● మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారి శోభారాణి**

**నాయుడుపేట :** నాయుడుపేట పురపాలక చట్టం 1965 సెక్షన్ 91-ఏ ప్రకారం ఇంటి పన్నుల నిర్ణయాలలో రూ.19,59,499 తప్పుగా నమోదైందని.. ఆ నగదును సర్దుబాటు చేయనున్నట్లు చైర్‌పర్సన్ మైలారి శోభారాణి అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం కమిషనర్ అవినేనిప్రసాద్ ఆధ్వర్యంలో పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పట్టణంలోని 1వ వార్డులో పన్నుల మినహాయింపు రూ.16,960, 2వ వార్డులో రూ.1290, 3వ వార్డులో రూ.60,255, 6వ వార్డులో రూ.2,480, 7వ వార్డులో రూ.78,500 మొత్తం రూ.1,59,420, 1వ వార్డులో ఇళ్లు పడిపోయినవి రూ.1950, 4వ వార్డులో రూ.7,343, 7వ వార్డులో రూ.14,985, మొత్తం రూ.24,245, ఇంటి పన్నులు రెండు పర్యాయాలు నమోదైనవి 1వ వార్డులో రూ.1,28,598, 2వ వార్డులో రూ.44,934, 3వ వార్డులో రూ.6,59,848, 4వ వార్డులో రూ.87,358, 5వ వార్డులో రూ.2,41,672, 6వ వార్డులో రూ.1,31,231, 7వ వార్డులో రూ.3,51,870 మొత్తం రూ.16,45,511. గుర్తించలేని ఇళ్లు 1వ వార్డులో రూ.15,410, 2వ వార్డులో రూ.2,140, 4వ వార్డులో రూ.21,505, 5వ వార్డులో రూ.1,105 మొత్తం రూ.40,540, నిర్మాణాల్లో ఉన్న ఇళ్లు 1వ వార్డు రూ.38,770 ఆక్రమణలో ఉన్నవి 2వ వార్డు రూ.23,036, 7వ వార్డు రూ.20,770, పన్నులు రద్దుచేసింది 5వ వార్డులో రూ.7,179 మొత్తం రూ.19,59,499 నగర పంచాయతీ ఆదాయంలో మినహాయింపు జరిగిందన్నారు.

### రూ.1.1 కోట్ల విలువైన స్థలానికి అభ్యంతరం

నాయుడుపేట నగర పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 64-1బీ ఎల్‌ఏసాగరంలోని 15 సెంట్ల భూమిలో కంప్యూటర్ సెంటర్ పెట్టుకునేందుకు నెలవల రాజేష్ తండ్రి సుబ్రహ్మణ్యం తహసీల్దార్ కార్యాలయంలో అనుమతులు కోరినట్లు ఆ మేర నగర పంచాయతీ ఆ స్థలానికి అలియనేషన్ ఆమోదానికి కౌన్సిల్‌లో ప్రతిపాదించగా అధికార పక్షమైన వైస్‌చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్ మైలారి నాగభూషణం, ఫ్లోర్‌లీడర్ షేక్.రఫీ తదితర కౌన్సిలర్లు అందరూ తీవ్ర అభ్యంతరం తెలిపారు. దాదాపు రూ.1.1 కోట్ల విలువ చేసే విలువైన స్థలం అలియనేషన్‌కు అందజేసేందుకు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉమామహేశ్వరరావు, డీఈ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు ఉన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శోభారాణి, పాల్గొన్న కౌన్సిలర్లు

## బ్యాంకు ఉద్యోగికి సన్మానం

**కోవూరు:** పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సుదీర్ఘ కాలం సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన దేవసహాయంను సోమవారం తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాబ్రాంచ్ మేనేజర్ రవిసుందర్ మాట్లాడుతూ దేవసహాయం అందించిన సేవలు అమోఘమన్నారు. పట్టణంలోని అన్ని వర్గాల ఖాతాదారుల్నీ ఆయన ఆకట్టుకోవడం అభినందనీయమనీ చెప్పారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మాధవరావు, పద్మనాభం , నరేంద్ర మాట్లాడారు.

## నాణ్యమైన భోజనం పెట్టాలి

**కోవూరు:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంఈవో జగన్నాథశర్మ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం జరిగిన మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వారానికి మూడుసార్లు విద్యార్థులకు కోడిగుడ్డు వేయాలన్నారు. మెనూ ప్రకారం ఆహారపదార్థాలు అందించాలన్నారు. కోడిగుడ్డు ధర పెరిగినా కచ్చితంగా నిబంధనల్ని అమలు చేయాలని ఆదేశించారు.

### సినిమా గైడ్

**నాయుడుపేట**

సీఎస్‌తేజ : దండుపాళ్యం
మురారి : మాయమాల్
శ్రీవెంకటేశ్వర : ఫిదా

**సూళ్లూరుపేట**

శ్రీలక్ష్మి : ఫిదా
ఎన్‌వీఆర్ : దండుపాళ్యం

# ఒకే ఒక్క టీకాతో వ్యాధులు నివారిద్దాం

**నాయుడుపేటరూరల్ :** ఒకే ఒక్క టీకాతో ప్రాణాంతకమైన రూబెల్లా, తట్టు వ్యాధులను నివారిద్దామంటూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పేర్కొన్నారు. సోమవారం వారు నాయుడుపేటలో రూబెల్లా, తట్టు వ్యాధుల తీవ్రతలను ప్రజలకు వివరిస్తూ ర్యాలీ, మానవహారం నిర్వహించి అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికపరమైన పరిణామాలతో ఈ రెండు వ్యాధులకు ఒకే ఒక్క టీకాను రూపొందించామని డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. తద్వారా చిన్నారులకు రెండు పర్యాయాలు కాకుండా ఒకేసారి రూబెల్లా, తట్టు వ్యాధుల నివారణకు ఒక్క టీకాను వేయడం జరుగుతుందన్నారు. 9 నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల బాలల వరకు ఈ టీకాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ టీకాలు అందజేస్తామని, అలాగే వలస కార్మికుల పిల్లలకు, రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాలలో రాకపోకలు సాగించే చిన్నారులు కూడా పటిష్ఠంగా ఈ టీకాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బల్లి ప్రభాకర్, మంజులమ్మ, రియాజ్ తదితరులు ఉన్నారు.



వైద్య సిబ్బంది మానవహారం

# అశ్రునయనాలతో వైస్ ఎంపీపీ అంత్యక్రియలు



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పరసా దంపతులు

**ఓజిలి:** వైస్ ఎంపీపీ లక్ష్మి అంత్యక్రియలు మండలంలోని రాజుపాళెంలో సోమవారం ప్రజలు, బంధువుల అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పరసారత్నం, ఆయన సతీమణి కస్తూరిరత్నం హాజరై ఆమె కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఓజిలి మండల వైస్ ఎంపీపీ లక్ష్మి శనివారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. తీవ్రంగా కాలిపోయిన ఆమెను చికిత్స కోసం తిరుపతికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోమవారం మృతురాలు లక్ష్మి స్వగ్రామం రాజుపాళెంకు మృతదేహాన్ని తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండూరు దామోదరరాజు, ఆ పార్టీ మండల కన్వీనర్ విజయకుమార్‌నాయుడు, సీనియర్ నాయకులు వల్లూరు సూర్యప్రకాశ్‌రావు, కుందాం సొసైటీ అధ్యక్షుడు కనుమూరు గోపాల్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు చింతల సరోజనమ్మ, మండల ప్రధాన కార్యదర్శి కమలాకర్‌బాబు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## మహిళ వద్ద నగదు అపహరణ

**ఇందుకూరుపేట :** కూరగాయలమ్ముకొని జీవించే మహిళ వద్ద ముగ్గురు గుర్తు తెలీని వ్యక్తులు దోపిడీ చేసి నగదు అపహరించారు. ఈ సంఘటన మండలంలోని కొత్తూరులో సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఆ గ్రామానికి చెందిన శేషమ్మ కూరగాయల గంపలతో మార్కెట్‌కు వెళ్లేందుకు వేకువజామున రోడ్డు పక్కన ఆటో కోసం నిలబడి ఉంది. ముగ్గురు యువకులు వచ్చి రూ.500కు చిల్లర ఉందా అని ప్రశ్నించారు.

# పుష్పయాగానికి రండి

**● కలెక్టర్‌ను ఆహ్వానించిన చెంగాళమ్మ ఆలయ చైర్మన్**

**సూళ్లూరుపేట :** సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో ఆగస్టు 11వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న పుష్పయాగం కార్యక్రమానికి హాజరు కావాలని ఆలయ చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి కలెక్టర్ ముత్యాలరాజును కలిసి ఆహ్వానించారు. సోమవారం నాయుడుపేటలో జరిగిన ప్రజావిజ్ఞప్తుల దినం కార్యక్రమంలో కలెక్టర్ హాజరయ్యారు. దీంతో చెంగాళమ్మ ఆలయ చైర్మన్ కలెక్టర్‌ను కలసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఆకుతోట రమేష్ పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఈవ్‌టీజర్స్

**నాయుడుపేటరూరల్:** నాయుడుపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను ఈవ్‌టీజింగ్ చేస్తున్న ఇద్దరిని పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. తుమ్మూరు రాజీవ్‌గాంధీ కాలనీకి చెందిన యువకులు ఆదివారం స్కూల్‌లో ప్రవేశించి పాఠశాల గోడలపై ఓ విద్యార్థిని పేరు అసభ్యకరంగా రాశారు. సోమవారం పాఠశాలకు వెళ్లిన ప్రధానోపాధ్యాయులు పెన్నేపల్లి గోపాలకృష్ణ, రాతలను గుర్తించి ఆ యువకుల వివరాలను పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## అత్తివరం వైద్యశాలలో వనం-మనం

**ఓజిలి:** మండలంలోని అత్తివరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సోమవారం వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. నాయుడుపేట ప్రోగ్రాం అధికారిణి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ రాజారెడ్డి, సభ్యులు గురుమూర్తి మొక్కలు నాటారు. ముందుగా ఆసుపత్రిలో రోగులకు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అధ్యక్షుడు రాజారెడ్డి, పక్కన డాక్టర్ రమాదేవి

ఆంధ్రజ్యోతి
12
సూళ్లూరుపేట
మంగళవారం, 1 ఆగస్టు 2017
సూళ్లూరుపేట । తడ । దొరవారిసత్రం । పెళ్లకూరు । ఓజిలి । చిట్టమూరు

## వ్యాక్సిన్‌లకు సహకరించండి

**తడ :** నేటి నుంచి వేసే రూబెల్లా, తట్టు వ్యాక్సిన్‌లకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని ఎంఈవో పూర్ణచంద్రరావు తెలిపారు. ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం 9 నెలల వయస్సు నుంచి 15 ఏళ్ల విద్యార్థిని, విద్యార్థులకు ఈ వ్యాక్సిన్‌లను వేయడం జరుగుతుందని ఆరోగ్యశాఖ సిబ్బంది ఈ వ్యాక్సిన్‌లను వేస్తారని వారితో కలసి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

విద్యార్థులకు ఈ వ్యాక్సిన్‌లు వేస్తారని తట్టు, రూబెల్లా వంటి వ్యాధులబారిన పడకుండా ఈ వ్యాక్సిన్‌లు కాపాడుతాయని పేర్కొన్నారు.

## పరిమితికి మించి ఎత్తుతో ప్రయాణం

**తడ :** అసలే అది ట్రాక్టర్... ఆ ట్రాక్టర్‌కు సాదాసీదా ట్రక్కు... ఆ ట్రక్కులో ఓ లారీకి సరిపడా పొట్టు... ఒక్క క్షణం వేమరపాటు అయితే ఆ వాహనం గల్లంతయ్యే మాట అటు ఉంచితే ఆ రోడ్డుపై వెళ్లే పాదచారులు.. వాహనదారులు గాయపడక తప్పదు. ఇది సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో తడ పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో మలుపు వద్ద ఓ ట్రాక్టర్ విన్యాసం. అంత చిన్న ట్రక్కులో పరిమితికి మించి ఎత్తులో వరి పొట్టును నింపుకొని ఆ ట్రాక్టర్ తడలోకి ప్రవేశించింది. పోలీస్ స్టేషన్ దగ్గర అడుగులదూరంలో వచ్చేసరికి అదే సమయంలో అక్కడ రోడ్డు భద్రతా అధికారులు వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఇంకేముంది ఆ ట్రాక్టర్ అదే వేగంలో వెనక్కు మరలడం, అటు నుంచి అటే శ్రీకాళహస్తి రోడ్డులోకి మరలిపోవడం జరిగిపోయింది. ఈ క్రమంలో ఆ ట్రక్కు బోల్తాపడి పోతుందా అన్నట్లుగా కనపడింది. దీంతో పాదచారులు, వాహనదారులు, ఆ ట్రాక్టర్‌కు దూరంగా వెళ్లిపోయారు. ఇలా జరుగుతున్న సమయంలో రోడ్డు భద్రతా పోలీసులు కేవలం కార్లు, ద్విచక్రవాహనాలను తనిఖీలు చేస్తూ ఈ ట్రాక్టర్‌ను పట్టించుకోలేదు. ఇలా పరిమితికి మించి ఎత్తులో ఇలా ట్రాక్టర్లు పొట్టుతో ప్రయాణించడం శ్రేయస్కరం కాదని పలువురు వ్యాఖ్యానించడం కన్పించింది. అలాగే ఇటువంటి వాటిపై కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు మాట్లాడుకోవడం కన్పించింది.

## ముగ్గురికి జైలు, జరిమానా

**నాయుడుపేట రూరల్:** మద్యం సేవించి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన కేసులో ముగ్గురికి ఐదు రోజుల జైలు శిక్ష, రూ.750 నుంచి రూ.2,500 వరకు జరిమానాను నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి జీవీవీఎల్ సరస్వతి విధించినట్లు నాయుడుపేట ఎస్‌ఐ రవినాయక్ సోమవారం తెలిపారు.

## పేట ఫొటో, వీడియో గ్రాఫర్ల కార్యవర్గ కమిటీ ఏర్పాటు


నూతనంగా ఏర్పడిన కార్యవర్గం సభ్యులు

**నాయుడుపేట :** నాయుడుపేట ఫొటోగ్రఫి, వీడియో గ్రాఫర్ల యూనియన్ నూతన కార్యవర్గ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా పి.రవీంద్రబాబు, అధ్యక్షుడిగా ఎన్. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు బి.వెంకటేష్, సహకార్యదర్శులుగా కె. కిషోర్, సుధాకర్, కోశాధికారి ఆర్. శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలగంధ బ్రహ్మయ్య, పేర్నాటి రాహుల్, కె. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. నాయుడుపేట ఫొటోగ్రఫి, వీడియో గ్రాఫర్ల యూనియన్ అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యంగా ఉండటం ద్వారా మంచి అభివృద్ధి సాధించగలుగుతారన్నారు. అంతేకాకుండా మన సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.


## నగదు తీసివ్వమంటే కొట్టేశాడు!

**నెల్లూరు (క్రైం) :** ఏటీఎం కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తి తనను మోసగించి రూ.24, 400 డ్రా చేసుకున్నాడని తనకు న్యాయం చేయాలని ఏఎస్‌పేట మండలం గుడి పాడు పంచాయతీ అచ్చా సాహెబ్ పేటకు చెందిన మల్లి కార్జున సోమవారం పోలీస్ గ్రీవెన్స్‌లో ఎస్పీ రామకృష్ణకు మొరపెట్టుకున్నాడు. జూలై 7న వింజమూరులో నగదు తీసుకునేందుకు వెళ్లిన తాను సాయంకోసం అక్కడే వున్న ఓ వ్యక్తిని కోరగా, రూ.20 వేలు డ్రాచేసి ఇచ్చాడని తెలి పాడు. 15వ తేదీన బ్యాంకుకు వెళ్లగా తన ఖాతాలోని రూ.24,400 డ్రా అయినట్టు బ్యాంకు అధికారులు తెలిపా రని, ఈ విషయంపై మేనేజర్‌ను సంప్రదించగా, బద్వేలు లోని ఓ మహిళ ఖాతాకు రూ.24,400 ట్రాన్స్‌ఫర్ అయిన ట్లు తెలియజేసి సీసీ ఫుటేజీ కూడా ఇచ్చాడని తెలియ జేశాడు. వీటి సాయంతో వింజమూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బద్వేలుకు వెళ్లేందుకు కారు బాడుగకని చెప్పి పోలీసులు రెండుసార్లు తనతో రూ.10 వేలు ఖర్చు పెట్టించారు. కానీ, కేసులో పురోగతి లేదని విన్నవించాడు.

# ఇసుక లేక ఇక్కట్లు

**● అక్రమార్కుల పుణ్యమా అని పక్కాగృహాలకు షాక్ ● ఆగిన అభివృద్ధి కార్యక్రమాలు**

**చిట్టమూరు :** ఇసుక అక్రమార్కుల పుణ్యమా... అని పక్కాగృహాలకు శాపంలా మారింది. ప్రభుత్వం చేపట్టిన మరుగుదొడ్లు, సిమెంట్ రోడ్లు, రహదారుల నిర్మాణాలు, పక్కాగృహాలు ప్రభుత్వ భవన నిర్మాణాలు ఇసుక డిమాండ్ కారణంగా పనులు నిలిచిపోయాయి. ఇటీవల ఇసుక అక్రమ రవాణా కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇసుకపై ఆంక్షలు పెట్టి అక్రమ ఇసుక రవాణపై ఉక్కు పాదం మోపింది. దీంతో గత యేడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌టీఆర్ గృహ పథకం కింద 210 ఇళ్లను మంజూరు చేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాజ్ యోజనా పథకం కింద 70 ఇళ్లను మంజూరు చేశారు. అయితే ఎన్‌టీఆర్ గృహ పథకం ద్వారా పక్కా గృహాల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకునే లోపు ఇసుకపై ఆంక్షలు విధించారు. దీంతో పక్కాగృహాల నిర్మాణాల పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అంతేకాక ఈ యేడాది ప్రభుత్వం మండలానికి 500 ఇళ్లు మంజూరు చేశారు. ఇసుక డిమాండ్ కారణంగా పక్కాగృహాలు ఎలా నిర్మించుకోవాలో అర్థం గాక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇదే తరహాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు ఇసుక లేకపోవడం వల్ల ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఆగిపోయాయి.


చిట్టమూరులో ఇసుక లేక నిర్మాణం పనులు నిలిచిన పక్కా గృహం

పక్కాగృహాలు, మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవంతంగా జరిగేందుకు ఇసుకను తోలుకునేందుకు అధికారులు కొంత వెసులుబాటు కల్పించారు. అయితే ఇదే అదునుగా భావించిన ఇసుక స్మగ్లర్లు దందా విచ్చలవిడిగా మారింది. పక్కాగృహాలు, మరుగుదొడ్ల చాటున అక్రమ ఇసుక రవాణా చేస్తూ లక్షలు గడిస్తుండంతో రొయ్యల కాలువ ఇసుక దందాలకు నిలయంగా మారింది. మండలంలోని ఉప్పలమర్తి, చిట్టమూరు, మల్లాం, ఎంజంగాళపల్లి, తదితర ప్రాంతాల మీదుగా ఇసుక రవాణా అధికంగా జరగడంతో ఈ ప్రాంత ప్రజలకు ఇసుక అందని ద్రాక్షాలా మారింది.

### అక్రమ రవాణా అరికట్టాలి



అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టడంలో అధికారులు చర్యలు తీసుకోవాలి. అనుమతి లేకుండా ఇసుక తరలించే ట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి. స్థానికంగా ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలి. అప్పుడే పక్కాగృహాలు పూర్తవుతాయి.

**- పల్లం సుధ, కొత్తగుంట**

### ఆంక్షలు ఉన్నా ఇసుక తరలిస్తున్నారు



మండల పరిధిలో రొయ్యల కాలువ నుంచి ఇసుకను తరలించి లక్షలు గడిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై ఆంక్ష లు ఉన్నా తరలిస్తున్నారు. ప్రభుత్వం ఇసుకపై పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి అప్పుడే పక్కాగృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి అవుతాయి.

**- భీమాల వేణు, మల్లాం**

### అధికారులు పట్టించుకోవడం లేదు



ఇసుకపై ఆంక్షలు ఉన్నా రాత్రుల్లో ఇసుకను తరలి స్తున్నారు. ప్రభుత్వం గూడు లేని వారికి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసిన ఇసుకపై ఆంక్షలు ఉన్నందు వల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. పటిష్ఠమైన చర్యలు తీసుకుని లబ్ధిదారులకు ఇసుక సరఫరా జరిగేలా చూడాలి.

**- నాగూరయ్య, ఎల్లసిరి**

## సుప్రీంకోర్టు ఆదేశాలూ బేఖాతరు

**చిట్టమూరు :** రాష్ట్రీయ రహదారికి 220 మీటర్ల దూరంలోపు మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడ బేఖాతరు చేస్తున్నారు. మండలంలోని నాయుడుపేట నుంచి దుగరాజపట్నం వరకు ఉన్న రోడ్డు రాష్ట్రీయ రహదారి కిందకు వస్తుంది. మద్యంషాపులు ఈ రహదారికి 220 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ఆర్‌అండ్‌బీ, ఎక్సైజ్ శాఖ అధికారులు కుమ్మక్కై రాష్ట్రీయ రహదారి పక్కనే ఉన్న కొత్తగుంట సెంటర్‌లో మద్యం షాపు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. స్థానికంగా ఎన్‌డీఆర్ రోడ్డు కింద గుర్తించి మద్యం షాపులు ఏర్పాటు చేసుకోవచ్చని ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయినా కొత్తగుంటలో రహదారి పక్కనే మద్యంషాపు ఏర్పాటు చేసేందుకు ఎటువంటి అవకాశాలు లేవు. ఆర్‌అండ్‌బీ శాఖ ఓ అధికారి ఇచ్చిన సర్టిఫికెట్‌ను ఆధారం చేసుకుని ఎక్సైజ్ అధికారులు మద్యంషాపుకు అనుమతించేందుకు సన్నద్ధమైనట్లు తెలిసింది. దీంతో చుట్టుపక్కల గ్రామంలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు ఆందోళన చెందుతున్నారు.

## ఉన్నత చదువులే లక్ష్యంగా సాగాలి

**నాయుడుపేటరూరల్:** విద్యార్థులు ఉన్నత చదువులు లక్ష్యంగా చదువు కొనసాగించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి అన్నారు. నాయుడుపేట బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం కలికి మాధవరెడ్డి విద్యార్థులకు ఆర్టీసీ బస్సు పాసులు అందజేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువ కోసం ప్రభుత్వం పలు రకాల ప్రోత్సాహకాలు అందజేస్తుందన్నారు. ప్రభుత్వ సదవాకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు బంగారు మయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెన్నేపలి గోపాలకృష్ణ, పండిట్ జి.వెంకటేశ్వర్లు, ఎ. భాస్కర్, ఎ. మురళీకృష్ణ, కె.సుబ్బారావు, ఆర్టీసీకి చెందిన టి. చంద్ర, కె.సురేష్, కె. పరమశివ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బస్సు పాసులు అందజేస్తున్న కలికి మాధవరెడ్డి

## మాజీ మంత్రి పనబాకకు అభినందనలు

**నెల్లూరు (సిటీ) :** కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీని నగరంలోని ఆమె నివాసంలో కాంగ్రెస్ నేతలు చెంచలబాబుయాద్, పత్తి సీతారాంబాబు సోమవారం కలిసి అభినందనలు తెలిపారు. చేనేత రంగంపై పనబాక లక్ష్మీ చేసిన రీసెర్చ్‌కు ఆమెకు డాక్టరేట్‌ను ఆంధ్ర యునివర్సిటీ ప్రకటించింది. దీనికి సంబంధించిన డాక్టరేట్ పట్టాను శనివారం ఆమెకు ప్రదానం చేశారు. దీంతో నగరానికి వచ్చిన ఆమెను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనూరాధరెడ్డి, సుమన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చక్కెర ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి పాదయాత్ర


పాదయాత్రలో రైతు సంఘం నాయకులు

**కోవూరు:** చక్కెర కర్మాగారాన్ని పునఃప్రారంభించాలని కోరుతూ రైతు సంఘ నాయకులు సోమవారం పట్టణంలో పాదయాత్ర నిర్వహిం చారు. బజారుకూడలి నుంచి తహసీల్దారు కార్యాలయం వరకూ కరపత్రాల్ని పంపిణీ చేశారు. ఈ సీజన్‌లోనైనా చక్కెర కర్మాగారంలో గానుగ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండుచేశారు. అనంతరం తహసీల్దారు రామలింగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు గండవరపు శేషయ్య, బాబు, బట్టా పెద్దబ్బయ్య, జి.బుజ్జయ్య, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపాళెంలో మౌలిక వసతులు కల్పించాలి


పోతిరెడ్డిపాళెం మజరా గిరిజన తిప్ప కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తహసీల్దారు రామలింగేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కరకంబాక రామయ్య, మస్తానమ్మ, బట్టా పెద్దబ్బయ్య పాల్గొన్నారు.

# సగం కూలిన వంతెన

• ప్రయాణం ప్రమాదం • పట్టించుకోని అధికారులు




**ముత్తుకూరు:** వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీ ఉండే మార్గం మధ్యలోని వంతెన సగానికిపైగా కూలిపోయింది. దీంతో వాహన చోదకులకు ప్రమాదం పొంచి ఉంది. ఏ మాత్రం ఆదమరిచినా ప్రాణాలు గాలిలో కలిసిపోయే దుస్థితి. అయినా అధికారులు నాలుగు నెలలుగా దీన్ని పట్టించుకోలేదు. ఏదైనా ప్రమాదం సంభవించి ప్రాణనష్టం జరిగితేతప్ప వారిలో చలనం రాదేమోనని స్థానికులు విమర్శిస్తున్నారు. థర్మల్ కేంద్రాలకు వెళ్లే మామిడిపూడి రహదారిలో ముత్తుకూరు సాయిబాబా ఆలయం పక్కనే పంట కాలువపై ఉన్న వంతెన నాలుగు నెలల కిందట సగభాగం కూలి కాలువలోకి కుంగిపోయింది. ముత్తుకూరు నుంచి నేలటూరు, పైనంపురం గ్రామాల థర్మల్ కేంద్రాలకు వెళ్లేందుకు ఈ రహదారిపైనే రాకపోకలు సాగించాలి. గతంలో పరిశ్రమలకు వెళ్లే భారీ వాహనాలతో ఈ రహదారి దెబ్బతిన్నది. పంటకాలువపై ఉన్న ఈ వంతెనకు ఇరువైపులా గండ్లు పడి ప్రమాదకరంగా మారింది. థర్మల్ కేంద్రాల్లో పనిచేసే వారు, మామిడిపూడి, నేలటూరు, ముసునూరువారిపాళెం, బీఎస్ కండ్రిగ, కావలి దళితవాడ, పు న రా వాస గ్రామాలకు వెళ్లేందుకు ఈ మార్గమే దిక్కు. ఈ వంతెనపై ప్రయాణించిన పలువురు వాహనచోదకులు ప్రమాదాల బారిన పడ్డారు. రాత్రిళ్లు ఈ మార్గంలో ప్రయాణించాలంటే అవస్థలు తప్పడంలేదు. ఈ వంతెనకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చిన పరిశ్రమల యాజమాన్యాలు తమ పని పూర్తి కాగానే చేతులు దులుపుకున్నాయి. పంచాయతీరాజ్ శాఖ తన బాధ్యతను విస్మరించింది. ఒకరిపై ఒకరు కుంటి సాకులు చెప్పుకుంటూ వంతెన బాగును పట్టించుకోలేదు. ఇటీవల ఈ మార్గంలో భారీ వాహనం వెళ్తున్న సమయంలో సగం రోడ్డు చీలి వంతెన కాలువలోకి కుంగిపోయింది. సగం కూలిన వంతెనతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మొదట్లోనే వంతెన బాగుచేయించి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదని స్థానికులంటున్నారు. కొత్త వంతెన వెంటనే నిర్మించకపోతే ఈ మార్గంలో రాకపోకలు పూర్తిస్థాయిలో స్తంభించి పోతాయని ప్రజలంటున్నారు.



### నిధులు రాగానే పనులు చేపడతాం

కూలిన వంతెన పునర్నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ద్వారా ప్రతిపాదనలు పంపించాం. దీనికి రూ.11 లక్షలతో అంచనాలు సిద్ధం చేశాం. దెబ్బతిన్న వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించాల్సి ఉంది. శాఖాపరమైన నిధులు మంజూరు రాగానే పనులు చేపడతాం.

- చెంచుకృష్ణయ్య
ఇన్‌చార్జ్ ఎంపీడీవో

● ఇంటర్వ్యూ



## అక్షరాస్యత లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి

### సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్ ఐతా రమేష్

**? : మండలంలో అక్షరాస్యత లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలు.**

! : కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. గ్రామాల్లోని సాక్షరభాతర్ కేంద్రాలను క్రమం తప్పకుండా నిర్వహించి అక్షరాస్యత పెంచాలన్న ధ్యేయంతో ఉన్నాం.

**? : పైలెట్ ప్రాజెక్ట్‌లో ఏఏ గ్రామాలు ఎంపిక చేశారు.**

! : మండలానికి రెండు గ్రామాల వంతున పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా మండలంలోని మరుపూరు, చాటగొట్ల గ్రామాలను ఎంపిక చేశాం.

**? : ఆ గ్రామాల్లో ఏ విధంగా పని చేస్తారు.**

! : విలేజ్ కో-ఆర్డినేటర్లు, ఆయా గ్రామాల్లో 7, 8, 9 తరగతులు చదివే విద్యార్థుల ద్వారా ఒక్కొక్కరు ఇద్దరి చొప్పున చదువు చెప్పేలా ప్రణాళిక రూపొందించాం.

**? : బోధన సరంజామా ఏమైనా ఇచ్చారా.**

! : ఇప్పటికే ఆయా గ్రామాల్లో 7, 8, 9వ తరగతులు చదివే విద్యార్థులను గుర్తించి అక్షరాస్యత సాధనకు సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేశాం. వీరికి సోమవారం మరుపూలో శిక్షణ ఇస్తాం.

**? : సాక్షరబారత్ కేంద్రాల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలేంటి.**

! : కేంద్రాల నిర్వహణలో అలక్ష్యాన్ని సహించేది లేదు. అలాంటివారిని తొలగించమని కలెక్టర్ ఆదేశాలున్నాయి. గ్రామం నుంచి కేంద్రం నడవడం లేదని ఫిర్యాదులొచ్చినా, తనిఖీల్లో నిర్ధారణ అయినా వెంటనే విలేజ్ కో-ఆర్టినేటర్లను తొలగించి కొత్త వారికి అవకాశం కల్పిస్తాం.

- పొదలకూరు.

## అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

**మనుబోలు :** ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు ఉంటుందని తోటపల్లి గూడూరు ఎంపీడీవో హేమలత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గతంలో మనుబోలు మండలం ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై వెళ్లిన హేమలతకు సోమవారం సన్మానించారు. పలువురు ప్రజాప్రతినిధులు ఎంపీడీవో పని తీరును మెచ్చుకున్నారు. అనంతరం ఆమెకు శాలువాలుకప్పి, బొకేలు, పూలమాలలు, బహుమతులు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ముజీబున్నీసా, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్యాంకును తరలిస్తే సహించేది లేదు

**తోటపల్లిగూడూరు :** గ్రామంలో ఆరేళ్లుగా సేవలందిస్తున్న బ్యాంకును అర్థాంతరంగా వేరే బ్యాంకులో విలీనం చేస్తే సహించేది లేదని పేడూరు గ్రామానికి చెందిన ఖాతాదారులు ఆందోళన చేశారు. సోమవారం మండలంలోని పేడూరు గ్రామ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా శాక ఎదుట ధర్నా చేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఆరేళ్లుగా వృద్ధులకు సైతం అందుబాటులో ఉన్న బ్యాంకు శాఖను ఉన్నట్టుండి వేరే శాఖలో విలీనం చేయడం సరికాదన్నారు. దీంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఈ శాఖను నరుకూరు కూడలి శాఖలో విలీనం చేస్తే ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. ధర్నాలో గ్రామస్థులు నిమ్మల శేఖరయ్య, యాటా రవి, కాల్తిరెడ్డి శీను, మన్నెం నాగార్జున, నరవళి వెంకటేశ్వర్లు, మౌళి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

**పొదలకూరు:** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే దీక్షలు సోమవారానికి 11వ రోజుకు చేరాయి. పొదలకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మండల పెంచలయ్యమాదిగ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయా ఎదుట రిలేదీక్షలు చేపట్టామన్నారు. ఇకనైనా సీఎం చంద్రబాబు చొరవతీసుకొని మాదిగలకు ఇచ్చిన హామీ మేరకు ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేలా చూడాలన్నారు. లేని పక్షంలో దశల వారీగా ఎమ్మార్పీఎస్ దీక్షను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమ విస్తరణలో భాగంగా కొత్త కమిటీలను ఎంపిక చేశారు. ఇప్పటి వరకు ఎమ్మార్పీఎస్ పొదలకూరు మండల శాఖ అధ్యక్షుడిగా కొనసాగిని దువ్వూరు మహేష్‌బాబు మాదిగను నియోజకవర్గానికి ఎంపిక చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం మండలశాఖ కొత్త అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సూరిపాక ఉదయకృష్ణమాదిగ, బొమ్మి నరసయ్య మాదిగలను ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చిడదల శ్రీనివాసల్‌మాదిగ, గార్ల యశ్వంత్ మాదిగ, అలుపూరు పాపయ్య మాదిగ పాల్గొన్నారు.

## వీరాంజనేయుడికి నేడు విశేష పూజలు

**పొదలకూరు:** స్థానిక మారుతీనగర్‌లో వేంచేసిన వీరాంజనేయ ఆలయంలో మంగళవారం ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. హనుమజ్జయంతి అనంతరం 11 వారాల పాటు ఈ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వారన్నారు.

## రేపటి నుంచి చెన్నకేశవుడి బ్రహ్మోత్సవాలు

**మనుబోలు :** మనుబోలులోని దళితవాడలోని చెన్నకేశవుడి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 35 ఏళ్ల అనంతరం స్వామివారి ఈ ఉత్సవాల నిర్వహణకు దళిత మహిళలు నడుంకట్టారు. ఆగస్టు 2నుంచి 10వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు చందాలు సేకరించారు. ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఉత్సవ వాహనాలకు రంగులు అద్దారు. దళితవాడలోని 12మంది మహిళలు సంఘంగా ఏర్పడి ఈ ఉత్సవాలు నిర్వహించడం విశేషం. 2వ తేదీ విష్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, అంకురార్పణ, 3న ధ్వజారోహణం, 4న సుదర్శన హోమం, 5న హనుమంత సేవ, 6న గరుడసేవ, 7న కల్యాణం, 8న పారువేట, 9న వసంతోత్సవం, 10న ఏకాంత సేవ జరుగుతాయన్నారు.

## పాల సొసైటీ చైర్మన్‌గా పెంచలయ్య ఏకగ్రీవం

**మనుబోలు :** స్థానిక పాల సొసైటీ చైర్మన్‌గా చెవికల పెంచలయ్య యాదవ్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మనుబోలు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాలకవర్గం కాలపరిమితి ముగియడంతో న్నిక అనివార్యమైంది. గతంలో ఉన్న ఇద్దరు డైరెక్టర్లను తొలగించి ఇద్దరు కొత్త డైరెక్టర్లను యమించుకున్నారు. పదిమంది డైరెక్టర్లు కలిసి చైర్మన్‌ను ఎన్నుకోవలసి ఉండగా కేవలం ఏడుగురు డైరెక్టర్లు మాత్రమే హాజరయ్యారు. వీరిలో చెవికల పెంచలయ్య యాదవ్‌ను చైర్మన్‌గా ఉంచాలని డైరెక్టర్ కలికి రమేష్‌రెడ్డి ప్రతిపాదించగా మరో డైరెక్టరు దువ్వూరు వెంకటరమణారెడ్డి బలపరిచారు. దీనికి మిగిలిన నలుగురు డైరెక్టర్లు చేతులు ఎత్తడంతో చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవమైంది. కొత్త చైర్మన్‌గా పెంచలయ్య యాడవ్ సంతకాలు చేసిన తరువాత ఆయనకు డెయిరీ సూపర్‌వైజర్ కార్యాలయ దస్త్రాలు అందజేశారు. 2019 వరకు పెంచలయ్య చైర్మన్‌గా కొనసాగుతారని సూపర్‌వైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేరెడ్డి రామిరెడ్డి, డైరెక్టర్లు బొజ్జా రవీంద్ర, కంచి కిష్టమ్మ, మోచర్ల రాదయ్య, కోసూరు కోటేశ్వరగౌడ్, డెయిరీ కార్యదర్శి పోలంరెడ్డి శ్రీనువాసులురెడ్డి, అనమాల ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పటిష్టతకు కృషిచేయండి

**వెంకటాచలం :** మండల స్థాయిలో టీడీపీ పటిష్టతకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని మండల అధ్యక్షులు కుంకాల నాగేంద్రప్రసాద్ సూచించారు. వెంకటాచలం టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబుకు గ్రామ స్థాయి నుంచి కార్యకర్తల అండదండలు అవసరమన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంచి శ్రీనివాసులు, ఆర్పీఎన్ చౌదరి, మురళీధర్‌రెడ్డి, సండి రమణయ్య, తురకా రమణయ్య, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి నిధులు : మంత్రి సోమిరెడ్డి

**పొదలకూరు:** సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండల రోడ్ల అభివృద్ధికి రూ. 1.87 కోట్లు మంజూరు చేయించానని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పొదలకూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి చిట్టేపల్లి మీదుగా సోమశిల రోడ్డు వరకు రూ.1.37 కోట్లతో తారు రోడ్డు నిర్మిస్తారన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్ పథకం కింద లింగంపల్లి దళితవాడ రోడ్డు నిర్మాణానికి 10 లక్షలు మంజూరయ్యాయన్నారు. గ్రామీణ రోడ్ల మరమ్మతు పథకం కింద మండలంలోని అన్ని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయన్నారు. పొదలకూరు-సంగం రోడ్డు నుంచి భోగసముద్రం వరకు రూ.9.11లక్షలు, నందివాయి మీదుగా నావూరుపల్లి రోడ్డుకు రూ. 3.08 లక్షలు, కనుపర్తి మీదుగా ఆల్తుర్తి రోడ్డుకు రూ.3.08లక్షలు, తోడేరు బ్రాంచ్‌రోడ్డుకు రూ. 1.57లక్షలు, ఊచపల్లి, మొగళ్లూరు మీదుగా వావింటపర్తి రోడ్డుకు రూ.4.53లక్షలు, పీవీ రోడ్డు నుంచి తోడేరు రోడ్డుకు రూ.1.19లక్షలు, మరుపూరు ఎస్టీ కాలనీ నుంచి తోడేరు వరకు రూ. 2.06లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. అమ్మవారిపాళెం నుంచి అయ్యగారిపాళెం రోడ్డుకు రూ.0.16లక్షలు, పొదలకూరు-రాపూరు రోడ్డు నుంచి ముదిగేడు వరకు రూ.70లక్షలు, పొదలకూరు-మనుబోలు రోడ్డు నుంచి కల్యాణపురం రోడ్డుకు రూ.0.38లక్షలు, తాటిపర్తి నుంచి గొల్లకందుకూరు రోడ్డుకు రూ.0.71లక్షలు, మొగళ్ళూరు-పులికల్లు రోర్డుకు రూ.3.97లక్షలు, పొదలకూరు-రాపూరు రోడ్డు నుంచి కొనగలూరు వరకు రూ. 0.36లక్షలు, పొదలకూరు-సంగం రోడ్డు నుంచి నల్లపాళెం రోడ్డుకు రూ. 0.90 లక్షలు, చిట్టేపల్లి రోడ్డుకు రూ.0.30 లక్షలు, పొదలకూరు-కలువాయి రోడ్డు నుంచి గురవాయపాళెం రోడ్డుకు రూ.066 లక్షలు, వీవర్స్ కాలనీ రోడ్డుకు రూ.0.18లక్షలు, పక్కిమడ రోడ్డుకు రూ.0.90లక్షలు, పార్లపల్లి రోడ్డుకు రూ.0.50లక్షలు, విరువూరు నుంచి జొన్నమిట్ట రోడ్డుకు రూ.0.42లక్షలు, ఊట్లపాళెం రోడ్డుకు రూ.0.42లక్షలు, రామాపురం రోడ్డుకు రూ.0.30 లక్షలు, బత్తుపల్లి మీదుగా సూరాయపాళెం, యర్రబల్లి రోడ్డుకు రూ.1.07లక్షలు, విరువూరు నుంచి వెలికంటిపాళెం రోడ్డుకు రూ.0.60 లక్షలు, కొత్తకంభాలపల్లి మీదుగా ఊట్లపాళెం వరకు రూ.0.21లక్షలు, ఉలవరపల్లి నుంచి ప్రభగరిపట్నం రోడ్డుకు రూ.0.21లక్షలు, ఆల్తుర్తి నుంచి పొడమేకల కండ్రిక వరకు రూ.03.0లక్షలు దేగపూడి రోడ్డుకు రూ.0.17లక్షలు, బ్రాహ్మణపల్లి రోడ్డుకు రూ.0.15లక్షలు చొప్పున నిధులు విడుదలయ్యాయని, త్వరలో రోడ్ల నిర్మాణం, పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపడతారన్నారు.

## ఓ మోస్తరు వర్షం

**వెంకటాచలం:** సోమవారం వేకువ జామున మండలంలోని పలు గ్రామాల్లో కొద్దిపాటి వర్షం కురిసింది. కసుమూరు, కనుపూరు, కురుచెర్లపాడు, పాలిచెర్లపాడు, ఇస్లాంపేట, శ్రీరామపురం గ్రామాల్లో వేకువజామున ఐదు గంటలకు మొదలైన వర్షం అరగంట సేపు కురిసింది. నిన్నటి వరకూ వర్షాలు లేక బీడువారిన భూమి ఈ వర్షంతో పచ్చబడుతుందని రైతులు ఆశిస్తున్నారు.

### మూడో రోజుకు రిలే దీక్ష

**రాపూరు:** పార్లమెంటు సమావేశాల్లో తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షలు సోమవారం నాటికి మూడవ రోజుకు చేరాయి. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఎన్నికల్లో మాదిగలకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌డీవీ ప్రసాద్ కుటుంబానికి
## ఎమ్మెల్యే కురుగొండ్ల పరామర్శ



ప్రసాద్‌నాయుడు తల్లిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**వెంకటగిరి:** వెంకటగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్‌డీవీ ప్రసాద్ నాయుడు కుటుంబాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సోమవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఎస్‌డీవీ ప్రసాద్ నాయుడు మృతి చెందడంతో ఈ నెల 2వ తేదీన ఉత్తరక్రియలు నిర్వహించనుండటం అదేరోజు ఎమ్మెల్యే ఢిల్లీ పర్యటన ఉండటంతో ముందుగా ఆయన ప్రసాద్ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఏర్పాట్లపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ ప్రసాద్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని వేళలా అండగా నిలవడంతో పాటు అన్ని విధాలా ఆదుకొంటుందన్నారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ పులి కొల్లు రాజేశ్వరరావు, కేవీవీ ప్రసాద్ నాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పర్చండి



కార్యదర్శులకు సూచనలు ఇస్తున్న ఎంపీడీవో

**డక్కిలి:** పల్లెల్లో విష జ్వరాలు ప్రబలక ముందే పారిశుధ్యం మెరుగుపర్చాలని ఎంపీడీవో విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులను కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పారిశుధ్యంపై జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని పంచాయతీల్లో మురికి కాలువలు శుభ్రపరచడం, మంచినీటి ట్యాంకులు బ్లీచింగ్‌తో శుభ్రం చేయడం వంటి పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంపై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సురేంద్ర, సీనియర్ అసిస్టెంటు సిరాజ్ పాల్గొన్నారు.

## భూ రికార్డుల్లో తప్పులు లేకుండా చర్యలు



మాట్లాడుతున్న ఆర్డీవో అరుణ్‌బాబు

**బాలాయపల్లి:** భూముల రికార్డులలో తప్పులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆర్డీవో అరుణ్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు ల్యాండ్ ప్యూరిఫికేషన్ సర్వే ద్వారా రికార్డులలో తప్పులను సవరిస్తున్నామన్నారు. రికార్డులను పూర్తి స్థాయిలో సిద్ధం చేసి వెబ్‌ల్యాండ్‌లో పొందుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రాంబాబు, ఆర్ఐ శిరీష పాల్గొన్నారు.

## 'ఉపాధి'లో అవకతవకలను సహించం

**బాలాయపల్లి:** ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు తావు లేకుండా సిబ్బంది పనిచేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్లను ఫీల్డ్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు

# పల్లెల్లో పడకేసిన ప్రగతి



అధ్వానంగా చెలికంపాడు రోడ్డు



ముళ్లచెట్లతో కుంచించుకుపోయిన అక్బర్‌నివాసకండ్రిగ రోడ్డు

- అధ్వానంగా రహదారులు
- కనీస వసతుల కరువు

**వెంకటగిరి:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పడకేసింది. ఎన్నికల సమయంలో నాయకుల హామీలు ఆచరణకు నోచుకోవడం లేదు. పట్టణానికి పట్టుకొమ్మలు పల్లెలు అని, వాటి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామంటున్న నాయకుల హామీలు ఎన్నటికీ అమలు జరగడం లేదు. ఎన్నికల్లో గెలిచిన నాయకులు తరువాత పల్లెల వైపు కన్నెత్తైనా చూసిన పాపాన పోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. మట్టి రోడ్లు, అంతర్గతరోడ్లు గుంతలమయమై నడకకే నరకప్రాయంగా మారాయి. వాహన రాకపోవలకు తీవ్ర ఇబ్బందిగా మారాయి. చినుకు పడితే గుంతల్లో నీరు చేరి రహదారులు బురదమయం అవుతోన్నాయి. దీంతో రవాణా సౌకర్యం లేక ప్రజలు అవస్థ పడుతున్నారు. మురుగు నిల్వ చేరి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతోన్నాయి. వానకు చిత్తడిగా మారి బురద, ఎండకు దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనలో కూడా పాలకులు విఫలమవుతున్నారు. పేరుకే ఆదర్శగ్రామాలు తప్ప అక్కడ వసతులు మెరుగు పరిచిన దాఖలాలు లేవు. పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు గ్రామాలను దత్తత తీసుకొంటున్నామంటు పత్రికల్లో ఫొటోలకు ఫోజులిచ్చి ప్రకటనలు చేస్తున్నారు తప్ప ఆదిశగా అభివృద్ధి పరచిన దాఖలాలు లేవని గ్రామస్థుల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి.

### మురికి కూపాలు



వర్షం వచ్చిందంటే రోడ్లన్నీ మురికి కూపాలుగా మారిపోతాయి. దీంతో గ్రామాల్లో దోమల బెడద అధికమై కంటి మీద కునుకు లేకుండా పోవడంతో పాటు దుర్గంధ వెదజల్లుతూ అంటు రోగాలు ప్రబలుతున్నాయి. **- పెట్లూరు గ్రామస్థులు**



అధ్వానంగా పెట్లూరు రోడ్డు

### వర్షం వస్తే చిత్తడే



రహదారులు చిరుజల్లులకు చిత్తడిగా, ఎండ కాస్తే దుమ్ము కొడుతున్నాయి. ఈ రోడ్లపై ప్రయాణం నరకాన్ని తలపిస్తుంది. రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటం వలన బస్సులు సైతం ఆలస్యంగా వస్తున్నాయి.
**- పుట్టా సుబ్రహ్మణ్యం, చెలికంపాడు**

### రోడ్లనీ మురికి కూపాలే



రోడ్లు ముళ్లకంపలతో కుంచించుకుపోయి మనిషి నడిచేందుకే కష్టంగా మారాయి. ఈ రోడ్లపై విషకీటకాలు భయం తప్పడం లేదు. రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉండటంతో ఆర్టీసీ బస్సులు కూడా రావడం లేదు.
**- కొమ్ము గురవయ్య, అక్బర్‌నివాసకండ్రిగ**

## పీహెచ్‌సీ తనిఖీ

**సైదాపురం:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పోగ్రాం అధికారి శంకర్‌రావు సోమవారం పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణంలో జరిగిన తట్టు, రూబెల్లా టీకాలపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారన్నారు. నూతనంగా కొనుగోలు చేసిన కాన్పుల పరికరాలను పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేకల కృష్ణం నాయుడు పరిశీలించి ప్రభుత్వాసుపత్రిలో ఎక్కువగా కాన్పులు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాల్‌జాన్సన్, కమిటీ సభ్యుడు బాబి పాల్గొన్నారు.



పీహెచ్‌సీని పరిశీలిస్తున్న పోగ్రాం అధికారి శంకర్‌రావు

### చిన్నారులకు
## ఎమ్మార్ వాక్సిన్ వేయండి

**రాపూరు:** ఎమ్మార్ వాక్సిన్ చిన్నారులందరికీ వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యులు సునీల్‌బాబు, నర్మదాదేవి కోరారు. వేపినాపి పీహెచ్‌సీలో సోమవారం ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ఉండేందుకు 9నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ వాక్సిన్ వేయాలన్నారు. పాఠశాలల్లో గుర్తించిన పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయాలన్నారు. అలాగే వాక్సిన్ వేయించుకోని పిల్లలందరినీ గుర్తించి ఇళ్లకు చేరుకుని వాక్సిన్ వేయాలన్నారు.



మాట్లాడుతున్న వైద్యుడు

## ఫారంపాండ్స్‌కు ప్రాధాన్యం



ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పిస్తున్న ప్రభాకర్

**వెంకటగిరిటౌన్:** ఉపాధి హామీ పథకంలో ఫాంపాండ్స్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నీటి యాజమాన్య సంస్థ ఫైనాన్స్ మేనేజర్ ప్రభాకర్ అన్నారు. సోమవారం స్థానిక స్త్రీశక్తి భవనం కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల సంఖ్య పెంచడంతోపాటు పనిదినాలు పెరిగేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఉపాధి కూలీలకు సంబంధించి బ్యాంకు ఖాతాలకు వారి ఆధార్ కార్డుల అనుసంధానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల పరిశీలన

**సైదాపురం:** మండలంలోని చాగణం గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను సోమవారం మండల అధికారుల బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై మండల అధికారుల బృందంతో తనిఖీ చేస్తున్నారు. ఇంకా నిర్మాణ పనులు చేపట్టని వారిని గుర్తించి సకాలంలో మరుగు నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమండల శాఖాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మరుగుదొడ్డి పరిశీలిస్తున్న ఎంపీడీవో

### సినిమా గైడ్

**వెంకటగిరి**

| | |
|---|---|
| త్రిభువని: | గౌతమనంద |
| జ్యోతిమహల్: | నాయకి |
| భ్రమరాంబ : | ఫిదా |

**రాపూరు**

| | |
|---|---|
| శ్రీనివాసమహల్: | గౌతమ్‌నందా |
| వేంకటేశ్వరమహల్: | ఫిదా |